తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 146 పేజీలు: 10+4 వెల: 6.50



వాకిలి
గత వారం రోజుల్లో జరిగినవి

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



రోడ్డు ప్రమాదంలో ఎస్సై, కానిస్టేబుల్ మృతి 2

ఇరాన్ అణుకేంద్రాలు పూర్తిగా ధ్వంసమే: ట్రంప్ 5


## జూరాల డ్యాంలో తెగిన రోప్ వేలు?



### ఎనిమిదింటిలో నాలుగు మాత్రమే రీప్లేస్

### భయాందోళనల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు

**మహబూబ్నగర్ బ్యూరో, జూన్ 26, ప్రభాతవార్త:** జూరాల డ్యాం వద్ద అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న ది. ఏటా డ్యాం సెక్యూరిటీ తనిఖీ చేసి మరమ్మతులు గుర్తించి వరద రాకముందే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాల్సి ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సగం..సగం..పనులు చేసి ప్రమాదానికి తలుపులు తెరిచినంత పని చేస్తున్నారు. ఎనిమిది రోప్‌ల వద్ద మరమ్మతులు అవసరమని గుర్తించినా ముందస్తు గా పనులు పూర్తి చేయకుండా వరద రావడం వల్ల పనులు పూర్తి చేయడం లేదని, ఇబ్బందేమీ లేదని చెబుతూ సమస్యను కప్పిపుచ్చు ప్రయత్నం చేస్తున్నారు. ఊహించని రీతిలో వరద వస్తే అన్ని గేట్లు తెరవాల్సి వస్తే మరమ్మతు పూర్తి చేయని నాలుగు గేట్ల పరిస్థితి ఏందని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. రోజురోజుకు వరద పెరుగుతుం డడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగువన కర్ణాటకలో కురుస్తున్న >>2

జూరాలకు ఎలాంటి ప్రమాదం లేదు: ఎస్ ఇ రహాముద్దీన్ 3

# డ్రగ్స్‌పై 'ఈగిల్' దెబ్బ

### ఎవరైనా డ్రగ్స్ వైపు చూస్తే వెన్నువిరుస్తాం




హైదరాబాద్‌లో గురువారం జరిగిన అంతర్జాతీయ 'యాంటీ డ్రగ్స్‌డే' కార్యక్రమంలో 'ఈగిల్' లోగోను విడుదల చేస్తున్న సిఎం రేవంత్

### విద్యాసంస్థల్లో దొరికితే యాజమాన్యంపై కేసులు

### స్కూళ్లలో 'బిహేవియర్ అబ్జర్వర్లు' ఉండాలి

### రాజకీయాల్లో స్పోర్ట్స్ పర్సన్‌కు ప్రత్యేక అవకాశాలు

### అంతర్జాతీయ 'యాంటీ డ్రగ్స్‌డే' కార్యక్రమంలో సిఎం రేవంత్

### పాల్గొన్న సినీనటులు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్26:** ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మాదాపూర్లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన సదస్సులో సీఎం ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతానికి ఒక గొప్ప చరిత్ర ఉంది. నిజాంలకు రాజాకార్లకు వ్యతిరేక ంగా పోరాడిన వీరులు పుట్టిన గడ్డ ఇది. ఆ పోరాట స్ఫూర్తి నుంచే తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన తెలంగాణ రాష్ట్ర యువత డ్రగ్స్ మహమ్మారికి బలవడం న్యాయమా? అని ప్రశ్నించారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరు క్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యమాల గడ్డ తెలంగాణ పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ మహమ్మారికి బలవుతుంటే చూస్తూ కూర్చుందామా? అని ప్రశ్నించారు. తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం అని పేర్కొన్నారు. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదమని పేర్కొన్నారు. ఒక దేశాన్ని దెబ్బతీయ డానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు, మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు అని చెప్పారు. మాదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహద్దుల్లో అడుగు >>2

డ్రగ్స్ తీసుకున్న నటులను ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలి: దిల్‌రాజు 7

# 29 నుంచి పసుపు బోర్డు

### నిజామాబాద్‌లో ప్రధాన కార్యాలయం ప్రారంభించనున్న అమిత్‌షా

### అనంతరం భారీ రైతు సభ

### పసుపు రైతుల జీవితాల్లో ఇక వెలుగులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పక్కన ఎంపి అర్వింద్

**హైదరాబాద్, జూన్ 26 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పసుపు బోర్డు కార్యకలాపాలకు నిజామాబాద్‌లో నేషనల్ హెడ్‌క్వార్టర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం గొప్ప విషయం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యాలయాన్ని ఈనెల 29వ తేదిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటు కోసం ఎంతోకాలంగా పోరాటాలు కొనసాగాయని, పలు రాజకీయ పార్టీలు పసుపు రైతులకు పలు హామీలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ప్రకటించారని తెలిపారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలతో పాటు మరికొన్ని రాష్ట్రాలూ తమ రాష్ట్రాల్లోనే నేషనల్ హెడ్‌క్వార్టర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరినప్పటికీ నిజామాబాద్‌కి మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్‌కు చెందిన రైతుబిడ్డను నియమించడం అభినందనీయం అన్నారు. జూన్ 29న హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించి, బోర్డు లోగోను ఆవిష్కరిస్తారని వివరించారు. అనంతరం రైతు సభలో ప్రసంగిస్తారన్నార తెలిపారు. నిజామాబాద్ జిల్లా అనేక సంవత్సరాలుగా రైతు ఉద్యమాలకు కేంద్రబిందువుగా నిలిచిందని, ఇది రైతు చైతన్యానికి ప్రతీకగా మారిందన్నారు. గ్రామగ్రామాన రాజకీయాలకు అతీతంగా రైతులు సంఘాలుగా ఏర్పడి తమ సమస్యలపై పోరాడుతున్నారని, స్థానిక నాయకులు, ఎంపిల కోరిక మేరకు కేంద్రం జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత రైతులకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. హిందూ సమాజంలో పసుపు పవిత్రతకు ప్రతీకగా నిలిచిందని, వేదకాలం నుంచే శుభకార్యాలలోను, శాస్త్రీయ పద్ధతుల్లోను, ఆరోగ్య సంబంధిత అనేక అంశాలలోను పసుపు వినియోగంలో ఉందన్నారు. పసుపు పండించే రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ప్రకటించిన ఉద్దేశ్యం అన్నారు. ఈ బోర్డు ద్వారా ప్రతి రైతుకు ప్రయోజనం కలగాలన్న దృష్టితో, రైతులంతా సమన్వయపూరితంగా కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. బోర్డు ప్రారంభం అనంతరం కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అమిత్ షాతో పాటు ఇతర మంత్రులు, అధికారులతో కలిసి తదుపరి కార్యాచరణపై చర్చలు జరపనున్నారని తెలిపారు. పసుపు ధరలు పెరిగేలా, వ్యాల్యూయాడెడ్ ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు గౌరవం పెరగాలన్నదే ఉద్దేశ్యమని, నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుచేయడం ప్రధాని మోడీ పాలనలో తెలంగాణ >>2



పిజి ఇసెట్ ఫలితాలు విడుదల చేసిన ఉన్నతవిద్యామండలి చైర్మన్

## పిజి ఇసెట్‌లో 92.63% అర్హత

### జూలైలో కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ఇంజనీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీ ఈ సెట్-2025 పరీక్షల్లో 92.63% అర్హత సాధించారు. జులై మొదటి వారంలో ఇందుకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. ఫలితాలను గురువారం జేఎన్‌టీయూ క్యాంపస్‌లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాల కిష్టారెడ్డి, జెఎన్‌టియు విసి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, జేఎన్‌టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి, >>2



ఐఎస్ఎస్‌లోకి వెళ్లి తర్వాత లైవ్‌లో మాట్లాడుతున్న శుభాంశు శుక్లా

## ఐఎస్ఎస్‌లోకి శుక్లా, మరో ముగ్గురు

### విజయవంతంగా సాగిన డాకింగ్ ప్రక్రియ

### పరిశోధన కోసం 14 రోజులు అంతరిక్షకేంద్రంలోనే

### మానవ సహిత అంతరిక్ష యాత్రకు ఇది మరో ముందడుగు: శుక్లా

2



## రైలు పట్టాలపై కారు పరుగులు

### రంగారెడ్డి జిల్లాలో ఓ యువతి హల్‌చల్

కారుతో 7 కి.మీ వెళ్లడంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం.. స్థానికుల రాళ్లదాడితో ఆగిన కారు

2

### ఆర్టీవో ఆఫీసుల్లో భారీగా

## ఎసిబి దాడులు

### ఉప్పల్, తిర్మల్‌గిరి, పెద్దపల్లిలో విస్తృత సోదాలు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ఆర్‌టివో ఆఫీసుల్లో అవినీతి నిరోధక శాఖ(ఏసిబి) దాడులు నిర్వహించి షాక్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలోని ఆర్‌టివో కార్యాలయాలు, సరిహద్దుల్లోని చెక్‌పోస్టులపై ఏక కాలంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు గురువారం దాడులు చేశారు. హైదరాబాద్ నగర పరిధిలోని ఉప్పల్, తిర్మల్‌గిరితోపాటు కామారెడ్డి పెద్దపల్లి జిల్లాల్లోని ఆర్‌టివో కార్యాలయాలను కలుపుకుని ఏకంగా 18 ఆఫీసులపై మూకుమ్మడిగా ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. అవినీతి >>2

### బిజెపి నేత రఘునందన్‌కు

## భద్రత హెచ్చింపు

### మెదక్ పరిధిలోని ఎస్పీలకు ఆదేశాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్ 26:** మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావుకు భద్రత పెంచాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవల ఆయనకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు కాల్ వచ్చిన విషయంవిదితమే. ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేసినపోలీసు శాఖ, రఘునందన్‌రావుకు అదనపు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో, రఘునందన్‌రావు పర్యటనల సమయంలో పోలీసు ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేయాలని పోలీసు >>2






ఛత్రపతి షాహు మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం లక్నోలో ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్‌పి అఖిలేష్ యాదవ్

# రైలు పట్టాలపై కారు పరుగులు

## రంగారెడ్డి జిల్లాలో ఓ యువతి హల్‌చల్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలి గింది. నాగులపల్లి–శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలప్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. యువతి చేసిన పనితో సుమారు 2 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కారు రైల్వే ట్రాక్‌పై ఉండటంతో ఆ మార్గంలో రావాల్సిన రైళ్లు ఆలస్యం అయ్యాయి. ఒకటి కాదు రెండు కాదు పలుసార్లు అనేక చోట్ల రైలు నెమ్మదిగా రావడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు అధికారులు తెలిపారు. దీంతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు రైల్వే ట్రాక్ మీదకి ఏకంగా ఒక కారు రావడానికి సీరియస్‌గా తీసుకున్నారు. వెంటనే బెంగళూరు హైదరాబాద్ బాంబే సర్వీస్‌లను నిలిపివేశారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు బాంబే వెళ్తున్న ట్రైన్లు అన్నిటిని సస్పెండ్ చేశారు..అయితే రైల్వే ట్రాక్ మీదికి కారు ఎలా వచ్చింది? అనే దాని మీద అధికారులు వెంటనే విచారణ ప్రారంభించారు.కొడంగల్ గేటు వద్ద ఈ కారు రైల్వే ట్రాక్ మీదికి వచ్చినట్లు అధికారులు తేల్చారు. అంతేకాకుండా కారు నెంబర్ లేని కియా మోడల్ అత్యంత వేగంగా పట్టాలపై దూసుకు వెళుతున్నట్లు అధికారులు తెలుసుకున్నారు. పట్టాలకు ట్రైన్ కి పట్టాల మీద ఎదురు వెళ్తున్న కారుని ఆపేందుకు స్థానికులు ప్రయత్నం చేశారు.శంకర్‌పల్లి వరకు వచ్చిన తర్వాత ఈ కారు మరింత వేగం పోతూ డి.శంకర్‌పల్లి దాటగానే కొద్దిగా స్లో కావడంతోటి స్థానికులు వెంటనే కారు మీద రాళ్ల దాడి కురిపించారు..దీంతో కారు వెంటనే ఆగిపోయింది. మరోవైపు స్థానికుల పైన లేడీ దాడికి తెగబడింది దీంతో స్థానికులు కారు అద్దాలు ధ్వంసం చేసి కారును ధ్వంసం చేసి మహిళని బయటకి తీసుకువచ్చారు.ఆ తర్వాత మహిళ చేతులు కాళ్లు కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు..పట్టాల పైన నిలిచిపోయిన కారుని స్థానికులు కిందికి తీసుకొని వచ్చారు.. సంఘటన స్థలానికి వచ్చిన పోలీస్ అధికారులు యువతిని అదుపులోకి తీసుకున్నారు. గుజరాత్‌కు చెందిన సోనీ హైదరాబాదులోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీ నుంచి సోనిని ఉద్యోగం తీసేసారు. అటు తర్వాత సోనీ ఆర్మీలో చేరేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. కుటుంబ సభ్యులు మాత్రం సోనీ ఆర్మీలో ఆర్మీలో చేరేందుకు నిరాకరించగలరు.కుటుంబ సభ్యులు ఆర్మీలో వెళ్లేందుకు నిరాకరించడం ఉద్యోగం పోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి సోనీ గురించి ..దీంతో తాను ఉంటున్న ఫ్లాట్ నుంచి నేరుగా నర్సింగ్ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళింది.. తాను పెంచుకుంటున్న కుక్కను అక్కడ వదిలిపెట్టింది. ఆ తర్వాత కార్ తీసుకొని నేరుగా కొడంగల్ గేట్ వద్దకు చేరుకుంది. గేట్ నుంచి నేరుగా పట్టాల మీదుగా ట్రైన్‌కు ఎదురవెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. చివరకు ఆమెను రక్షించి కిందికి తీసుకొచ్చిన స్థానికులు ఆ తర్వాత చేవెళ్ల పోలీసులకు అప్పగించారు.

సదరు లేడికి మానసిక స్థితి సరిగా లేదని రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకు వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు.

## జూరాల డ్యాంలో తెగిన రోప్‌వేలు

>> భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతున్నది. జల ప్రవాహం జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు పోటెత్తడంతో.. జలాశయం నిండుకుండలా మారింది. వర్షాల కారణంగా కృష్ణా నదికి అనుబంధంగా ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా ఉమ్మడి పాలమూరు వరప్రదాయిని తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాలకు అనూహ్యమైన స్థాయిలో వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం గరిష్ట నీటిమట్టానికి చేరువ కావడంతో, ఇంజనీర్లు వెంటనే అప్రమత్తమై నీటి మట్టాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా.. ప్రాజెక్టుకు ఉన్న మొత్తం గేట్లలో 12 గేట్లను ఎత్తివేసి, వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు, శ్రీశైలం జలాశయం వైపు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టు గేట్లను పైకి లేపుతున్న సమయంలో.. 9వ నెంబర్ గేటుకు సంబంధించిన బలమైన ఉక్కు మోకులు ఒక్కసారిగా తెగిపోయాయి. ఈ పరిణామంతో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఉలిక్కిపడ్డారు. దీనికి తోడు, 12వ, 16వ నెంబర్ గేట్లు కూడా అత్యంత బలహీనంగా, ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు తెలుస్తున్నది. దీంతో ప్రాజెక్టు పరిసర ప్రాంతాలకు, ఆయకట్టు గ్రామాలకు పాకిపోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. జూరాల ప్రాజెక్టు రోప్ తెగిపోవడం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని, సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా వరదల సీజన్‌కు ముందు గేట్లకు గ్రీసింగ్ చేయడం, గేట్ రోప్ వే బలాన్ని పరీక్షించడం, అవసరమైతే మార్చడం వంటి పనులు చేపట్టాలి. కానీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈరోజు ప్రాజెక్టు భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపిస్తున్నారు. కీలకమైన గేట్లు పనిచేయకపోతే ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ గేటు పూర్తిగా పనిచేయకపోయినా లేదా అదుపు తప్పినా, నీటి విడుదల అస్తవ్యస్తంగా మారి దిగువ ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకునే ప్రమాదం ఉంది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన మరమ్మతు చర్యలు చేపట్టాలని, ప్రాజెక్టు భద్రతపై స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**మాజీ మంత్రుల సందర్శన**

జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెంరాంమోహన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ గద్వాల ఇంచార్జ్ బాసు హన్మంతు నాయుడు, నాయకులతో కలిసి జూరాల డ్యాంను సందర్శించారు. తెగిన జూరాల ప్రాజెక్టు 9వ గేట్ రోప్ ను పరిశీలించారు. గతంలో కూడా రోప్‌లు తెగాయని, దాని వల్ల ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు వెల్లడించారు. జూరాల ప్రాజెక్టుపై అలసత్వం వహిస్తున్న ప్రాజెక్టు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జూరాల ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## సిఎం రేవంత్‌పై పరువు నష్టం కేసు, హైకోర్టులో విచారణ వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్26:** ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది. గత లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డి బీజేపీ పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ వాసం వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధుల కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో, కింది కోర్టులో తనపై నమోదైన కేసును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ప్రసంగించారని, అది కేవలం రాజకీయ పరమైన ప్రసంగం మాత్రమేనని కోర్టుకు తెలిపారు. ఈ వ్యాఖ్యలను వ్యక్తిగత దూషణగా పరిగణించరాదని, అందువల్ల ఈ కేసును కొట్టివేయాలనిఅభ్యర్థించారు.ఇరుపక్షాల వాదనలు విన్నధర్మాసనం, తదుపరి విచారణను జూలై 2వ తేదీకి వాయిదా వేసింది.

## 29 నుంచి పసుపు బోర్డు

>> రాష్ట్రానికి లభించిన ఒక అద్భుత బహుమతి అన్నారు. డి. శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. వారి జీవితంలో చివరి దశలో బిజెపికి దగ్గరయ్యారు. మాజీ మంత్రి డి.శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి జూన్ 29న జరగనుందన్నారు.

ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ ధర్మపురి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థించడంతో పెద్ద మనసుతో అంగీకరించారు. జూన్ 29న రైతు సభకు వెళ్లే క్రమంలో డి.శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ.11.24
పునర్వసు ఉ.7.23
వర్జ్యం మ.3.06-సా.4.40
దు.ఉ.8.15-9.07, 2) మ.12.38-1.29
శుభసమయం : ఉ.5.30-6.00, 2) సా.6.30-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**వృషభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**మిథునం:** భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం :**బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**కన్య :** మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**మీనం :** మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఐఎస్ఎస్‌లోకి శుక్లా, మరో ముగ్గురు

### విజయవంతంగా సాగిన డాకింగ్ ప్రక్రియ
### పరిశోధన కోసం 14 రోజులు అంతరిక్షకేంద్రంలోనే
### మానవ సహిత అంతరిక్ష యాత్రకు ఇది మరో ముందడుగు: శుక్లా

**న్యూఢిల్లీ,జూన్ 26:** భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ పైలట్, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షయానం సరికొత్త రికార్డు సాధించాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా రికార్డుకెక్కారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లిన ఆయన ప్రస్తుతం భూకక్ష్యలో పరిభ్రమిస్తున్నారు. గురువారం సాయంత్రానికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అంతరిక్షం నుంచి ఆయన లైవ్‌కాల్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం అద్భుతంగా ఉందని, భారరహిత స్థితిలో నడవడం వంటివి చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నానని ఆయన తెలిపారు. భారత కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా మొత్తం నలుగురు వ్యోమగాముల బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరిన విషయం తెలిసిందే. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అనుసంధానం అయింది. ఈ బృందం అక్కడ 14 రోజుల పాటు ఉండి పలు కీలక పరిశోధనలు చేపడుతుంది. దాదాపు 41 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారతీయుడు అంతరిక్షంలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. అంతరిక్షం నుంచి లైవ్‌కాల్‌లో శుభాంశు శుక్లా మాట్లాడుతూ అంతరిక్షం నుంచి అందరికీ నా నమస్కారాలు. తోటి వ్యోమగాములతో కలిసి ఇక్కడ ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఒక గొప్ప ప్రయాణం. 30 రోజుల క్వారంటైన్ అనంతరం ఇప్పుడు ఐఎస్ఎస్‌కు చేరుకోబోతున్నాం. ఈ ప్రయాణంలో నాకు అన్ని విధాలా సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలని పేర్కొన్నారు. తమతో పాటు జాయ్ అనే ఒక బేబీ హంస బొమ్మను కూడా తీసుకెళ్తున్నామని, భారతీయ సంప్రదాయంలో హంస విజ్ఞానానికి ప్రతీక అని ఆయన వివరించారు. దాదాపు 15 నిమిషాల పాటు సాగిన ఈ లైవ్‌కాల్‌లో శుభాంశు తన అనుభూతులను వివరిస్తూ భారరహిత స్థితికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నాను. అంతరిక్షంలో ఎలా నడవాలి? ఎలా ఆహారం తీసుకోవాలి? వంటి విషయాలను ఒక చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నాను. ఇక్కడ గడిపే ప్రతీ క్షణాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నాను. నా భుజంపై మన మువ్వన్నెల పతాకం ఉంది. అది చూసినప్పుడల్లా ఈ ప్రయాణంలో నేను ఒంటరిని కానని, కోట్లాది మంది భారతీయులు నాకు తోడుగా ఉన్నారనే ధైర్యం కలుగుతుందన్నారు. రోదసీయానంలో నాది ఒక చిన్న అడుగే కావచ్చు, కానీ భారత మానవ సహిత అంతరిక్ష యాత్రలకు ఇది ఒక ఘనమైన ముందడుగు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వీలైనంత ఎక్కువ సమయం గడపాలని, నా అనుభవాలను మీ అందరితో పంచుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని శుభాంశు శుక్లా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుభాంశుతో ఉన్న బృందం ఐఎస్ఎస్‌లో 14 రోజులపాటు గడిపి సుమారు 60కిపైగా ప్రయోగాలుచేస్తారు. హ్యూమన్ ఫిజియాలజీ, న్యూట్రిషన్, సీడ్ జెర్మినేషన్‌లలో మైక్రో గ్రావిటీపరిశోధనలున్నాయి. అలాగే ప్రధానిమోడీతో సంభాషించడంసహా అంతరిక్షంనుంచే శుక్లా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యోమగాములు 14రోజులు స్థానికంగా లభించే ఆహారాన్నే స్వీకరిస్తారు.

## నా భుజంపై త్రివర్ణ పతాకధారణ ఎంతో గర్వంగా ఉంది.. ఇకపై మీతో రోజూ మాట్లాడుతూనే ఉంటా...

### ఐఎస్ఎస్‌నుంచి శుభాంశు తొలిసందేశం

**న్యూఢిల్లీ,జూన్ 26:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంనుంచి భూమిని చూసే అవకాశం లభించిన కొద్దిమందిలో తాను కూడా ఉండటం అదృష్టమని శుభాంశు శుక్లా అన్నారు. ఎస్ఎస్‌లోకి ప్రవేశించిన ఆయనఅక్కడున్న వ్యోమగాములతో కలిసి మాట్లాడారు. అంతకుముందు 28 గంటలపాటుప్రయాణంచేసిన తర్వాత ఐఎస్ఎస్‌చేరుకున్న శుభాంశు అంతరిక్షంలోకి వెళ్లిన 634వ వ్యోమగామిగా నిలిచారు. ప్రియమైన నాతోటి భారతీయులకు ఓ చిన్న సందేశం. 634వ వ్యోమగామిని. ఇక్కడకు రావడం గర్వంగా ఉంది. మీ ప్రేమ ఆశీస్సులవల్లే ఐఎస్ఎస్‌కు చేరాను. ఇక్కడ నిలబడటం,చూడటానికి తేలికఅయినా నా తల కొంచెం భారంగా మారింది. కాస్త ఇబ్బందిగా ఉంది. ఇవి చిన్నవిషయాలు కొన్నిరోజుల్లో ఇవన్నీ అలవాటు అయిపోతాయి. ఈ ప్రయాణంలో ఇదే తొలిమెట్టు. రానున్నరోజుల్లో మరిన్నిశాస్త్రీయ పరిశోధనలు చేపడతాం. మీతో మాట్లాడుతూనే ఉంటా. ఈ ప్రయాణం చాలా బాగుంది. ఇవి ఉత్తేజభరితమైన క్షణాలు. నాభుజంపై భారత పతాకాన్ని గర్వంతో ధరించా. నా ప్రయాణంపై మీరుకూడా ఉత్సాహంగానే ఉన్నారని భావిస్తున్నానని శుభాంశు వెల్లడించారు. ఇక సహచర వ్యోమగాములపై మాట్లాడుతూ అంతరిక్షంలోకి రావాలని ఎంతోకాలంగాచూస్తున్నానని, ఇక్కడున్న వ్యోమగాములు మాకు తలుపులు తెరిచి స్వాగతం పలుకుతుంటే ఇంట్లోకి స్వాగతం చెప్పినట్లు ఉందన్నారు. ఇది నిజంగా అద్భుతమని, కొత్త అనుభూతి అని పేర్కొన్న శుభాంశు వచ్చేముందు నాకున్న అంచనాలన్నీ పటాపంచలయ్యాయని, శాస్త్రపరిశోధనల్లోభాగంగా మిగిలిన 14 రోజులు మీతో కలిసి పనిచేస్తానన్న పూర్తి విశ్వాసం ఉందని వారితో చెప్పారు. యాక్సియం-4 మిషన్‌లోభాగంగా ఫాల్కన్-9 రాకెట్‌ద్వారా భారత్‌నుంచి శుభాంశు సుక్లా, అమెరికానుంచి పెగ్గీ విట్సన్, పోలండ్‌నుంచి స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ, హంగరీనుంచి టిబర్‌కపులు అంతరిక్షంలోకి వెళ్లారు.

## ఆర్టీవో ఆఫీసుల్లో భారీగా ఎసిబి దాడులు

>> ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకు తొత్తులుగా మారిన ఆర్‌టివో ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉప్పల్, తిరుమలగిరి ఆర్‌టివో కార్యాలయాలపై ఏసిబి అధికారులు దాడులు చేసి.. కార్యాలయం గేట్లు మూసివేశారు. తిరుమలగిరిలో 10మంది, ఉప్పల్‌లో మరో 10 మంది ఆర్‌టివో ఏజెంట్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఏసిబి దాడుల నేపథ్యంలో ఆర్‌టివో కార్యాలయం పరిధిలో అప్పటి వరకు అక్కడే ఉన్న ఏజెంట్లు అంతా.. పరారయ్యారు. ఆర్‌టిఏ ఆఫీసుల్లో ఏసిబి దాడులతో డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ టెస్టులు, వాహనాల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వాహనదారులు కార్యాలయాల ఎదుట గంటలకొద్దీ నిరీక్షించాల్సి వచ్చింది.




హైదరాబాద్‌లో గురువారం జరిగిన అంతర్జాతీయ 'యాంటీ డ్రగ్స్‌డే' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్, సినీనటులు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ

# డ్రగ్స్‌పై 'ఈగిల్' దెబ్బ

>> పెట్టాలంటే ఒకటికి వంద సార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చాని చెప్పారు. సైనికులు అంటేనే పంజాబ్ గుర్తుకువచ్చేదని, అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకున్నదని తెలిపారు. ప్రపంచంలో 68 శాతం యువత ఉన్న ఏకైక దేశం భారత దేశం శత్రు దేశాలు మన దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నాయి.. అందులో డ్రగ్స్ మహమ్మారి ఒకటి అని చెప్పారు. పంజాబ్ లో గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారి యువత నిర్వీర్యమైందని చెప్పారు. తెలంగాణలో యువత నిర్వీర్యం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.తెలంగాణ అంటే ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాచుర్యం పొందిందని, ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్ హబ్‌గా మారొద్దన్నారు. హైదరాబాద్ అంత ఉన్న దేశాలు ఒలింపిక్స్‌లో పదులకొద్దీ పతకాలు సాధించాయని, క్రీడల ప్రోత్సాహం కోసం చాలా దేశాల్లో అధ్యయనం చేశామని గుర్తు చేశారు. హీరోల సినిమా పాత్రలనే కాదు వారి నిజజీవితా లను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాలని సీఎం తెలిపారు. డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రం కోసం నేటి నుండి ఈఏజిఎల్‌ఈ(ఎలైట్ ఆక్షన్ గ్రూప్ ఫర్ డ్రల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)పని మొదలు పెడుతోందని చెప్పారు. తెలంగాణ భూభాగంలో.. ఒక్క గంజాయి మొక్క మొలిచినా.. డ్రగ్స్‌తో రాష్ట్రంలోకి ప్రవేశించినా.. ఇక పై ఈఏజిఎల్‌ఈ(ఎలైట్ ఆక్షన్ గ్రూప్ ఫర్‌డ్రల్‌లా ఎన్‌ఫోర్స్‌మెంట్)నిశితంగా గమనిస్తుంది.. తస్మాత్ జాగ్రత్త. శిక్షణ పొందిన గద్దలు.. తెలంగాణ భూభాగాన్ని.. నిత్యం జల్లెడ పడతాయి. గంజాయిని గమనించినా. డ్రగ్స్ ఆనవాళ్లను పరిశీలించినా. క్షణంలో పట్టేస్తాయి.. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం.. ప్రజా ప్రభుత్వంతో ప్రతి ఒక్కరు కలిసి నడవాలని కోరుతున్నట్లు ట్విట్టర్ ద్వారా కూడా తెలిపారు. ఏ పాలసీ లేని తెలంగాణలో మేం అధికారంలోకి రాగానే స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చామని, యువతలో నైపుణ్యం పెంచేందుకు స్కిల్స్ వర్సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. నల్లమల నుంచి వచ్చిన నేను జెడ్పీటీసీ స్థాయి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగా, నాలాగే విజయ్ దేవరకొండ నల్లమలనుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగారు అని చెప్పారు. కష్టం, కమిట్మెంట్ లేకుండా ఈ స్థాయికి రాణించలేరని చెప్పారు. అందుకే మాదక ద్రవ్యాల నియంత్రణకు కలిసికట్టుగా ముందుకు రండి, నో డ్రగ్స్ కు మీరే వారధులుగా మారండని యువతకు పిలుపునిచ్చారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ ఆనవాళ్లు లేకుండా పర్యవేక్షించాల్సినబాధ్యత యాజమాన్యాల దేని, స్కూళ్లు,కాలేజీల ప్రాంగణాల్లో డ్రగ్స్,గంజాయి దొరికితే యాజమాన్యంపై కేసు పెట్టాలని డిజిపిని ఆదేశించారు. డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని,పౌరులు కూడాభాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు,పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమిం చుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు. మనందరం అప్రమత్తంగా ఉంటేనే మాదకద్రవ్యాలను నియంత్రించగలమని, మీరు మేము మనం కలిస్తేనే ప్రపంచానికే ఆదర్శవంతంగా తెలంగాణను తీర్చిదిద్దగలుగుతామన్నారు. టిజి న్యాబ్ ఇకనుంచి ఈఏజిఎల్‌ఈ (ఎలైట్ ఆక్షన్ గ్రూప్ ఫర్ డ్రల్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)ఈ ఈగల్ తెలంగాణలో ఎక్కడ గంజాయి పండించినా పసిగడుతుందని, అక్రమ రవాణాను సరిహద్దుల్లోనే పసిగడుతుందని పేర్కొన్నారు. చదువు, స్పోర్ట్స్‌లో రాణించి హీరోలుగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. ఉద్యోగాల్లోనే కాదు రాబోయే రోజుల్లో రాజకీయాల్లోనూ స్పోర్ట్స్ పర్సన్స్‌కు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

## 92.63% అర్హత

>> రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, పీజీ ఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు. పీజీ ఈ సెట్ పరీక్షలు ఈ నెల 16 నుంచి 19 వరకు జరిగాయి. పరీక్షలకి 25,335 మంది దరఖాస్తు చేసు కోగా.. వారిలో 22,983 మంది హాజరయ్యారు. పరీక్షలకి హాజరైన వారిలో 21,290 మంది అర్హత సాధించారు. పరీక్షకి హాజరైన వారిలో 92.63 శాతం అర్హత సాధించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అర్హత శాతం పెరిగింది. గత ఏడాది 91.28 శాతం అర్హత సాధిచంగా.. ఈ ఏడాది 92.63 శాతం అర్హత సాధించారు. పరీక్షలకి పురుషులు 11,683 మంది హాజరు కాగా వారిలో 10,472 మంది అర్హత సాధించారు. పరీక్షలకి హాజరైన వారిలో 91.61 శాతం మంది అర్హత సాధించారు. ఇక మహిళల విషయానికొస్తే 13,651 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షలకి 12,511 మంది హాజరు కాగా ..వారిలో 11,697 మంది అర్హత సాధించారు. పరీక్షలకి హాజరైన వారిలో 93.49 శాతం అర్హత సాధించారు. పురుషుల కంటే మహిళలు 2 శాతం ఎక్కువ మంది అర్హత సాధించారు. పరీక్షల ఫలితాలను కేవలం వారం రోజుల్లోనే విడుదల చేశారు.

### బిజెపి నేత రఘునందన్‌కు భద్రత హెచ్చింపు

>> శాఖ నిర్ణయించింది. ఈ మేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ముగ్గురు పోలీసు సూపరింటెండెంట్లకు ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. పీపుల్స్ వార్ మావోయిస్టునంటూ గుర్తు తెలియని వ్యక్తి రఘునందన్‌రావుకు ఫోన్ చేసి బెదిరించాడు. సోమవారం సాయంత్రంలోగా హతమారుస్తామంటూ ఆగంతకుడు హెచ్చరించాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఎంపీ రఘునందన్‌రావు హాజరైన సమయంలో ఈ బెదిరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలో రఘునందన్‌రావు పీఏ ఫోన్ మాట్లాడారు. బెదిరింపు నేపథ్యంలో రఘునందన్ రావు డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు.

## బదలీలపై నిషేధం కొనసాగింపు!

### కొన్ని సందర్భాల్లో బదలీలకి అనుమతి
### మెమో జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదలీలపై నిషేధం కొనసాగుతోంది. గత ఏడాది ఆగస్టు 1 నుంచి ఉద్యోగుల బదలీలపై నిషేధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో ఉద్యోగుల సాధారణ బదలీలపై నిషేధం కొనసాగుతున్నప్పటికీ.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉద్యోగులకు బదలీలకు అవకాశం ఉంటుందని పేర్కొంటూ ఆర్థిక శాఖ గురువారం మెమో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై ఆగస్టు 1, 2024 నుండి నిషేధం విధించబడినప్పటికీ పదోన్నతుల కారణంగా ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేయవచ్చని అది కూడా క్లియర్ వెకెన్సీ ఉన్న ఖాళీల్లో మాత్రమే బదలీకి అవకాశం ఇవ్వనున్నారు. పోస్టుల రద్దు, రివర్షన్లు, సొంత శాఖలకు తిరిగి రావడం, డిప్యుటేషన్లు, క్రమశిక్షణా చర్యల కారణంగా ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేయడం చేయవచ్చని ఆర్థిక శాఖ పేర్కొంది. 6 నెలల కంటే ఎక్కువ దీర్ఘకాలిక సెలవు నుండి తిరిగి వచ్చిన ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు జారీ చేయవచ్చు.. అదీ కూడా క్లియర్ వెకెన్సీల్లో. 6 నెలల వరకు ఎర్న్‌డ్ లీవ్స్‌లో ఉన్న పోస్టుల్లో ఏర్పడే ఖాళీలను బదిలీ ద్వారా భర్తీ చేయరాదని ఆర్థిక శాఖ మెమోలో పేర్కొంది.

## జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### రోడ్డు ప్రమాదంలో ఎస్సై, కానిస్టేబుల్ మృతి

**కోదాడ, జూన్ 26, ప్రభాతవార్త:** ఒక కేసు నిమిత్తం పోలీసులు ప్రైవేట్ కారును తీసుకొని హైదరాబాద్ వెళుతు ముందు వెళ్తున్న లారీని వెనకవైపు నుండి ఢీ కొట్టిన ఘటనలో ఓ ఎస్ఐ కానిస్టేబుల్ మృతి చెందగా మరొక కానిస్టేబుల్‌కు, కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని దుర్గాపురం జాతీయరహదారివద్ద బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. స్థానికులు, కోదాడ పట్టణ సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం ముద్దాల అశోక్ (43) వెస్ట్ గోదావరి జిల్లాకు చెందిన ఎస్ఐ ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆలమూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సుంకర బ్లెస్సన్ జీవన్ (31) ఆత్రేయపురం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వీరు ఓ కేసు నిమిత్తం రాజమండ్రి నుండి హైదరాబాదుకుకు వెళ్తున్న క్రమంలో ఎన్ హెచ్ 65 జాతీయ రహదారిపై కోదాడ పట్టణ శివారులోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద లారీనీ వేనకవైపు నుండి కారు ఢీ కొట్టింది. కారులో ఉన్న ఎస్సై ఎం అశోక్, అర్మున్ బ్లెస్సిన్ కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి చెందారు. కాగా కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యస్వామి, ప్రైవేట్ డ్రైవర్ రమేష్ కు తీవ్ర గాయాలయ్యాయి.

# శ్రీశైలం రిజర్వాయర్‌కు మరమ్మతులు చేయండి

## సిఎం, నీటిపారుదల శాఖ మంత్రికి లీగల్ నోటీసులు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్ మరమ్మతు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనితో దక్షిణ తెలంగాణలో రైతులకు ఇబ్బంది పడాల్సి వస్తున్నదని ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రటరీ డి.విజయపాల్‌రెడ్డి తన అడ్వకేట్ పాదురి శ్రీనివాసరెడ్డితో ప్రభుత్వ పాలకులకు లీగల్ నోటీసులు పంపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కెఆర్‌ఎంబి చైర్మన్ అతుల్‌జైన్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జలకు నోటీసులు పంపించారు. ఎన్‌డిఎస్‌ఏ సిఫార్సుల ప్రకారం వెంటనే మరమ్మతులు చేయకపోవడం వల్ల శ్రీశైలం జలాశయం ప్రమాదంలో పడిందని, దానికి బాధ్యులుగా మీపై ఎందుకు కేసులు వేయకూడదని లీగల్ నోటీసులో ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతు చేపట్టకపోవడంతో అందులో పూర్తిస్థాయి నీటిమట్టం నింపితే ప్రాజెక్టు భవితవ్యానికి ప్రమాదం ఉంటుదని నోటీసుల్లో పేర్కొన్నారు.



పాల్గొన్న జస్టిస్ చంద్రకుమార్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, గాయని విమలక్క తదితరులు

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ, అప్పుడు అధికారం లో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను నిరక్ష్యం చేసిందని, పాలనలో భాగస్వామ్యం కల్పించడం లేదని వారికీ ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శిస్తూ మేము అధికారంలోకి వస్తే ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇస్తూ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, హెల్త్ కార్డు, ఆరోగ్య భీమా, సబ్సిడీ తో కూడిన రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని నిలదీశారు.

అర్హత గల ఉద్యమకారులు ప్రభుత్వం ప్రకటన ఆధారంగా దరఖాస్తూ చేసుకుని సంవత్సరం గడిచిపోయింది. ఇప్పుడికి ఎలాంటి స్పందన లేదు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వన్నెల గద్దర్, గాయని విమలక్క, డాక్టర్ చెరుకు సుధాకర్, ప్రొఫెసర్ ననుమస స్వామి, అంబు రాథోడ్, రామగిరి ప్రకాష్, చెన్న రాములు, పృథ్వి రాజ్ యాదవ్, విఠల్, ముత్తయ్య ఝాన్సీ, అరుణ, వశపాక నర్సింహా, మల్లేష్‌గౌడ్, సునీత, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, వీరస్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

I.A. NO. 1200 OF 2025 IN O.A.NO. 472 OF 2024

BETWEEN:
M/s. Yes Bank Ltd. ....APPLICANT
Vs
M/s. Med Quest Diagnostics Private Limited & Ors. ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. M/s. Med Quest Diagnostics Private Limited Represented by its Managing Director, Mr. Srinivasa Phanivarma Penumatsa, Millennium Hub, Plot Nos 7&8, Lumbini Layout, Gachibowli Lumbini Layout, K V Rangareddy, Telangana-500032.
2. Mr. Penumetsa S Phani Varma S/o.Mr. Venkata Narayanaraju Penumetsa 8-2-293/82/A1/38, Road No.72, Ashwini Heights, Shaikpet, Jubilee Hills, Hyderabad-500033.
3. Mr. Mantena Sivarama Raju S/o.Mr. Venkata Suryanarayana Raju 8-2-293/82/AL/38, Journalist Colony, Ashwini Heights, Near Andhra Jyothi, Jubilee Hills, Hyderabad-500033.
4. Mr. Mantena Sri Krishna Subba Raju S/o. Mr. MV Suryanarayana Raju, 8-2-293/82/A1/38, Road No.72, Ashwini Heights, Near Andhra Jyothi, Jubilee Hills, Hyderabad-500033.
5. Mrs. Sree Praneetha Mantena, W/o.Mr.Srinivasa Phani Varma P, 8-2-293/82/A1/38, Ashwini Heights, Jubilee Hills, Near Ashwini Layout, Shaikpet, Hyderabad-500033.
6. Mrs. Hari Priyanka Mantena, W/o.Mr.Vijay Kumar Raju Kalindi, 8-2-293/82/A1/38, Road No.12, Ashwini Heights, Near Ashwini Layout, Jubilee Hills, Hyderabad-500033.
7. Mrs. Lakshmi Soujanya Gottekukkala W/o.Mr.Bangar Raju Gottekukkala Villa 44, 5A, Prim Meadows, Kompally, K.V.Ranga Reddy, Hyderabad-500014.
8. Mrs.Mantena Swetha Lakshmi W/o.Mr.Vegiraju Seetha Ramaraju 8-2-293/82/A1/38, Road No.12, Ashwini Heights, Near Andhra Jyothi, Jubilee Hills, Hyderabad-500033.
9. Mr. Mantena Nagaraju, S/o.Mr.MV Suryanarayana Raju 8-2-293/82/A1/38, Road No.70, Ashwini Heights, Near Andhra Jyothi, Jubilee Hills, Hyderabad-500033.
10. Mrs. Kosuri Sruthi Raju W/o.Mr.Sri Krishna Subba Raju 8-2-293/82/AL/38, Plot No.38, Ashwini Layout, Near Andhra Jyothi, Shaikpet, Jubilee Hills, Hyderabad-500033.
11. Mr. Mantena Krishna Chaitanya S/o. Mr. Nagaraju Mantena, 8-2-293/82/A1/38, Road No.72, Ashwini Heights, Near Andhra Jyothi, Jubilee Hills, Hyderabad-500033.
.... Defendants

Please take the summons in the above IA No. 1200 of 2025 in OA No.472 of 2024 filed by the Applicant for Recovery of money of Rs. 4,80,01,295.83/- (Rupees Four Crore Eighty Lakhs One Thousand Two Hundred Ninety Five And Eighty Three Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Newspaper and posted the matter to 13/08/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 13/08/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

(By order of the Tribunal)

Place: Hyderabad Sd/- N. B. Sudarshan
Date: 25/06/2025 Advocate


# ఉద్యోగులకు సాధారణ బదలీలు చేపట్టాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి టిజిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యో గులకి సాధారణ బదలీలను చేపట్టాలని తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణారావుకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ అధ్వర్యంలో గురు వారం సంఘం నేతలు వినతి పత్రం సమర్పించారు. సిఎస్‌ని కలిసిన వారిలో అసోసియేట్ అధ్యక్షులు బి శ్యామ్‌తోపాటు నా యకులు పరమేష్‌రెడ్డి, లక్ష్మణ్, రామారావు, శీరామ్‌రెడ్డి, సత్య నారాయణరెడ్డి, పద్మావతి ఉన్నా రు. ఉద్యోగుల సమస్యల పరి ష్కారం కోసం చొరవ చూపా లని, ఉద్యోగులకి సాధా రణ బదలీలు చేయాలని, మిగి లిన ఉద్యోగుల సమస్యలన్నీ పరి ష్కారం చేయాలని టిజివో నేతలు సీఎస్‌ని కోరారు. పెండిం గ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించేలా చూడాలని సీ ఎస్‌ని కోరినట్టు వారు తెలిపారు. ఉద్యోగుల సాధారణ బదలీలు చేపట్టాలని.. అలాగే ఉద్యోగుల ఆరోగ్యకార్డులు (ఈహెచ్‌ఎస్) అమలు చేయాలన్నారు. వివిధ కారణాలతో సప్లిమెంటరీ అయి నా జీతం బిల్లులను రెగ్యులర్ జీతం బిల్లులుగా పరిగణించి విడుదల చేయాలన్నారు.

# శ్రీశైలం గోతులపై ముగిసిన వీడియోగ్రఫీ సర్వే

## వైజాగ్‌లో నివేదిక రూపొందించే పనిలో సిలైన్ ఆఫ్‌షోర్ డైవింగ్ సంస్థ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** శ్రీశైలం ఆనకట్టలోని ప్లంజ్ పూల్ వద్ద నీటి విడుదల వల్ల కలిగే కోత స్థాయిని అంచనా వేయడానికి పూణేలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సూచనల మేరకువిశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న సిలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన వీడియోగ్రఫీ సర్వే గురువారం ముగిసింది. శ్రీశైలం జలాశయం భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న సిలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 14 మంది నిపుణుల బృందం అత్యాధునిక పరికరాలతో ప్లాంజ్ పూల్ మరియు సిలిండర్లపై వీడియోగ్రాఫిక్ సర్వే చేశారు. ఈ సర్వే ద్వారా 2009 వరదల ప్రభావం, భవిష్యత్ ప్రమాదాలను గుర్తించి తగిన చర్యలు తీసుకునే ఉద్దేశంతో దీనిని జరిపారు.

శ్రీశైలం జలాశయం ప్లంజ్ పూల్ అధ్యయనం చేయడానికి 8 మంది డైయింగ్ టీమ్ 8 మంది హెల్పర్ల సహాయంతో 13 రోజులు నిర్వహించారు. కాంక్రీట్, ఉక్కు నిర్మాణాలకు జరిగిన నష్టాన్ని అర్థం చేసుకోవడానికి, ఆనకట్ట దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి అవసరమైన మరమ్మతులను ప్లాన్ చేయడానికి ఈ సర్వే చాలా కీలకమైనదని సిడబ్ల్యుపిఆర్‌ఎస్ బృందం తెలిపింది. ప్లంజ్ పూల్(గొయ్యి)ఎంత మేర ఏర్పడిందానే దానిపై నీటి అడుగులోనే దాదాపు 10 రోజులుగా ఫోటో, వీడియోలు గ్రఫీని డైయింగ్ టీమ్ చేసిందని తెలిపారు. సర్వే ముగించి పూర్తి నివేదిక రూపొందించడానికి సిలైన్ ఆఫ్షోర్ డైవింగ్ టీమ్ వైజాగ్ వెళ్లినది. ప్లంజ్ పుల్ సమగ్ర నివేదికను మూడు వారాలలో నీటిపారుదలశాఖ అధికారులకు అందించనున్న సర్వే టీమ్ తెలిపింది. శ్రీశైలంలో ఏప్రాన్ 169 మీటర్ల వద్ద ఉంటే ప్లంజ్ పూల్ 122 మీటర్ల వరకు ఉంది. అంటే ఏప్రాన్ కన్నా లోతుకు దాని సమాంతరంగా ఈ గొయ్యి ఏర్పడింది. అది విస్తరిస్తూ ఉంది. శ్రీశైలం ప్రాజెక్టులో అత్యంత లోతైన ఫౌండేషన్ తొమ్మిదో బ్లాకులో 134 మీటర్ల వద్ద ఉంది. ప్రస్తుతం ప్లంజ్ పూల్ దాని కన్నా 12 మీటర్ల లోతులో ఉందని అధికారులు గుర్తించారు.

ప్రస్తుతానికి ప్రమాదం లేదని డ్యాం భద్రతా నిపుణులు పేర్కొన్నా ప్లంజ్ పూల్ విస్తరించకుండా చర్యలు అవసరమని చెబుతున్నారు. స్పిల్ వే మీదుగా ఉధృతంగా వచ్చి పడే నీటి ప్రవాహం వల్ల తీవ్ర కోత ఏర్పడుతోంది. క్రమంగా గొయ్యి పెరుగుతోంది. 1984 లో ప్రారంభ దశలోనే ఈ సమస్యను గుర్తించారు. స్పిల్ వే ఫౌండేషన్‌కు, ఏప్రాన్‌కు నష్టం జరగకుండా చూడాలని భావించారు.

ఏప్రాన్ పక్కనే స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 1.98 వ్యాసం, 18 మీటర్ల ఎత్తుతో 62 సిలిండర్లలో కాంక్రీటు నింపి 198587 సంవత్సరాల మధ్య వీటిని ఏర్పాటు చేశారు. ఆ సిలిండర్లలో 20 ధ్వంసమైనా వాటిని మార్చలేదు. దెబ్బతిన్న సిలిండర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్లంజ్ పూల్ స్పిల్ వే ఫౌండేషన్ దాకా విస్తరించకుండా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం 12 సిలిండర్లు పూర్తిగా, మరో 8 పాక్షి కంగా ధ్వం సమయ్యాయి. ఏప్రాన్‌లోకి రహదారి నిర్మించాల్సి ఉంది. స్పిల్ వే దిగువన కుడి, ఎడమ కొండ గట్లు సైతం జారిపోతున్నాయి. ఈ కొండల వాలుకు క్రీటింగు చేయాల్సి ఉందని కోత అంచనావేసే అధికారులు అభిప్రాయడుతున్నారు.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా కుమ్మర్ల తొలిబోనం జాతర

## హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపిలు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, ఆర్.కృష్ణయ్య



కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం జాతర వేడుకలు ట్యాంక్‌బండ్‌పై ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.కృష్ణయ్య హాజరై తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మట్టి బోనం ఎత్తుకుని అమ్మవారు తెలంగాణ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకోవటం మన సాంప్రదాయమని అన్నారు. మన సాంప్రదాయాలకు అనుగుణంగా ఈరోజు నుండి జులై 24 వరకు ఆషాఢం బోనాలు జరుగుతాయని, ముందుగా గోల్కొండ బోనాలు, జులై 1న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, 13న ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20న లాల్ దర్వాజా బోనాలు జరుపు కోబోతున్నామని తెలిపారు. అందరూ అమ్మ వారి ఆశీర్వాదం పొందాలని నెత్తిమీద మట్టిబోనం ఎత్తు కుంటారని, ఇది కుల వృత్తుల మీద ఆధార పడుతున్న కుమ్మర్లకు ఆర్థికంగా సాయ పడుతుందని అన్నారు. కుమ్మర్ల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా హెచ్ ఎండిఏ గ్రౌండ్స్ హై మాక్స్ పక్కన నిర్వ హించిన బీసీ కుల వృత్తుల మేళలో కూడా కుమ్మర్ల కుండలు పెట్టటం జరిగిందని తెలిపారు. ఉగాది నాడు కుండచాయ్ కప్పు, మట్టి వాటర్ బాటిల్ వంటి మట్టి వస్తువులను అందరికీ అందచేశామని, దీనివల్ల మట్టి వస్తువులకు ఎంతో ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. కుమ్మర్ల వృత్తి రక్షణకు రాబోయే కాలంలో గుజరాత్ లో ఉన్న సాంకేతికత తెలుసుకోవటానికి ప్రతినిధులను పంపి వారి ద్వారా ఇక్కడ కూడా శిక్షణ ఇప్పిస్తామని స్పష్టం చేశారు. కుమ్మర్లకు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికత పెరిగే విధంగా యాంత్రీకరణ చేస్తూ శిక్షన ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇది కుమ్మర్లు ఆర్థికంగా ఎదగటానికి ఎంతో ఉపయో గపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజలు అన్ని గ్రామా ల నుండి చుట్టాలను పిలుచుకుని ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం, టిఎస్‌డబ్ల్యుఆర్‌ఐడిసి బకాయిలు రూ.1393.65 కోట్లు

# 29లోగా చెల్లించకపోతే ఎన్‌పిఎ కేటగిరిలో పెడతాం

## సర్కారుకు నోటీసులు ఇచ్చిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్

**హైదరాబాద్, జూన్ 26,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్ర వాటర్ రిసోర్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధించిన బకాయిలు రూ.1393.65 కోట్లు వెంటనే చెల్లించాలని రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొ రేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్) జతిన్‌కుమార్ నాయక్ నోటిసులు జారీచేశారు. జూన్ 29లోగా కాళేశ్వరానికి సంబం ధించి రూ319.74 కోట్లు, టిఎస్‌డబ్ల్యుఆర్‌ఐడిసిఎల్ సంబంధించి రూర. 292.75 కోట్లు చెల్లించకపోతే నిర్థక ఆస్తుల కింద జమకట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఆర్‌ఇసి రూ.30536 కోట్ల రుణం మంజూరు చేయగా అందులో రూ.19,448 కోట్ల రుణం ఇచ్చారు, 2024 ఆగస్టు 31 నాటికి కాళేశ్వరంకు చెందిన 597కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వం బకాయి చెల్లించాల్సి ఉంది. అదే విధంగా తెలంగాణనీటివనరుల మౌళిక అభివృద్ధి సంస్థ (టిఎస్‌డబ్ల్యుఆర్‌ఐడిసిఎల్) నుంచి రూ. 13517 రుణం మంజూరు కాగా, రూ.12681 రుణం విడుదలైంది.

ఈ రుణంతో వరదకాలువ, దేవాదుల, సీతారామ, తుపాకులగూడెం వంటి ప్రాజెక్టులపై వ్యయం చేశారు. 2024 సెప్టెంబర్ నాటికి రూ.412కోట్లరూపాయల కిస్తి బకాయి పడింది. 2024నాటికి ఈ రెండు ప్రాజెక్టుల నుంచి 1009కోట్ల రూపాయలు వాయిదా బకాయిలు రావాల్సి ఉంది. 2025 మార్చి నుంచి కాళేశ్వరంకు చెందిన అసలు రూ.407.35, వడ్డీ రూ. 465.18కోట్లు మొత్తంగా జూన్ 2వ తేది వరకు 872 కోట్లు కిస్తిపైసలు కట్టలేదని ఆర్‌ఇసి జతిన్‌కుమార్ తాఖీదుల్లో పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ నీటివనరుల మౌళికవసతుల అభివృద్ది కార్పొరేషన్ (టిఎస్‌డబ్ల్యుఆర్‌ఐడిసి) 256.66 కోట్ల రూపాయల అసలు , 237కోట్ల రూపాయలవడ్డీని 31మార్చి నుంచి 02జూన్ 2025 వరకు మొత్తంగా రూ. 494.28 కోట్లు చెల్లించాల్సి ఉందని పేర్కొంది. వెంటనే ఈ రెండు సంస్థలు చెల్లించపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఆర్‌బిఐ చట్టం ప్రకారం ఫైనాన్స్, యుటిలిటి రేటింగ్‌పై ప్రతికూల పరిస్థితిలు వచ్చేలా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జూన్ ఆరున నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు లేఖ రాస్తూ అందులో హెచ్చరించారు.

# జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు

## ఎస్ఇ రెహముద్దీన్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** జూరాల ప్రాజెక్టు 9వ గేట్ రోప్ తెగిపోయిందన్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని ఎస్ఇ రెహముద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. జూరాలకు ప్రమాదంలో ఉందన్న ప్రచారంపై ఎస్ ఇ రెహముద్దీన్ స్పందిం చారు. గేట్ల మరమత్తులు కోసం పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అకస్మాత్తుగా ముందస్తు వరదలు రావడంతో పనులకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. అయినా గేట్ల రూఫ్ లకు ఎలాంటి ప్రమాదం లేదని చెప్పారు. ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని వివరించారు. 10 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం ఉండదనిజూరాల ప్రాజెక్టు ఎస్ ఇ రెహముద్దీన్ భరోసా ఇచ్చారు. జూరాల జలాశయంలోకి వస్తున్న వరద పెరుగుతోంది. జలాశయంలోకి బుధవారం 90 వేల క్యూసెక్కుల ప్రవాహం చేరుతోంది. దిగువకు 13 క్రస్ట్ గేట్లు, జలవిద్యుదుత్పత్తి ద్వారా 84 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఎత్తిపోతల పథకాలకు మరో 4,600 క్యూసెక్కులు తరలిస్తున్నారు. కర్ణాటకలోని ఆలమట్టి జలాశయంలోకి 93 వేల క్యూసెక్కుల వరద చేరుతోంది. అంతే మొత్తంలో దిగువకు వదిలేస్తున్నారు. నారాయణపూర్ జలాశయంలోకి 70వేల క్యూసెక్కుల వరద చేరుతుండగా వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదిలేస్తున్నారు. ఆర్డీఎస్ వద్ద తగ్గిన ప్రవాహం: తుంగభద్ర నదిలో ప్రవాహం తగ్గుతోంది. ఆర్డీఎస్ ఆనకట్ట వద్దుధవారం 6.5 అడుగుల ఎత్తులో నీటినిలువ ఉన్నట్లు కర్ణాటక అధికారులు తెలిపారు. ప్రధానకాల్వకు 6 6 అడుగుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర సరిహద్దులో అది 4.5 అడుగులు ఉంది. సుంకేసుల జలాశయానికి వరద స్వలంగా పెరిగింది. రెండు రోజుల కిందటి వరకు వెయ్యి క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, బుధవారం 2.250 క్యూసెక్కులు వస్తోంది.

# ఎపి డి.సిఎం పవన్‌కల్యాణ్, ఎంపి రమేష్‌కు నోటీసులు జారీ

## జూలై 23వ తేదీకి కేసు వాయిదా

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 26, ప్రభాతవార్త:** జనసేన అధినేత, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎపిలో 2024లో జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గానికి పోటీ చేసిన దళిత బహుజన పార్టీ అభ్యర్థి వడ్లమూరి కృష్ణస్వరూప్‌కు ఎన్నికల కమిషన్ మొదట గాజు గ్లాజు గుర్తును కేటాయించిందని ఆ తరువాత ఎన్నికల నిబంధ నలకు విరుద్ధంగా ఎలక్షన్ కమిషన్, ఎన్నికల అధికారులు గాజు గ్లాజ్ గుర్తును గ్యాస్‌బండ్‌గా మార్చారని వడ్లమూరి ఆరోపించారు. దీనిని వ్యతిరేకిస్తూ ఎపి హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్‌ను వడ్లమూరి దాఖలు చేశారు. కాగా బుధవారం హైకోర్టులో జస్టిస్ లక్ష్మణరావు బెంచ్ మీదపై వాదనకు వచ్చింది. ఈ వాదనలను ప్రముఖ న్యాయవాది ఎ.రామకృష్ణ, వడ్లమూరి కృష్ణస్వరూప్ సంయుక్తంగా వాదనలు చేపట్టడం జరిగింది. దీనిలో ప్రతివాదులుగా ఉన్న ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ, ఎపి రాష్ట్ర సిఇవో, అనకాపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, ప్రస్తుత ఎంపి సిఎం రమేష్, పవన్‌కళ్యాణ్‌కు హైకోర్టు జస్టిస్ ప్రతివాదులకు సమాధానం చెప్పాలని నోటిసులు జారీ చేసింది. ఎన్నికల్లో సిఎం రమేష్, పవన్‌కళ్యాణ్ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాశారని, నిబంధనలకు వ్యతిరే కంగా సిఎం రమేష్ గెలిచారని, కృష్ణస్వరూప్ ఆరోపించారు. ఈ కేసును జులై 23వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని ఆయన చెప్పారు. తమకు న్యాయం జరిగేంతవరకు రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం పోరాటంతో నిలబడతామని వడ్లమూరి తెలిపారు.

# నేడు ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

## 42,832 మంది దరఖాస్తు.. 150 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఫలితాలను ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 3 నుంచి 13 వరకు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 42,832 మంది దరఖాస్తు చేసుకోగా వారికోసం 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పరీక్ష లను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించారు. ఈ నెల 13తో పరీక్షలు పూర్తికాగా.. జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను ఈ నెల 22తో ముగించారు. మూల్యాంకనం అనంతర పనులను సైతం పూర్తి చేసిన అధికారులు.. నేడు ఫలితాలను విడుదల చేయనున్నారు.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad

O. A. No. 223 of 2025

BETWEEN:
M/s. Yes Bank Ltd. ....APPLICANT
Vs
Mrs. M. Savitha ....Defendant

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
Mrs. M Savitha, W/o. Anil
Aged About 46 Years, Occ: Private Employee R/o. H.No. 1-4-172/44A, Lakeview Residency Near Saibaba Temple, Bhaskar Rao Nagar Colony, Yapral, Hyderabad - 500094.
Also at: Mrs. M Savitha
C/o. Sandp Global Technology Resources (India) #4, 7 & 8th Floors, South Wing, East Tower Blocks, Raidurgam Serilingampally, Hyderabad-500032.
Also at: Mrs. M Savitha
C/o. Flat No.101, Maheswari Enclave A S Rao Nagar, Hyderabad - 500062. ....Defendant /s

Please take the summons in the above O.A. No. 223/2025 filed by the applicant for recovery of money of Rs.25,23,740.05/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 31/07/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 31/07/2025 at 10.30 A.M. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 24th of June, 2025.

(By order of the Court)
Sd/- Signature of the Officer
Authorised to Issue Summons

**ఐడిబిఐ బ్యాంక్** ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఐడిబిఐ టవర్, డబ్ల్యుటిసి కాంప్లెక్స్, కఫ్ పరేడ్, ముంబయి-400005.
CIN No. L65190MH2004GOI148838

**టెండరు ప్రకటన**

NIT No.01/ Admin& IMD/Empanelment of Contractor/ 2025-26

కాంట్రాక్టర్ల కొరకు ఎంప్యానెల్‌మెంట్:
1. ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క వివిధ ప్రదేశాలలో వెల్‌కమ్ కిట్ల సరఫరా.
2. ఐడిబిఐ బ్యాంక్, హైదరాబాద్ యొక్క ప్రాంగణంలో పైకప్పు సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేయడం.
టెండర్ సమర్పించడానికి చివరి తేదీ: జూలై 18, 2025 ...
తేది: 27 జూన్, 2025

తెలంగాణ ప్రభుత్వం
**రోడ్లు మరియు భవనముల శాఖ**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
...
తేది: 25.06.2025 సా.06.00 గం. ఆపై. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 03.07.2025 మ.03.00 గం. వరకు. బిడ్ తెరచు తేదీ, సమయం: 03.07.2025 మ.03.15 గం. ఆపై. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) పేరు, చిరునామా: శ్రీ ఎ.వి. విశ్వ కుమార్ B.Tech. EE. (R&B) సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.eprocurement.gov.in in telangana వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), సౌత్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR.No.4218-PP/CL/Advt/1/2025-26, తేది: 26.06.2025

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
Tender Notice No.: 03/2025-26/CE (GVMC)/SE-IV/E.E-VI, Dt: 16.06.2025
Number of Works : 3 Nos., Value of Works : Rs.1639.64 Lakhs
Downloading Starting Date : 25-06-2025 @ 02.00 PM
Downloading Ending Date : 09-07-2025 @ 02.00 PM
Note: Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-VI (Contact No.9550781594) For Commissioner

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P.)
**E-Procurement Short Tender Notice (Second-Call)**
NIT No. :102/PROC/MAU61-USIOHB(SECW)/4/2025-HB/2nd Call, Dated: 25.06.2025
Name of Work: APCRDA - "RFP for Engagement of Project Management Consultant (PMC) for the work Construction of civil structures Legislative Assembly building (B+G+3) and High court building (B+G+7) in Amaravati Government complex area of Amaravati Capital City, Andhra Pradesh".
The bid can be downloaded on AP e-procurement portal from 27.06.2025 to 05.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 05.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 05.07.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీ చేయబడిన నోటీసు**
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)
తేది: 26.06.2025
రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి ...
అధ్యక్షులు
భారతీయ యువజన పార్టీ

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా ...
అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ... ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
...
స్థలం: హైదరాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, తెలంగాణ
తేది: 27.06.2025
సం/- అధీకృత అధికారి, నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

వార్త

కష్టసుఖాలనే అడ్డుగోడల్ని చీల్చుకొని సాగలిగేది కేవలం మంచి ప్రవర్తన మాత్రమే.

-ఐ. గెథే

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!

ఆశ అత్యాశగామారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు, అక్రమాలకు అదుపుఅజ్ఞా ఉండదు. ఈ కారణంగానే భిక్షాటన ఒక వ్యాపారంగా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. అన్నెం పున్నెం ఎరుగుని పసిబాలలతో భిక్షాటన చేయించడం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ముఖ్యంగా పుణ్యస్థానాల్లో పెరిగిపోతున్నది. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు చేసే విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే మరో వృత్తివ్యాపారం లేదని చెప్పొచ్చు. పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వవస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి లేదు. అందుకే ఈ వృత్తిలోకి దిగినవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగానే ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా వాటిని త్యాగం చేయగలిగి పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృత్తి మరొకటి లేదనేది నిర్వివాదం. భిక్షాటనను నిరోధించడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా నిరుపయోగం అవుతున్నాయి. కాగా ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక పొట్టగడవక, నా అనే వారు లేక, మరో గత్యంతరం లేక, భిక్షాటన వైపు మొగ్గుచూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి. కానీ దాన్ని ఆసరాగా తీసుకొని కాలు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్న పిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడ్డుకుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధిస్తున్నారు. దీంతో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. పోలీసులు జోక్యం చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక హైదరాబాద్ లాంటి నగరాల్లో యాచకుల సంఖ్య పెరిగిపోతున్నది. రైల్వేస్టేషన్లు, బస్‌స్టాండ్లు, ప్రార్థనామందిరాలు, ఒక చోటేమిటి అడుక్కోవడానికి వీలైన చోట్ల వీళ్లతో నిండిపోతున్నది. చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ముందు, వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డుపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాపుతున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల పోలీసులు వీరిని బలవంతంగా పారద్రోలినప్పటికీ మరుసటి రోజు అక్కడే ప్రత్యక్షమవుతున్నారు. వీరి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న పొరుగు రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకి ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పి మూడు నాలుగు నెలలకాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దించుతున్నారు. వారికి చింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కుతినే కూడళ్ల వద్దకు తీసుకువెళ్లి దింపుతున్నారు. తిరిగి సాయంత్రానికి వారిని తీసుకువెళ్లుతున్నారు. విదేశీ ప్రముఖులు నగరానికి వస్తున్నప్పుడు వీరి వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని తాత్కాలికంగా దూరంగా తరలిస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వకాలంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ముందుజాగ్రత్త చర్యలుగా యాచకులందరిని నగరానికి దూరంగా తరలించారు. ఆ తర్వాత జార్జిబుష్ వచ్చినప్పుడు కూడా అధికారికంగా ప్రకటించకపోయినా అదే దారిపట్టారు. ఎప్పుడూ విదేశాల ప్రముఖులు వచ్చినా ఈ తంతు తప్పడం లేదు. ఈ వ్యవహారం పోలీసులకు తలనొప్పిగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలోనే కాదు, రెండు తెలుగు రాష్ట్రాల్లో సమస్య అంతకంతకు పెరుగుతున్నది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో అన్ని సక్రమంగా ఉండి అడుక్కుతినేందుకు సంసిద్ధులైతే గ్రామస్తులు అంగీకరించరు, ప్రోత్సహించరు. పైగా అటువంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరుత్సాహపరిచి మందలిస్తారు. కానీ పట్టణాలు, పుణ్యక్షేత్రాల్లో పరిస్థితి వేరుగా ఉంది. రెండు రాష్ట్రాల్లో దాదాపు ఏడెనిమిది లక్షలమంది యాచకులు ఉండవచ్చుననే అంచనా. వీటిలో కొందరు ఈ వృత్తిద్వారా లక్షలాది రూపాయలు సంపాదించేవారు ఉన్నారు. నెలకు నలభై, యాభై అద్దెలు వచ్చే భవనాలున్న భిక్షగాళ్లు ఉన్నారు. మంచి మంచి కుటుంబాల్లోని వారు సైతం ఆదరణ కరవై, చిన్నచిన్న మనస్పర్థలతో కుటుంబ సభ్యుల మీద ఆగ్రహంతో ఇల్లువదిలి వచ్చి బతుకు దుర్భరమై తిరిగి ఇంటికి వెళ్లలేక యాచనకు అలవాటుపడి ఆ తర్వాత ఆవృత్తిని వదిలిపెట్టలేకపోతున్నారు. దీనికితోడు పొరుగునున్న జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి యాచకులు తరలివస్తున్నారు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారిలేక యాచకులైన వారి సంక్షేమాన్ని కూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం. విద్యకు అలంకారం నీతి, ధనానికి అలంకారం దానం. అన్ని గుణాలకీ అలంకారం మంచి శీలం.



అబ్రహాంలింకన్

కఠినంగా ఉన్నదాన్ని సరళంగానూ, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ, అలవాటుగా ఉన్నదాన్ని ఆహ్లాదంగానూ తయారు చేసుకో.



కె.స్టానిస్లావ్స్కి

# సోషల్ మీడియా సుడిలో చిక్కిన సమాజం

**మొత్తంగా ఈ దారుణ మారణ సంఘటనలకు ఆది మూలం ఆర్థికం, వివాహేతర సంబంధాలు. వీటి నుండి సమాజాన్ని రక్షించుకోవాలి. మానవీయతను పెంచి పోషించాలి. విలువల రాహిత్యాన్ని నిరోధించాలి. వీటిని పెంపొందించాలంటేవిద్యా విధానాన్ని మెరుగుపరచాలి. విద్యలో అంతరాలను తొలగించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాలి. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడాలి. నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. మన దేశంలో 46 కోట్లమందికి పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండటం ఆశ్చర్యకరం. చిన్నపిల్లలు ఉపయోగించకుండా చట్టాలు చేయాలి.అమానుషంగా ప్రవర్తించిన వారిని నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలి.**

తండ సదానందం

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అని ప్రముఖ తెలంగాణ కవి అందెశ్రీ రాసినట్టు ప్రస్తుత ఆధునిక సమాజంలో గ్రహాంతరాలను చుట్టి వస్తున్నా, అభివృద్ధిలో రాకెట్ల దూసుకుపోతున్న మానవత్వం కోరవడుతున్నది. తల్లిదండ్రులు,అన్నదమ్ములు,అక్క చెల్లెలు,భార్యభర్తల మధ్య బంధాలు అనుబంధాలు ఆప్యాయత అనురాగాలు మటు మాయమవుతున్నాయి. అనుబంధం, ఆత్మీయత అంతా ఒక బూటకంలా స్వార్థంతో రగిలిపోతున్నారు. తాత్కాలిక సుఖ సంతోషాల కోసం నేరాలు ఘోరాలు హత్యలు జరుగుతుండడం అత్యంత విచారకరం. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఒళ్లుగగుర్పొడిచే అత్యంత దారుణ సంఘటనలు చోటు చేసుకుంటుండటం బాధాకరం. ఇటీవల మీడియాలో పలు రకాల నేరాలకు సంబంధించిన వివరాలు చూస్తుంటేమానవ సమాజం పయనం ఎటువైపు అని బాధవేస్తుంది. అత్యంత విలువైన మానవ ప్రాణాలను అతి సులువుగా దయాదాక్షిణ్యాలు ,ప్రేమానుబంధాలు ఏమీ లేకుండా కర్కశంగా చంపివేయడం దారుణాతి దారుణం. మానవులకు, జంతువులకు తేడా ఏమిటంటే విచక్షణ. మనిషికి విచక్షణ ఉంటుంది.కానీ నేటికాలంలో ఎటువంటి విచక్షణ ఆలోచన లేకుండా హత్యలకు పాల్పడుతుండటం మానవ సమాజానికి సిగ్గుచేటు.నవ మాసాలు మోసి, పురిటినొప్పులతో మరో జన్మఎత్తి పిల్లలకు ప్రాణం పోసి, మలమూత్రాలు ఎత్తి, తమ రక్తాన్ని పాలగా ధారపోసి అష్టకష్టాలు పడి బిడ్డలను పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా తల్లిదండ్రులు, పిల్లలకు క్రమశిక్షణ నేర్పే విషయంలో పెద్దల బాధ్యతగా మందలించినందులకు క్షణికావేశంలో తల్లిదండ్రులను తమ బిడ్డలే కఠినంగా కొట్టి హింసించి చంపివేయడం లాంటి వార్తలు వెలుగులోకి రావడం శోచనీయం. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అస్తమానం ఫోన్లో తమ బాయ్‌ఫ్రెండ్‌తో మాట్లాడుతుంటే అది సరికాదని మందలించినందులకు ఆ తండ్రిని అతని కూతుర్లు భార్య, వారి స్నేహితుల తీవ్రంగా దాడి చేసి హత్య చేయడం జరిగింది. మేడ్చల్ జిల్లాలో పట్టుమని 16ఏళ్లు లేని పదవ తరగతి చదువుతున్న అమ్మాయి గత 8 నెలలుగా సోషల్ మీడియాలో పరిచయమైన అబ్బాయితో కాలక్షేపం చేస్తుండడంతో వద్దని వారించినందుకు కని పెంచిన అమ్మ ఆప్యాయత అనురాగాలను మరిచి పగతో ద్వేషం పెంచుకొని తన స్నేహితుడితో కలిసి పథకం ప్రకారం తల్లిని హత్య చేయడం అమానవీయతకు నిదర్శనం. ప్రేమించామని చెప్పి చేట్టపట్టాల్ వేసుకుని తిరిగి బ్రతిమాలి పెళ్లి చేసుకొని కొద్ది రోజులకే మరో స్నేహితునితో కలిసి కిరాతకంగా భార్యాభర్తల అనుబంధాన్ని మంటగలిపి తన భర్తను చంపించడం వంటి దుస్సంఘటనలు కోకోల్లలుగా జరుగుతుండడం మానవత్వానికి మాయని మచ్చ. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థికసంబంధాలే అనడానికి మచ్చుతునకలుగా మిగిలిపోతున్నాయి ఈ నేరాలు ఘోరాలు. రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని ఒక కుమారుడు వృద్ధ తండ్రిని నాలుక కోసి హింసించడంలాంటి సంఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి ఆదుకోవాల్సి ఉండగా



ఆరోగ్యం బాగాలేక తను సంపాదించిన భూమికే ప్రభుత్వం నుండి వచ్చిన రైతు భరోసా డబ్బులో కేవలం 2000ఖర్చు చేసినందుకు తీవ్రంగా దాడిచేసి కొడవలితో నాలుక కోసిన కుమారుడు, మరోవైపు తల్లిదండ్రుల ఒత్తిడితో వివాహం చేసుకొని పిల్లలను కనీపెంచి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిసిన క్లాస్మేట్ అండతో కన్నపేగును కనికరంలేకుండా తెంచుకున్న ఇల్లాలు ఉండటం దురదృష్టకరం. ఇలా నిత్యం పతాక శీర్షికలో అత్యంత అమానవీయ సంఘటనలు చోటు చేసుకోవడం విలువల రాహిత్యమే. సమాజంలో విలువల మృగ్యమయ్యాయి. ముఖ్యంగా నాగరికులలో అత్యంత ఉన్నత విద్యావంతులలో విలువలు లోపించడం భవిష్యత్తు తరాలకు గొడ్డలి పెట్టువంటిది. ఆధునిక పోకడలతో ఆర్థికంగా అమాంతంగా ఒకేసారి ఎదిగిపోవాలనే దురాశతో మనిషి అమానుషంగా ప్రవర్తిస్తుండటం, వీటికితోడు సోషల్ మీడియా,సెల్‌ఫోన్ తోడవడంతో విపరీత అనర్థాలకు మూలం అయ్యాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా అడ్డుఅదుపు లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు విచ్చలవిడిగా సెల్ఫోన్ సోషల్ మీడియాను ఉపయోగించుతుండటంతో ఈ సంఘటనలకు బీజం పడుతున్నాయి. మంచికి బదులుగా చెడు విషయాలకు విరివిగా వాడుతుండడం అభ్యంతరకరం. మనుషులకు సరిపడా ఉపాధి లేక ఖాళీగా ఉంటుండడంతో నేర ప్రవృత్తి చెలరేగుతుంది. ఉద్యోగాల కోసం తమ సొంత తల్లిదండ్రులనే చంపాలనుకోవడం దుర్మార్గం.కారుణ్య నియామకాల కోసం కన్న కొడుకులే కాలయములవుతున్నారు.ఆస్తి పంపకాల తేడాలతో అన్నదమ్ముల మధ్య హత్యలు జరుగుతున్నాయి. ఇటీవల సొంత తమ్ముళ్లే అన్నతో గొడవపడి అడ్డువచ్చిన తండ్రిని సైతం చితకబాది అన్నను హత్యచేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.ఇటువంటి పరిస్థితులలో కుటుంబ సభ్యుల మధ్య ఆభద్రతాభావం పెరిగిపోయింది. నమ్మకాలు సడలిపోతున్నాయి. మొత్తంగా ఈ దారుణ మారణ సంఘటనలకు ఆది మూలం ఆర్థికం, వివాహేతర సంబంధాలు. వీటి నుండి సమాజాన్ని రక్షించుకోవాలి.మానవీయతను పెంచి పోషించాలి. విలువల రాహిత్యాన్ని నిరోధించాలి. వీటిని పెంపొందించాలంటేవిద్యా విధానాన్ని మెరుగుపరచాలి. విద్యలో అంతరాలను తొలగించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాలి. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడాలి.నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. మన దేశంలో 46 కోట్లమందికి పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండటం ఆశ్చర్యకరం. చిన్నపిల్లలు ఉపయోగించకుండా చట్టాలు చేయాలి.అమానుషంగా ప్రవర్తించిన వారిని నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలి. మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలను ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అందకుండా చూడాలి. మానవత్వం పరిమళించే విధంగా విద్యార్థులలో ప్రజలలో అవగాహన తీసుకురావాలి. బలమైన చట్టాలు అమలు చేయాలి. పాఠశాల స్థాయిలోనే నైతిక విద్య, సామాజిక విలువలు, సహనశీలత గౌరవం వంటి అంశాలను బలంగా నేర్పించాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలు కల్పించాలి. వృత్తి శిక్షణలలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి. మహిళలకు, చిన్నారులకు భద్రతా చర్యలు చేపట్టాలి. ఈ చర్యలు ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతిపౌరుడు బాధ్యత తీసుకోవాలి. న్యాయం వేగవంతం కావాలి,నేరస్తులు శిక్షను పొందాలి. నేరం లేని సమాజం అందరి లక్ష్యం కావాలి. అప్పుడే సమాజం సస్యశ్యామలంగా అలారాడుతుంది. ●

# రైతులను కంటతడి పెట్టిస్తున్న ఉల్లి

ఎస్.కిష్టయ్య

ఉల్లిపాయ భారతీయ వంటలలో విడదీయలేని భాగం మాత్రమే కాదు, దేశ వ్యవసాయ వ్యవస్థలోనూ ఒక కీలకమైన ఆర్థిక పంట. దీని శక్తి మన వంటకాల్లో గులాబీ సుగంధంలా వినిపించినా, దీని వెనుక రైతుల చెమట, కష్టం, ఆశలూ అంతే తీవ్రంగా దాగిఉన్నాయి. ఈ విలువైన పంటను సమాజం గౌరవించేందుకు, రైతుకష్టాన్ని గుర్తించేందుకు, ఉల్లిపాయ మార్కెట్ సమస్యలపై చైతన్యాన్ని పెంచేందుకు జూన్ 27వ తేదీని జాతీయ ఉల్లిదినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ దినోత్సవానికి అధికారిక కేంద్ర ప్రకటన లేకపోయినప్పటికీ, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖలు, రైతు సంఘాలు ఈ దినాన్ని ప్రజల అవగాహన కోసం జరుపుకుంటున్నాయి. భారత దేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉల్లి ఉత్పత్తిదారుగా నిలుస్తోంది. 2024-25 గణాంకాల ప్రకారం, దేశంలో సుమారు 25 నుండి 28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉల్లిపాయఉత్పత్తి జరుగుతోంది. ఇది ప్రపంచ ఉల్లిఉత్పత్తిలో సుమారు 22 శాతం. దేశ వ్యాప్తంగా 1.3మిలియన్ హెక్టార్లలో ఉల్లిసాగు సాగుతోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు ఈ పంటలో అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రత్యేకించి మహారాష్ట్ర ఒంటరిగా దేశ ఉత్పత్తిలో 38 శాతానికి పైగా వాటా కలిగిఉంది. ఉల్లి ఎగుమతులద్వారా దేశం వార్షికంగా 3,000 కోట్ల రూపాయల వరకు విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. ఉల్లిపాయలు ఆరోగ్య పరంగా కూడా అమూల్యమైనవి. వీటిలో విటమిన్ సి, బీ6, పొటాషియం, ఫ్లావనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. జీర్ణ క్రియకు సహాయ పడటమే కాకుండా, క్యాన్సర్ కారకకణాల వ్యాప్తిని నిరోధించే శక్తికూడా కలిగి ఉంటాయని శాస్త్రీయంగా గుర్తించబడింది. ఈ పంట రైతుకు లాభం తీసుకురావాల్సింది. కానీ విపరీతంగా మారుతున్న మార్కెట్ ధోరణులు, నిల్వ సౌకర్యాల కొరత, రవాణా సమస్యలు, మధ్యవర్తుల నియంత్రణ లేక



పోవడం వలన రైతునష్టాల పాలవుతున్నారు. కొన్నిసార్లు కిలో ఉల్లిధర రూ.100 దాటినా, మరికొన్ని సందర్భాల్లో రూ.5కే విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. రైతులు ఎకరానికి రూ.6,000 నుండి రూ. 8,000 వరకు ఖర్చు పెట్టినా, మార్కెట్లో తమ ఉత్పత్తికి న్యాయమైన ధర పొందలేకపోతున్నారు. పంట నిల్వలు చేయలేని పరిస్థితుల వలన భారీగా నష్టం ఎదురవుతోంది. భారత దేశంలో ఉల్లి నిల్వ సామర్థ్యం సుమారు 35శాతానికి పరిమితమై ఉంది.మిగతా ఉత్పత్తి నిల్వల అజాగ్రత్త వల్ల పాడైపోతూ, మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పడిపోవటానికి దారితీస్తోంది. ఇది రైతుకు పెద్ద నష్టంగా మారుతోంది. ప్రభుత్వాలు ధరల నియంత్రణ కోసం ఎగుమతులపై ఆంక్షలు విధించినా, అదే సమయంలో దిగుబడి సమయంలో రైతుకు మద్దతుగా నిలబడడంలో వెనుకడుగు వేస్తున్నాయి. కనిష్ఠ మద్దతు ధర అమలులో ఉన్న అసమర్థత, గిడ్డంగుల కొరత, భద్రతాగనులలో క్రమం తప్పిన నిబంధనలు రైతు నిస్పృహకు మూలంగా మారాయి. ప్రజల పాత్ర కూడా ఇక్కడ కీలకం. మనం నిత్యం వినియోగించే ఉల్లిపాయలు ఎక్కడి నుంచి వస్తున్నాయో, రైతు పరిస్థితి ఏంటి అన్నదానిపై అవగాహన పెరగాలి. మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా రైతు బజార్ల ద్వారా కొనుగోలు చేయడం రైతుకు ఉపయోగ పడుతుంది. పౌరులుగా సామాజిక చైతన్యాన్ని పెంచేలా వ్యవహరించాలి. ఉల్లిధరల విషయంలో కొంత ఆత్మ నియంత్రణ పాటిస్తూ, రైతుదుస్థితిపై ప్రశ్నలు వేయగల సామర్థ్యం మనలో ఉండాలి. నూతన సాగు సాంకేతికతలపై శిక్షణశిబిరాలు, రైతుల సన్మానాలు, ఆరోగ్యావగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో పోషకాహారంపై ఉపన్యాసాలు, వంటల పోటీలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఈ దినానికి ప్రాముఖ్యత ఇవ్వవచ్చు. ఇది కేవలం ఉల్లిపాయను గుర్తించే దినం కాదు ఇది వ్యవసాయ విధానాలపై పునరాలోచన చేసే అవకాశం. రైతు కన్నీటిని తుడిచే మార్గం. ఈ దేశ భవిష్యత్తు రైతుపైనే ఆధారపడి ఉంది. రైతు కన్నీటిలో మానవతా పరిమళం ఉంది. మనం నిత్యం తినే ఒక్క ఉల్లిపాయ వెనకున్న జీవనయానం తెలుసుకొని, రైతుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలి. రైతు శ్రమకు మనం తగిన గుర్తింపు ఇవ్వగలిగితేనే ఈ దినోత్సవానికి సార్థకత ఉంటుంది. ఇది కేవలం ఒక ఆహార పదార్థం పట్ల కాదు - ఒక జీవన వేదన పట్ల ఉదాత్తమైన భావోద్వేగం. ●

## ప్రజావాక్కు



### రైళ్ల హాల్ట్ పునరుద్ధరణ మాట గాలికేనా?

వ్యాపార, వ్యవసాయ విద్యారంగాల్లో ఎంతో అభివృద్ధి చెందినపశ్చిమ గోదావరిజిల్లా అత్తిలిలో టిక్కెట్లు విక్రయాలు తక్కువగా ఉన్నాయన్న సాకుతో 2021 సంవత్సరం కరోనా సమయంలో అత్తిలి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దుచేశారు. గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికలకు ముందునర్సాపురం నియోజకవర్గంబిజెపి యమ్.పి అభ్యర్థిఎన్నికల ప్రచారసమయంలో భాగంగా ఆగిపోయిన ఎక్స్ ప్రెస్ రైళ్లహాల్ట్‌లు అన్నీ కూడా యమ్.పి గా ఎన్నికైన వెంటనే కేంద్రరైల్వే శాఖామంత్రితోనూ, ఇతర అధికారులతో మాట్లాడి ఎక్స్‌ప్రెస్ రైళ్లు అన్నీ ఆగే విధంగా బాధ్యత తీసుకుంటానని అత్తిలి మండల ప్రజలందరికీ హామీ ఇస్తున్నట్లుగా అప్పుడుచెప్పారు. ఆయన యమ్.పి గా గెలిచి కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి సంవత్సరం దాటుతున్నా కూడా ఆయన ఇచ్చిన హామీ గాలికేనా అనిపిస్తుంది.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

### అస్తిత్వాన్ని కాపాడుకోవాలి

నిజమే బహుళపక్ష వాదం ప్రమాదంలో పడింది. ఎందుకని ఆధిపత్య దేశాల దుందుకుడు చర్యల వల్ల మాత్రమే లేదా అవకాశ వాదం వల్లనే అని చెప్పక తప్పదు అయితే ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటి తన అస్తిత్వం చెడిపోకుండా ఇతరులు వేలుపెట్టకుండా చేసుకోవడమే అంటే అమెరికా అధ్యక్షుడుచెప్పినట్టు భారత్‌పాక్ యుద్ధం అంచులకు వెళ్లకుండా ఆపానని పదే పదే చెపుతున్న తన పెద్దన్న పాత్రఎక్కడ జారిపోతుంది అన్న మీమాంస అమెరికాలోను స్పష్టంగా కనపడుతున్నది. తగువులాట పెట్టేది తనేచల్లరిపేది తనేఅన్నచందంగా అమెరికాపరిస్థితి ఉంది.

- భారత అవినాష్, జనగామ

### దేశ చరిత్రలో మైలురాయి

నూటనలభైకోట్లమంది భారతీయుల ఆశలను మోసుకుని శుభాంశు శుక్లా రోదసీలోకి వెళ్ళడం అభినందనీయం. ఈ ప్రయోగం విజయవంతం కావాలని అందరం కోటుకుందాం డ్రాగన్ రోదసీలోకి దూసుకెళ్ళగానే దేశం అంతా హర్షం వ్యక్తంఅవుతుంది. శుక్లానుచూసి భారత్ గర్వపడుతోంది.దేశచరిత్రలో ఇదొక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. ప్రపంచంలో భారత్ అన్ని రంగాల్లో రాణిస్తుంది.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లిజిల్లా

### ప్రయాణ భద్రత రాజీ పడకూడని అంశం

దేశవ్యాప్తంగా ప్రముఖ విమానాశ్రయాల్లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిర్వహించిన ఇటీవలిన ఆడిట్‌లో వెలుగుచూసిన విమాన రవాణా లోపాలు దేశ ప్రజల ప్రాణభద్రతపై ముప్పుగా మారిన అంశాలను స్పష్టంగా బయట పెట్టాయి. మరమ్మతులు జరగని విమానాలు, దెబ్బతిన్న టైర్లు వంటి వాటితోపాటు,పునరావృతంగా కన్పించే లోపాలు ఇవన్నీ విమానయాన సంస్థల్లో పర్యవేక్షణా వ్యవస్థలు ఎంతగా క్షీణించిపోతున్నాయో తెలుపుతున్నాయి.నిర్వహణ ప్రమాణాలు పాటించని విమాన సంస్థలపై కఠిన శిక్షలు అమలు చేయాలి. వీటిలో భారీ ఆర్థికజరిమానాలు, లైసెన్సుతాత్కాలికంగా రద్దు చేయడం,అవసరమైతే శాశ్వతనిషేధం వంటిచర్యలు కూడా ఉండాలి. డీజీసీఏ తన పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఆకస్మిక తనిఖీలను మరింత పటిష్ఠంగా నిర్వహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హాస్యాస్పదం

పశ్చిమాసియాలో 12 రోజులు ప్రజ్వలంగా ఇజ్రాయెల్ ఇరాన్‌ల మధ్య భీకర యుద్ధం జరిగి ప్రాణ ఆస్తి నష్టాలు జరిగాక ప్రశాంతి లభించింది. ఈ బుద్ధిముందే ఎందుకు రాలేదు? వచ్చి ఉన్నట్లయితే నష్టాలనివారణ జరిగేదిగా యుద్ధాల్లో నాయకులు సాధారణంగా క్షేమంగానే ఉంటారు. ఈకాల్పుల విరమణ ఎంత కాలం?యుద్ధాలకు గల కారణాలు సమసి పోయాయా? దీనికి ముగింపు పలకాలని యుద్ధ పిపాసి అయిన ట్రంప్ ఎందుకు నిర్ణయం తీసుకున్నట్టు? తానీ యుద్ధం ఆపడంవల్ల తన గౌరవం మరింత ఇనుమడించిందని ఆయన ఆనందంతో పొంగిపోతున్నారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని చెప్పి తప్పు చేసామని పాకిస్థాన్ నాలుక కరుచుకుంది. అసలు ఈ ప్రతిపాదనే హాస్యాస్పదంగా మారింది.

-డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### మద్యం షాపులు దూరంగా ఉండాలి

ఇటీవలఏపిలోకొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్నినగరాలలో జనవాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లో వచ్చేజనం ఆ మార్గం గుండా వస్తారు. మద్య సేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతిమించి కొట్టుకుంటున్న ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోతున్నారు. ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

# ప్రైవేటు విద్య అంతా మిథ్యేనా?

డాక్టర్ మోటె చిరంజీవి

నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యతును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి.స్కూల్‌లు ప్రారంభం అయ్యాయి. దోపిడిమొదలైంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని, యూనిఫామ్‌కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సుఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు పాఠశాలల యాజమాన్యాలు.తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర తీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50వేలవరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరికొంతనొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి,వెనక్కి వెళ్ళలేక చేర్పించే సాహసం చేయలేక తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నేడు విచ్చలవిడిదిగా ఫీజులు వసూలు చేస్తూ, దోపిడీ చేస్తూ అక్షరాలను వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. వీటిని నిరోధించాల్సిన అవసరం విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ 6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి.సెక్షన్ 11 ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత,వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్



బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు.విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతిప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్ లేదా బి.ఈడీ అర్హత ఉండాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్‌లేదా బీఈడీ అర్హత ఉండి టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్ లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు. గ్రామీణ ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతి పాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసిఇస్తే జరిమానా ఉంటుంది. అభం, శుభం తెలియని చిన్నారుల చేతికి స్కూల్ ఫీజుల రసీదులు ఇస్తున్నారు పాఠశాల యాజమాన్యం. మీ అమ్మ నాన్నఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యాజమాన్యానికి భారీ ఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రతా పారిశుద్ధం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీ ఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి.చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణపత్రం పొందాలి. ప్లే స్కూలు రోజుకు మూడు నుంచి నాలుగు గంటల్లోపు మాత్రమేనిర్వహించాలి. పిల్లలకు సంబంధిం చిన ఆట వస్తువుతోనే బోధనఉండాలి. పిల్లలకు గాయాలై నట్లయితే ప్రథమ చికిత్స కిట్టు,చిన్న పిల్లలకు అవసరమైన టువంటి మందులు అందుబాటులో ఉండాలి.వైద్య నిపుణు లతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించా లి. ప్రవేశపత్రము,హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకుఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లే స్కూల్‌కు తప్పనిసరిగా ప్లేస్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50శాతంతల్లులు, 25శాతం ఉపాధ్యాయులు, 25శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి.ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. దీనికికూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఫలానా తరగతికి ఫలానా అమోంట్ తీసుకోవాలని సూచించాలి. దానిప్రకారమే ప్రైవేటు పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి.అలా చేసినట్లయితే ప్రైవేటు పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ‘షాంఘై’ ఉమ్మడి తీర్మానంపై సంతకానికి రాజ్‌నాథ్ ‘నో’

## పహల్గాం దాడి గురించి లేకపోవడంపై అసంతృప్తి ప్రకటించిన రక్షణ మంత్రి



**బీజింగ్,జూన్ 26:** అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది. సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్‌సిఒ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్‌సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించ రాదని ఆయన పిలుపునిచ్చారు.

ఈ చైనా పర్య టనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహాపలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్‌లోయలో ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.




# ఇరాన్ అణుకేంద్రాలు పూర్తిగా ధ్వంసమే: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 26:** ఇరాన్ అణుకేంద్రాలపై తాము దాడి చేశాక ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు చెందిన ఏజెంట్లు అక్కడికి వెళ్లి పరిశీలించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అగ్రరాజ్య దాడుల్లో ఇరాన్‌కు ఊహించినంత నష్టం జరగలేదంటూ.. పెంటగాన్‌ను ఉటంకిస్తూ కథనాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈవిధంగా స్పందించారు. ట్రంప్ నాటో సదస్సులో మాట్లాడుతూ ‘మీకు తెలుసా వాళ్ల (ఇజ్రాయెల్) మనుషులు అక్కడికి వెళ్లి పరిశీలించి పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దానిపై ఓ నివేదిక తయారుచేస్తోంది. పూర్తిగా ధ్వంసమైందని వారు చెప్పడంతోపాటు.. నేను కూడా నమ్ముతున్నాను.. ఏదీ మిగిలే అవకాశం లేదు’ అని ఫోర్డో కేంద్రం గురించి పేర్కొన్నారు.

**ఆ కేంద్రాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి : సిఐఎ**

ఇరాన్‌లోని అణు కేంద్రాలు అమెరికా దాడిలో తీవ్రంగా దెబ్బతిన్నాయని సిఐఎ కూడా ధ్రువీకరించింది. ఈ మేరకు దాని డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. అక్కడి కేంద్రాలు ధ్వంసం కావడం వల్ల చాలాకాలం వరకు అవి కోలుకొనే పరిస్థితి లేదన్నారు. వీటి పునర్ నిర్మాణానికి కొన్నేళ్ల సమయం పడుతుందన్నారు. ‘ఇటీవల జరిగిన దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నట్లు నమ్మకమైన ఇంటెలిజెన్స్ విభాగం ఒకటి వెల్లడించింది. మరిన్ని వివరాలను మేం సేకరించి పాలకులకు అందిస్తాం. దీంతోపాటు అమెరికా ప్రజలకు కూడా తెలియజేస్తాం. జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశం కావడంతో పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తాం’ అని సిఐఎ పేర్కొంది.

మరోవైపు బుధవారం ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ కూడా అణు కేంద్రాలు దెబ్బతిన్న విషయాన్ని అంగీకరించారు. కాకపోతే.. పూర్తి వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. అమెరికాతోపాటు ఇజ్రాయెల్ కూడా పదేపదే దాడులు చేయడంతో తీవ్రంగా విధ్వంసం జరిగిందన్నారు. మరోవైపు న్యూయార్క్ టైమ్స్, సిఎన్‌ఎన్ మాత్రం పెంటగాన్ నివేదికను ఉటంకిస్తూ.. అమెరికా దాడులు ఇరాన్ అణుకేంద్రాలపై పెద్దగా ప్రభావం చూపలేదని పేర్కొన్నాయి. దీనికితోడు టెహ్రాన్ మరికొన్ని నెలల్లోనే పూర్తిస్థాయిలో యురేనియం శుద్ధి చేపట్టే అవకాశం ఉందని వెల్లడించాయి,



# ఇజ్రాయెల్‌పై విజయం మాదే

### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ వెల్లడి

**టెహ్రాన్,జూన్ 26:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ విజయం సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, “మోసపూరిత జియోనిస్ట్ పాలన“ అంటూ సంబోధించారు. ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయిందని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ విజయం పట్ల అభినందనలు అంటూ పోస్టుచేశారు. ఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు.“మన ప్రియమైన ఇరాన్ అమెరికాప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది” అని ఖమేనీ అన్నారు. గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. “ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది” అని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను ఇస్లామిక్ రిపబ్లిక్ చేరుకోగలగడం, అవసరమని భావించినప్పుడల్లా చర్యలు తీసుకోగలగడం ఒక ముఖ్యమైన విషయం.

# అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం బ్లాక్‌బాక్స్, వాయిస్‌రికార్డర్ డేటా డౌన్‌లోడ్!




**న్యూఢిల్లీ,జూన్ 26:** అహ్మదాబాద్‌లో ఇటీవల చోటు చేసుకున్న విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి చెందిన బ్లాక్‌బాక్స్‌లలోని సమాచారాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విజయవంతంగా డౌన్‌లోడ్ చేసింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. ఈ డేటా విశ్లేషణ ద్వారా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలు దేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే.

ఈ దుర్ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక్కరు మినహా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అక్కడ కూడా పలువురు మరణించారు. గుజరాత్ ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 270 దాటింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు జూన్ 13న ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అదేరోజున ప్రమాద స్థలంలో విమానం యొక్క పైకప్పు భాగంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటారికార్డర్ (ఎఫ్‌డిఆర్)లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, ఈ బ్లాక్‌బాక్స్‌లను అత్యంత భద్రత నడుమ ఢిల్లీలోని ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. పౌర విమానయాన శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూన్ 24 నుంచి ఏఏఐబీ సాంకేతిక బృందం బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటాను వెలికితీసే ప్రక్రియను ప్రారంభించింది. “విమానం ముందు భాగంలో ఉండే బ్లాక్‌బాక్స్ నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్ (సీపీఎం)ను సురక్షితంగా వేరు చేశాం.

జూన్ 25న మెమొరీ మాడ్యూల్‌ను విజయవంతంగా యాక్సెస్ చేసి, అందులోని డేటాను ఏఏఐబీ ల్యాబ్‌లో డౌన్‌లోడ్ చేయడం జరిగిందని మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్‌లలోని సమాచారం విశ్లేషణ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాద సమయంలో అసలేం జరిగిందో స్పష్టంగా తెలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు ఈ విశ్లేషణ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని పౌర విమానయానశాఖ వెల్లడించింది.

# ఇరాన్‌పై దాడులపట్ల సోనియా తీవ్రనిరసన



**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడుల పట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భూభాగంపై జరిగిన ఈ బాంబు దాడులను, ప్రణాళికాబద్ధమైన హత్యలను భారత జాతీయ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని ఆమె స్పష్టం చేశారు. అమెరికా దాడులు యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు. ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ తీసుకున్న అమానవీయ చర్యలతో ఈ సైనిక చర్యను పోలుస్తూ, అక్కడ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకున్నట్లే, ఇరాన్‌లోని ఈ దాడి కూడా సాధారణ ప్రజల జీవితాలను, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆమె అన్నారు.

ఇటువంటి హింసా త్మక చర్యలు మానవత్వానికి వ్యతిరేకం కావడమే కాకుండా, ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలనుకూడా బలహీనపరుస్తాయని కాంగ్రెస్ నాయకురాలు నొక్కిచెప్పారు. అంతకు ముందు, సోనియా గాంధీ ఆంగ్ల దినపత్రికలో ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. తనవ్యాసంలో ఆమె అమెరికా, ఇజ్రాయెల్ విధానాలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తారు. ఇజ్రాయెల్ స్వయంగా అణ్వాయుధ శక్తిగా ఉన్నప్పుడు, అణ్వాయుధాలు లేని ఇరాన్‌ను నిరంతరం లక్ష్యంగా చేసుకోవడానికి నైతిక ప్రాతిపదిక ఏమిటని ఆమె ప్రశ్నించారు.

ఇది ఇజ్రాయెల్ ద్వంద్వ ప్రమాణం అని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్య ప్రాంతీయ శాంతికి ప్రమాదం కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ విశ్వాసం, సమతుల్యతను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని సోనియా గాంధీ అన్నారు. భారత్ మౌనం ప్రమాదకరం ట్రంప్ యూటర్న్ నిరాశపరిచింద న్నారు. ఇరాన్ ఏళ్లుగా భారతదేశానికి విశ్వస నీయమైన, చారిత్రక మిత్రదేశమని, అటువంటి సమయంలో భారత దేశ మౌనం ఆందోళన, బాధ రెండింటికీ కారణమని సోనియా గాంధీ తన వ్యాసంలో స్పష్టంగా రాశారు. గాజాలో జరిగిన విధ్వంసం పైనా, ఇప్పుడు ఇరాన్‌లో జరుగుతున్న దాని పైనా భారతదేశం బాధ్యతాయుతమైన, స్పష్టమైన, ధైర్యమైన గొంతుతో మాట్లాడాలని ఆమె అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై కూడా ఆమె తీవ్రమైన వ్యాఖ్య చేశారు.

ట్రంప్ స్వయంగా అమెరికా అంతులేని యుద్ధాలు, సైనికపారిశ్రామిక లాబీని విమర్శించే వారని, కానీ ఇప్పుడు ఆయనా అదే మార్గంలో వెళ్తున్నారని రాశారు. ఇరాక్‌పై దాడి తప్పుడు ఆరోపణల ఆధారంగా జరిగిందని, అక్కడ సామూహిక విధ్వంసక ఆయుధాలు ఉన్నాయని చెప్పారని, అవి ఎన్నడూ కనుగొన బడలేదని ట్రంప్ స్వయంగా చాలాసార్లు చెప్పిన విషయాన్ని కూడా ఆమె గుర్తుచేశారు. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు ఉద్ఘాటించారు.

# మెక్సికోలో కాల్పులు

### 12 మంది మృతి, మరో 20 మందికి గాయాలు

**మెక్సికో, జూన్ 26:** మెక్సికో గ్వానాజువాటో రాష్ట్రంలో ఇరాపుయాటో నగరంలో జరిగిన వేడుకల్లో ఓ వ్యక్తి విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 12 మంది మరణించారు. బాప్టిస్ట్ సెయింట్ జాన్ జన్మదినం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా కాల్పుల జరిపాడు. ఆ క్రమంలో ప్రజలంతా భయాందోళనతో పరుగులు తీశారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనలో మరో 20 మంది గాయపడ్డారని పోలీసు ఉన్నతాధికారి చెప్పారు. బాధితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఈ కాల్పుల ఘటనపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతుందన్నారు. మరో వైపు.. ఇదే రాష్ట్రంలో శాన్‌బార్టోలో డి బెర్రియోస్‌లోని క్యాథలిక్ చర్చిలో గత నెలలో ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. గ్వానాజువాటో రాష్ట్రం.. మెక్సికోకు వాయువ్య ప్రాంతంలో ఉంది. దేశంలోని అత్యధిక నేరాలు జరిగే రాష్ట్రాల్లో ఇది ఒకటి.

ఈ రాష్ట్రంలో పలు గ్రూప్‌లు ఆధిపత్యం కోసం నిరంతరం ఘర్షణలకు దిగుతాయి. ఆ క్రమంలో ఈ యేడాది ఇప్పటివరకు 1,435 మంది మరణించారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే.. ఇది రెట్టింపు అని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# 15 యేళ్ల కాపురం తర్వాత ప్రియుడితో వివాహంచేసిన భర్త!

**కాన్పూర్,జూన్ 26:** పదిహేనేళ్ల కాపురంచేసి యుక్తవయసు పిల్లలు ఉన్నతర్వాత భార్యకు ఉన్న అక్రమసంబంధం తెలుసుకున్న భర్త ప్రియుడితో వివాహం జరిపించిన సంఘటన కాన్పూర్ సమీపగ్రామంలో జరిగింది. భగ్గనివాడ గ్రామ పెద్ద జై చంద్ తెలిపిన ప్రకారం, యోగేష్ తివారీ (40) అనే దినసరి కూలీకి, ఔరంగాపూర్ సంభికి చెందిన కృపా శంకర్ మిశ్రా కుమార్తె సోని (30)తో 2010లో వివాహమైంది. వీరికి 12 ఏళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. అయితే, కన్నౌజ్‌కు చెందిన వికాస్ ద్వివేది (35) అనే వ్యక్తితో సోనికి కొంతకాలంగా వివాహేతర సంబంధంకొనసాగుతోంది. ఈవిషయంపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇటీవల సోని తన పుట్టింటికి వెళ్లి, సోమవారం తిరిగి భర్త ఇంటికి వచ్చింది. అదే రోజు వికాస్ కూడా వారి గ్రామానికి రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగామారింది. వికాస్‌ను గమనించిన యోగేష్, వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు.మొదట వికాస్ అక్కడి నుంచి పారిపోయినప్పటికీ, యోగేష్ తన భార్య ఇష్టాన్ని గుర్తించి, వికాస్‌ను తిరిగి రమ్మని కోరాడు. అనంతరం, గ్రామ పెద్దల సమక్షంలో ఒక పంచాయితీ నిర్వహించారు. ఈ పంచాయితీలో, సోని తన కొత్త వివాహానికి లిఖిత పూర్వకంగాఅంగీకారం తెలుపుతూ, యోగేష్‌తో ఉన్న 15 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికింది. దీంతో, యోగేష్ స్వయంగా తిస్తి పోలీస్ పోస్ట్ సమీపంలోని ఒక ఆలయంలో సోని, వికాస్‌ల వివాహాన్ని పోలీసు అధికారులు మరియు గ్రామస్థుల సమక్షంలో జరిపించాడు.

# తీర్పుల సమయంలో స్వతంత్రంగా ఆలోచించాలి

### న్యాయమూర్తులకు సుప్రీం చీఫ్‌జస్టిస్ సూచనలు

**న్యూఢిల్లీ,జూన్ 26:** పౌరులహక్కులు, రాజ్యాంగ విలువలకు న్యాయమూర్తులు సంరక్షకులని సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. తీర్పు వెలువరించేటపుడు స్వతంత్రంగా ఆలోచించాలని న్యాయమూర్తులకు సూచించారు. తీర్పుపై ప్రజలు ఏమనుకుంటారనే విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు చేసే వ్యాఖ్యలు కోర్టు తీర్పులపై ప్రభావం చూపకూడదన్నారు. ఈమేరకు తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతిలో నిన్న జరిగిన సన్మాన సభలో సిజెఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత దేశంలో రాజ్యాంగమే అత్యున్నతమని, ప్రజాస్వామ్యంలోని మూడు ప్రధాన అంగాలైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేస్తాయని జస్టిస్ బి.ఆర్. గవాయ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని మార్చలేదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు. చాలామందిపార్లమెంటే అత్యున్నతమైనదని భావిస్తారని, కానీ తన అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగమే సర్వోన్నతమని జస్టిస్ గవాయ్ చెప్పారు. ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థలలో ఏది గొప్పదనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈ మూడు వ్యవస్థలూ రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే పనిచేస్తాయని ఆయన వివరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన ఒక న్యాయమూర్తి స్వతంత్రుడైపోరని సిజెఐ అభిప్రాయపడ్డారు. “పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలకు తాము సంరక్షకులమనే విషయాన్ని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మాకు కేవలం అధికారమే కాదు, బాధ్యత కూడా ఉంది,” అని ఆయన నొక్కి చెప్పారు. తాను ఎప్పుడూ తన తీర్పులు, పని ద్వారానే మాట్లాడతానని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు కట్టుబడిఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. “బుల్డోజర్ చర్యలకు“ వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, నివాసం పొందే హక్కు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నప్ప టికీ, తన తండ్రి కోరిక మేరకు న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని జస్టిస్ గవాయ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

# తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టుతో మరిన్ని సింధుజలాలు!



**న్యూఢిల్లీ,జూన్ 26:** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు క్షీణిస్తున్న తరుణంలో సింధూ జలాల ఒప్పందంపై భారత్ పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి, పశ్చిమంగా ప్రవహించే నదుల నీటిని మరింత సమర్థంగా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పాకిస్థాన్‌కు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ తయారీ పనులు జరుగుతున్నాయని, ఏడాదిలోగా ఇది పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జీలం నదిపై (ఉలర్‌సరస్సు వద్ద) నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే నీటి రవాణాకు, నిల్వకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. పశ్చిమ దిశగా ప్రవహించే సింధు, జీలం, చీనాబ్ నదుల జలాల్లో భారత్‌కు ఉన్న వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి అనేక ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. వీటిలో భాగంగా, ఈ నదుల్లో ఒకదాని నుంచి కొంత నీటిని పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ మధ్య 1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందం ప్రకారం, పశ్చిమంగా ప్రవహించే సింధు, దాని ఉపనదులైన చీనాబ్, జీలం నదులపై భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు మాత్రమే ఉన్నాయి.

ఈ నదీ వ్యవస్థలోని మొత్తం నీటిలో దాదాపు 20 శాతం భారత్, 80 శాతం పాకిస్థాన్ వినియోగించుకునేలా ఒప్పందం జరిగింది. అయితే, ఈ నదులపై భారత్‌కు కేటాయించిన నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే సామర్థ్యం తక్కువగా ఉండటం ఒక సవాలుగా మారిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అధికంగా వచ్చే నీటిని నిల్వ చేసుకోలేకపోవడం వల్ల ఆ నీరు దిగువన ఉన్న పాకిస్థాన్‌కు తరలిపోతోందని వారు పేర్కొన్నారు. గతంలో, ఈ ఒప్పందం అమలు వల్ల వరదల సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రస్తుతం రిజర్వాయర్ల నిర్వహణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆ అధికారి వివరించారు. పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, కిషన్‌గంగ జల విద్యుత్ ప్రాజెక్టును భారత్ విజయవంతంగా పూర్తి చేసింది. అదేవిధంగా, రాట్లే జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# లక్షలాది శరణార్థి దరఖాస్తుల తిరస్కరణకు అమెరికా సిద్ధం



**వాష్టింగ్టన్, జూన్ 26:** వలసదారులపై మరింత కఠిన చర్యలకు ట్రంప్ కార్యవర్గం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా లక్షలాది శరణార్థి దరఖాస్తులను తిరస్కరించి వారిని వేగంగా దేశం బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరి కాకు వచ్చి రక్షణ పొందే వలసదారులను అడ్డుకొనేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సిఎన్ఎన్ కథనంలో వెల్లడించింది. ఇప్పటికే వలసదారులను పెద్ద సంఖ్యలో అరెస్టు చేయాలన్న లక్ష్యాలను చేరుకోలేక అమెరికా ఫెడరల్ అధికారులు ఒత్తిడితో ఉన్నారు. దీంతో మరింత మందిని డిపోర్టేషన్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఆశ్రయం కోసం దరఖాస్తుల చేసుకొన్న వారిని ఈ కొత్త నిబంధనల్లో లక్ష్యంగా చేసుకొనే అవకాశాలున్నాయి. వారి కేసులను త్వరగా మూసివేసి.. బహిష్కరణ పరిధిలోకి తీసుకురావాలన్నది ప్రణాళికంగా సిఎన్ఎస్ పేర్కొంది. దీంతో లక్షల మంది శరణార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత పదేళ్లలో అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రెంట్ సర్వీసెస్, యుఎస్‌సిఐఎస్‌ను ఆశ్రయం కోరిన వారిలో కనీసం 25శాతం అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారు. ఈ విషయాన్ని 2023 ఫెడరల్ రిపోర్టు వెల్లడించింది. స్వదేశాల్లో అణచివేత, హింసకు గురైనవారు అమెరికా చట్టప్రకారం ఆశ్రయం కోరవచ్చు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా దక్షిణ సరిహద్దుల నుంచి వచ్చి ఆశ్రయం కోరేవారిని పూర్తిగా అడ్డుకున్నారు. ప్రస్తుతం అమెరికా ఏజెన్సీల వద్ద 14.5 లక్షల మంది శరణార్థుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

## ఉద్యోగులు, పెన్షనర్ల వైద్య బిల్లుల బకాయిలు రూ.180 కోట్లు మంజూరు

### 26,519 మందికి ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 26:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న వైద్య చికిత్సల ఖర్చుల బిల్లులను ప్రభుత్వం ఎట్టకేలకు క్లియర్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు చెందిన మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు 2023 మార్చి 4 నుంచి పెండింగులో ఉన్నాయి. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కొంత కాలంగా ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగుల మెడికల్ బిల్లులు చెల్లింపు కోసం రూ.180.38 కోట్లు విడుదల చేసినట్టు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులకు ప్రాధాన్యతనిస్తూ బిల్లులు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలు విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ వర్గ ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

## ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సుల కన్సల్టెన్సీల కార్మిక దోపిడీని అరికట్టాలి

### ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీ అయిన జెబిఎం చేస్తున్న కార్మిక దోపిడీని అరికట్టాలని ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. జెబిఎం ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీలైన శ్రీ బాలాజీ సిల్‌కాన్లకు చెందిన వారు జెబిఎం బస్సులపై పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి పిఎఫ్ డబ్బులు రికవరి చేసుకొని 5 నెలలుగా ఆ డబ్బును పిఎఫ్‌లో జమ చేయకుండా స్వంతానికి వాడుకోవడం అన్యాయమని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అన్నారు. వెంటనే ఆ డబ్బును వారి పిఎఫ్ ట్రస్ట్‌లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గత 5 నెలల నుండి జెబిఎం బస్సులపై పనిచేసే సిబ్బంది జీతాల నుండి పిఎఫ్ పేరుతో నెలకు రూ. 3000 రూపాయలు కట్ చేసుకొని అట్టి డబ్బులను కార్మికుల పిఎఫ్ ఖాతాలో జమచేయక పోవడాన్ని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దీనిపై జెబిఎం యాజమాన్యం, ఆర్‌టిసి యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల పిఎఫ్ డబ్బులను కాజేసిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల డబ్బులను వెంటనే పిఎఫ్ ఖాతాలో జమ చేయించాలి.. లేకపోతే జెబిఎం బస్సులపై పనిచేసే సిబ్బందికి యూనియన్ అండగా నిలిచి వారి సమస్యల కోసం పోరాటం చేస్తామని ఈదురు వెంకన్న హెచ్చరించారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడుగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 26, ప్రభాతవార్త:** బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, ప్రస్తుత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డిని మరోసారి సారస్వత పరిషత్తు అధ్యక్షులుగా సర్వ సభ్యమండలి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈమేరకు పరిషత్తు నియమావళిని అనుసరించి గురువారం విలేకరుల సమావేశంలో కార్యవర్గాన్ని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి డా. కె.వి.రమణాచారి, ప్రముఖ రచయిత్రి ముదిగంటి సుజాతారెడ్డిలు ఉపాధ్యక్షులుగా, డా. జుర్రు చెన్నయ్య ప్రధాన కార్యదర్శిగా, మంత్రి రామారావు కోశాధికారి కొనసాగుతారని తెలిపారు. డా. మసన చెన్నప్ప, డా. సి.వసుంధర, ఆచార్య ఎస్వీ రామారావు, ఆచార్య ఎస్.ఆర్.వెంకటేశం, మోతుకూరి నరహరి, డా. డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, రింగు రామమూర్తి, డా. కొసరెడ్డి వెంకటరెడ్డి, గిరిజా మనోహర్‌బాబు, డా. టి.గౌరీశంకర్, డా. అమ్మంగి వేణుగోపాల్, డా. సిల్మానాయక్‌లను కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రకటించారు. ఈ కార్యవర్గం 2030వరకు కొనసాగుతుందన్నారు.



ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

## రాష్ట్రంలో జరిగిన కుంభకోణాలపై సిబిఐ విచారణ జరపాలి

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగిన కుంభకోణాలు సిబిఐ తో దర్యాప్తు జరపాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులను సిబిఐతో దర్యాప్తు జరపాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అందుకే తెలంగాణ ప్రభుత్వ దర్యాప్తు తేలడం లేదన్నారు. కెసిఆర్ హయాంలో జరిగిన కుంభకోణాలపై అసెంబ్లీకి రావాలని చర్చలకు రావాలని రేవంత్ పిలుస్తున్నారే తప్ప కెసిఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 10 యేళ్లు కృష్ణ, గోదావరిపై ప్రాజెక్టుల పూర్తి చేయకపోవడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందన్నారు. కృష్ణ, గోదావరి నీరు, నీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతికత కెసిఆర్, హరీశ్‌రావుకు లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసు విచారణ పరిధిని తెలంగాణ ప్రభుత్వం తక్కువ చేసి చూపుతున్నట్లు కనిపిస్తుందన్నారు. కేంద్రం కాళేశ్వరం అవినీతిపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించకుండా భావిస్తున్నారని అన్నారు. అవినీతి అంశాలపై నేరుగా సుమోటోగా సిబిఐ దర్యాప్తు చేసే పరిస్థితి లేదని, సిబిఐతో దర్యాప్తు చేయాలని రాహుల్‌గాంధీ, రేవంత్ డిమాండ్ చేశారు, కానీ ఇప్పుడు కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యారు కాబట్టే అవినీతి విచారణలు తేలడం లేదన్నారు. ఇందుకు విద్యుత్ కొనుగోళ్ల అవినీతి కేసు విచారణ నిదర్శనం అన్నారు.

# తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు బోనాలు ప్రతీక

### జగదాంబ మహంకాళి అమ్మవారికి తొలిబోనాన్ని, పట్టువస్త్రాలను సమర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

### వైభవంగా ప్రారంభమైన గోల్కొండ బోనాలు



**హైదరాబాద్ (మెహదీపట్నం), జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ బోనాలు సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశాడమాస బోనాల ఉత్సవాలు గోల్కొండ కోట నుంచి ప్రారంభంవుతుండడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనల ఉత్సవాలు గురువారం ప్రారంభం కావడంతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

లాల్ దర్వాజా ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన బంగారు బోనానికి మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి జోగిని నిషాక్రాంతికి ఎత్తారు.

లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బారీ తొట్టెలకు మంత్రులతో పాటు రాజ్యసభ సభ్యులు అనీల్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంత్‌రావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎంపీ మధు యాష్కిగౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...గోల్కొండ జగదాంభిక అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలని, కొన్ని వందల సంవత్సరాల నుండి జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గోల్కొండ జగదాంభిక మహంకాళి అమ్మవారు చాలా మహిమగల తల్లి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ.20 కోట్ల నిధులను ముందుగానే అందజేశారని తెలిపారు. జగదాంభిక అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత చరిత్ర ఉందన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపై ఉన్నాయని భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, భక్తులు పోలీసులకు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో సంప్రదారీతిలో గోల్కొండ జగదాంభిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ప్రభుత్వం ఈబోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అమ్మవారికి సమర్పించే బోనాలలో భక్తులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గోల్కొండ బోనాల ఉత్సవాలలో ఈటెల పాల్గొని బోనం సమర్పించారు అదేవిధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనం సమర్పించారు.

# హైదరాబాద్ అభివృద్ధిలో హెచ్‌సిటీ గేమ్‌ఛేంజర్

### నగరాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించాం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాభివృద్ధిలో హెచ్‌సిటి (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటీవ్, ట్రాన్స్‌ఫరమేటీవ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్ట్ గేమ్ చేంజర్ అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. దేశంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్‌గా నగరాన్ని అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇది దిక్సూచిగా మారుతుందన్నారు. 'హెచ్ సిటీ' ప్రాజెక్ట్‌లో భాగంగా రూ.45 కోట్లతో ఎన్ హెచ్ 65 నుంచి అమీన్‌పూర్ వరకు చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులకు గురువారం ఆయన చందానగర్‌లో శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బడ్జెట్‌లో రూ.10వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాం అని అన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు రూ.7032 కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే హెచ్‌సిటీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం అని మంత్రి వివరించారు. "ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, రహదారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడం, పర్యావరణ హితంగా నగరాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యాలు అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న జనాభాతో నగరంపై పడుతున్న ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందన్నారు. నగరవాసులకు సౌకర్యమంతమైన నాణ్యమైన జీవన శైలి అందుతుంది అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. "ఇప్పటికే నగరంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో వేయి ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించాం. వాటికి అదనంగా మరో 800 బస్సులను తీసుకురావాలని సిఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు కేంద్రం సైతం సహకరించేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియో గాన్ని పెంచేందుకు కీలక ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం అని ఆయన చెప్పారు. "హైదరాబాద్ అభివృద్ధిని ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా నలువైపులకు విస్తరిస్తాం. మాపై కొందరూ పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. మంచి చేయాలని సంకల్పిస్తే హెచ్‌సియు భూములు విషయంలో వారేం చేశారో మీరంతా గమనించారని అన్నారు. మా లక్ష్యం, ధ్యేయం ఒక్కటే అభివృద్ధి అని అన్నారు. మీకోసం పనిచేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సహకరించండి అని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు

# 42శాతం బిసి రిజర్వేషన్లతో 'స్థానిక'ఎన్నికలు నిర్వహించాలి

### బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిజెపి ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు తీర్పు ప్రకారం, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి నట్లుగా 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. బిసి రిజర్వేషన్లకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మద్దతు ప్రకటించారని, ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా స్పష్టం చేశారని అన్నారు. బిసి రిజర్వేషన్లను ఇవ్వాల్సిన అధికారం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్ల హామీని ప్రకటించిందని, మేనిఫెస్టోలో కూడా అదే హామీ ఇచ్చారని, ఇప్పుడు దానిప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నిలిపివేయడం వల్ల విద్యార్థులు కళాశాలల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు రూ. 6,000 నుంచి రూ.8,000 కోట్ల వరకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల చాలా కాలేజీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఫీజుల రీయింబర్స్‌మెంట్ పకడ్బందీగా అమలవ్వాలన్నారు.

# టీచర్లతో స్కూళ్ల తనిఖీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల తనిఖీకి ఉపాధ్యాయులను నియమించాలనే ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) సంఘం నేతలతో కలిసి పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్‌కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన క్యాదర్శి నవాత్ సురేష్‌తో కలిసి ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డైరక్టర్‌కి పలు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. టీచర్లతో స్కూళ్ల తనిఖీకి సంబంధించి ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధమైనవని.. పైగా టీచర్లను తీవ్రమైన ఒత్తిడికి, మానసిక సంఘర్షణకు గురి చేసేలా ఉన్నాయని.. కాబట్టి ఈ ఉత్తర్వులను పునసమీక్షించి రద్దు చేయాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

మోడల్ స్కూల్ సమస్యలతోపాటు.. కేజీబీవీల్లో ఏమైనా పొరపాట్లు జరిగితే టీచర్లను వెంటనే తొలగించ కుండా.. నోటీసు ఇచ్చి విచారణ జరిపేలా చూడాలని కోరారు. టీచర్లను తనిఖీలకు ఉపయోగించుకునే ఉత్తర్వుల మూలంగా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇటువంటి ఆదేశాలు అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయని.. విద్యా రంగంలో ప్రతికూల అభిప్రాయాన్ని సృష్టిస్తాయని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న జారీ చేసిన ఉత్తర్వులను పునఃపరిశీలించి, ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ( ప్రోత్సహించడానికి బలమైన పర్యవేక్షణ యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.





సమావేశంలో పాల్గొన్న అనిల్‌కుమార్, గౌతమ్‌రెడ్డి, కె.రాజభాను, నిఖిల్, రాజగోపాలరావు తదితర ప్రముఖులు

# ఫైర్ సర్వీసుల్లోకి త్వరలో మహిళలు

### ఫార్మా లైఫ్‌సైన్సెస్ పరిశ్రమల్లో వార్షిక అగ్నిభద్రతా తనిఖీలు తప్పనిసరి చేయాలి : అగ్నిమాపక సంస్థ సూచన

### ఫార్మా కెమికల్ రంగాల్లో పారిశ్రామిక భద్రతపై పిల్లర్స్ ఆఫ్ ప్రొటెక్షన్‌పై సమావేశం : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సిఐఐ

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 26, ప్రభాతవార్త :** వివిధరంగాల పారిశ్రామిక భద్రతపై అవగాహన పెంచడం కోసం కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సిఐఐ తెలంగాణ తన మొదటి సమావేశాన్ని పిల్లర్స్ ఆఫ్ ప్రొటెక్షన్-ఫోర్జింగ్ సఫర్ ఫ్యూచర్ ఫర్ ఫార్మా అండ్ కెమికల్ మాన్యుఫ్యాక్చరింగ్ పేరుతో నిర్వహించింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ జనరల్ తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్టుమెంట్ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ భద్రత అనేది ప్రణాళిక, నిర్మాణ సమయంలో అమలు, ఆపరేషన్ల నిర్వహణ ఈ మూడింటిలోనూ అంతర్భాగంగ భావించాలన్నారు.

భవన డిజైన్ లోపాలు, భద్రతా వ్యవస్థలు పనిచేయక పోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. ఇండస్ట్రీ అయినా, సామాన్యుడైనా భద్రతా నియమాలకు తు.చ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఫార్మా పరిశ్రమల్లో వార్షికంగా అగ్నిభద్రత తనిఖీలు తప్పనిసరి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇండస్ట్రీలు కూడా స్వచ్ఛందంగా అగ్నిభద్రతా తనిఖీలు జరిపించి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. గత దశాబ్దంలో ఫార్మపరిశ్రమల్లో 102 పెద్ద అగ్నిప్రమాదాలు సంభవించి వందకోట్లకుపైగా ఆస్తినష్టం, ఆరుగురు మృతిచెందారని తెలిపారు. డిపార్టుమెంటు 2024లో 4035 కోట్ల ఆస్తిని రక్షించినా 1223కోట్ల నష్టమూ జరిగిందన్నారు. రాష్ట్రంలో 147 ఫైర్‌స్టేషన్లు ఉండగా వాటిలో 38 హైదరాబాద్‌లో ఉన్నాయని చెప్పారు. త్వరలో మహిళలను ఫైర్‌సర్వీసుల్లో తీసుకోవాలని, డ్రోన్ల వినియోగాన్ని పరిశీలి స్తున్నామని నాగిరెడ్డి వెల్లడించారు. అగ్నిప్రమాద భద్రత వ్యక్తిగతం కాదు సంస్థ సంస్కృతిగా మారాలని నొక్కివక్కాణించారు.

ఇండస్ట్రీస్ కమిషనరేట్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి ఐఎఎస్ మాట్లాడుతూ భద్రత విషయంలో హెచ్ఏజెడ్ఏపి, ఫెయిల్యూర్ మోడ్ అనాలిసిస్ వంటి ఆధునిక పద్ధతులను అనుసరించాలని, కృత్రిమ మేథా, ఐఓటీ, డిజిటల్ ట్విన్ వంటి సాంకేతికను వినియోగించి ముందుగానే ప్రమాదాలు గుర్తించాలన్నారు.డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాలరావు భద్రత అనేది సంస్థల బలమైన మూలస్తంభమని, ఉత్పత్తి, నాణ్యత, వినియోగదారుల సంతృప్తికి సమాన ప్రాముఖ్యత ఉందన్నారు.

ఈ సందర్భంగా సమావేశ లక్ష్యాలను వివరించి ఈ కార్యక్రమం తెలంగాణ లైఫ్‌సైన్సెస్ రంగాన్ని రెండింతలు పెంచే లక్ష్యాన్ని, హైదరాబాద్‌ను ఆసియా ఫార్మాహబ్‌గా తీర్చిదిద్దే దృష్టితో ముందుకు తీసుకువెళ్తుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో డా. వినయ్‌కుమార్ గుప్తా, కె.రాజభాను, ఆర్పిపిఎస్,చక్రవర్తి, సిఐఐ తెలంగాణ వైస్‌ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ తర్వాత సిఎం కావడానికి ప్రజలకు దరఖాస్తు చేసుకొంటా!

### కాంగ్రెస్ రాష్ట్ర నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి సిఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి అభ్యర్థన దరఖాస్తును ప్రజల దగ్గర పెడతానని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ మూడేళ్లు రేవంత్‌రెడ్డే సిఎంగా ఉంటారని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయ త్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బిఆర్ఎస్‌లో ఉంటే ఏంటి? బయటకు వస్తే ఏంటని ఆయన ప్రశ్నించారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని, ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని జగ్గారెడ్డి చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదని జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా వారు పరస్పరం విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. రైతు భరోసా ఆలస్యం అయినా ఫరవాలేదు కానీ మొదలు పెట్టడం మాత్రం రైతులు సంతృప్తిచెందేలా తొందరగా ఒకే సారి డబ్బులు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. అందరికీ డబ్బులు ఒకేసారి వేయాలని రేవంత్ డిప్యూటీ సిఎం భట్టి ముందుచూపు ఆలోచన సక్సెస్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే, సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం సర్కారు రైతు భరోసా వేసిందన్నారు.





అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న సిపిఐ కార్యకర్తలు, చిత్రంలో ఇ.టి.నర్సింహ, వి.ఎస్.బోస్, ఎస్.ఛాయాదేవి తదితరులు

## మావోయిస్టు పార్టీ నిర్మూలన సాధ్యం కాదు

### ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

### సిపిఐ నేత ఇ.టి.నర్సింహ

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 26, ప్రభాతవార్త:** మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆనేకమంది సిపిఐ కార్యకర్తలు నల్ల దుస్తులు ధరి ంచి గురువారం ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో కార్యకర్తలు ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ లిబర్టీ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం అడవిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుతూ ఆదివాసీలకు కనీస మౌలిక సదుపాయాల కోసం పోరాటాలు నిర్వహిస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. నిరసన ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు స్టాలిన్, నాయకులు చందునాయక్, చంద్రమోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

### 2023 జూలై 1 నుంచే అమలు చేయాలి

### పెండింగ్ డిఎలను మంజూరు చేయాలి

### లక్ష మందితో 80 యేళ్ల ఆవిర్భావ సభ

### టిఎన్‌జిఒ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలని, జూలై 1, 2023 నుంచే అమలు చేయాలని టిఎన్‌జివో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. పెండింగ్‌లో ఉన్న డిఏలను మంజూరు చేయాలని.. బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించిందని సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ నేతృత్వంలో నాంపల్లిలోని కేంద్ర సంఘం భవనంలో జరిగింది. సమావేశానికి 33 జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కేంద్ర కార్యవర్గ సభ్యులతోపాటు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు. సమావేశంలో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో, క్యాబినెట్ సబ్ కమిటీతో, ఆఫీసర్స్ కమిటీలతో సుదీర్ఘంగా చర్చించామని.. ప్రధానంగా పంచాయితీ కార్య దర్శులను గ్రేడులుగా విభజించడం, సచివాలయంలో 12.5 శాతం కోట అమలు, పెండింగ్ బిల్లులకు సంబంధించిన మెడికల్ బిల్లుల మంజూరు, డిఏ ఉత్తర్వులు ఇవ్వడం, కొన్ని శాఖలకు అదునపు పోస్టులను మంజూరు చేయించడం వంటి 16 సమస్యలను పరిష్కరించినప్పటికి.. ప్రధానంగా కేంద్రం సంఘం ఇది వరకే ప్రభుత్వం ముందు ఉంచిన పెండింగ్ డిమాండ్లలో జులై 1, 2023 నుండి 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని.. అలాగే పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సిపిఎస్ రద్దు, గచ్చిబౌలి ఇండ్ల స్థలాలను బిటిఎన్‌జీవోస్ సొసైటీకి కేటాయించ దానికి అడ్డుగా ఉన్న ప్రభుత్వ మెమోను రద్దుచేసి.. వెంటనే బిటిఎన్‌జీవోస్ స్థలానికి కేటాయించాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. గచ్చిబౌలి టిఎన్‌జీవోస్ రెండో పేస్ భూమిని టిఎన్‌జీవో సొసైటీకు బదలాయిం చడం, హెల్త్ కార్డు విషయంలో స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలనే పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అలాగే త్వరలో లక్ష మంది ఉద్యోగులతో హైదరాబాద్లో టిఎన్‌జీవో 80 సంవత్సరాల ఆవిర్భావన సభను నిర్వహిస్తామని తెలిపారు. సంఘం ఎల్లప్పుడూ ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూనే.. పెండింగ్ సమస్యలు సాధన కోసం పోరాటాలకు వెనకడుగు వేయదని తెలియజేస్తూ .. త్వరలోనే ఉద్యోగుల అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గంలో 9 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్టు మారం జగదీశ్వర్ తెలిపారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. సిపిస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. వివిధ కారణాలతో ప్రభుత్వ శాఖల్లో సస్పెండ్ అయిన ఉద్యోగులను నిబంధనల మేరకు విధుల్లోకి తీసుకోవాలి. అన్ని శాఖల్లో పాత జిల్లాల ప్రతిపాదికన అదనపు పోస్టులను(క్యాడర్‌స్ట్రెంత్‌లు) మంజూరు చేయాలి.

# రాష్ట్ర వాటా యూరియా త్వరితగతిన తెప్పించాలి

రాబోయే నెలల్లో కొరత ఏర్పడే అవకాశం

## కేంద్రమంత్రికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణకు రావాల్సిన యూరియాను త్వరితగతిన తెప్పించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్రానికి లేఖ రాశారు. సకాలంలో రాకుంటే రాబోయే నెలల్లో ఎరువుల కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డికి వ్యవసాయ మంత్రి లేఖ రాశారు. ప్రస్తుత యూరియా లభ్యత, కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన యూరియా వివరాలను లేఖలో వివరించారు. నెలవారి కేటాయించిన ఎరువుల కంటే కేంద్రం తక్కువగా పంపిణీ చేసిందని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే నెలల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక నెలకు ముందుగానే సరిపడా యూరియా నిల్వలను రాష్ట్రంలో అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా, ఈ విషయంలో కేంద్రం నుండి సహకారం లభించడం లేదని చెప్పారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే చాలా సందర్భాలలో లేఖల ద్వారా కేంద్ర రసాయన మరియు ఫెర్టిలైజర్ మంత్రి జె.పి.నడ్డా దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జూన్ నెలకు సంబంధించి కూడా రాష్ట్రానికి 1.71 లక్షల టన్నుల యూరియాను కేటాయించగా, కేవలం 67 వేల టన్నులు మాత్రమే పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్, మే నెలలకు సంబంధించి కూడా కేటాయించిన దాని కంటే 1.21 లక్షల టన్నుల యూరియాను కేంద్రం తక్కువగా సరఫరా చేసిందన్నారు. మొత్తంగా 3 నెలలకు గాను 2.25 లక్షల మెట్రిక్ కేంద్రం నుండి రావాల్సి ఉందని వెల్లడించారు. తెలంగాణ రైతుల అవసరాల కోసం కేంద్రం నుండి రాష్ట్రానికి కేటాయించిన విధంగా యూరియాను తెప్పించడంలో రాష్ట్రం నుండి కేంద్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి కూడా,చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి లేఖ ద్వారా కోరారు.

# డెంటిస్టులకు టిఎంసి షాక్!

హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, ప్లాస్టిక్ సర్జరీ చేయరాదు

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ మెడికల్ కౌన్సిల్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డెంటిస్టులకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టిఎంసి) షాక్ ఇచ్చింది. ఇకపై హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్, ప్లాస్టిక్ సర్జరీ వంటి కాస్మెటిక్ ప్రొసీజర్‌లు నిర్వహించడానికి డెంటిస్టులకు అనుమతి లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి) మార్గదర్శకాల ఆధారంగా టిఎంసి గురువారం ఒక ప్రకటన జారీ చేసింది. ఇకపై డెంటిస్టులు హెయిర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్లాస్టిక్ సర్జరీ వంటి కాస్మెటిక్ ప్రొసీజర్‌లు నిర్వహించడానికి అనుమతి లేదని తెలిపింది. డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) నిబంధనల ప్రకారం బిడిఎస్, ఎండిఎస్ డిగ్రీ కలిగిన డెంటిస్టులు కేవలం ఓరల్, మాక్సిలోఫేషియల్ సర్జరీలకు మాత్రమే అర్హులని పేర్కొంది. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే డెంటిస్టుల లైసెన్స్ రద్దు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులో హెచ్చరించింది. ఇటీవల కొందరు డెంటిస్టులు అర్హత లేకుండా ఈ ప్రొసీజర్‌లు చేస్తున్నట్లుగా భారీగా ఫిర్యాదులు రావడంతో, రోగుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్టు టిఎంసి ప్రకటించింది. ప్రజలు ఇటువంటి చికిత్సల కోసం ఎంబిబిఎస్, ఎంఎస్, ఎండి స్పెషలైజేషన్ కలిగిన వైద్యులను సంప్రదించాలని మెడికల్ కౌన్సిల్ సూచించింది.

# వైద్యఆరోగ్య శాఖలో 52 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 26:** నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు గురువారం ప్రకటించింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే వైద్య ఆరోగ్య శాఖ లో 8వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ వివరించింది. నర్సింగ్ ఆఫీసర్లు(3212), ల్యాబ్ టెక్నీషియన్(1284), ఫార్మాసిస్ట్(732), మల్టీపర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ (1950)వంటి మరో 6వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. త్వరలోనే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపింది.

# ప్రకృతి జీవనశైలితో 103వ యేట ప్రవేశించిన ఓహాయో వృద్ధుడు!

**టోక్యో, జూన్ 26:** ఒహాయోకు చెందిన మైక్ ఫ్రీమాంట్ వయసు 103 సంవత్సరాలు. ఈ వయసులో చాలామంది కనీసం నడవడానికి కూడా ఇబ్బంది పడుతుంటే, మైక్ మాత్రం ఇప్పటికీ చురుగ్గా మెట్లు ఎక్కుతున్నారు, పడవ నడుపుతున్నారు. 98 యేళ్ల వయసు వచ్చే వరకూ రోజుకు 10 మైళ్లు పరుగెత్తే వారంటే ఆ యన ఫిట్‌నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసు కోవచ్చు. క్రమ శిక్షణ, సరళత, ప్రకృతితో మమేకమైన జీవనశైలే తన ఆరోగ్య రహస్యమని ఆయన



చెబుతున్నారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, మైక్ ఫ్రీమాంట్‌కు 69 ఏళ్ల వయసులో క్యాన్సర్ సోకింది. అప్పుడు వైద్యులు శస్త్రచికిత్స చేయించుకోకపోతే కేవలం మూడు నెలలు మాత్రమే బతుకుతారని చెప్పారట. అయితే, విధికి తలొగ్గకుండా ఆయన తన ఆరోగ్యంపై పూర్తి నియంత్రణ తీసుకున్నారు. ది క్యాన్సర్ ప్రివెన్షన్ డైట్ పుస్తకం స్ఫూర్తితో మొక్కల ఆధారిత మాక్రోబయోటిక్ ఆహారాన్ని తీసుకోవడం ప్రారంభించారు. కాలక్రమేణా, ఆయన శరీరం నుంచి క్యాన్సర్ మాయమవ్వడమే కాకుండా, కీళ్ల నొప్పులు కూడా తగ్గుముఖం పట్టాయ న్నారు. 1994 నుంచి మైక్ ఫ్రీమాంట్ స్వచ్ఛమైన, మొక్కల ఆధారిత ఆహా రాన్నే తీసుకుంటున్నారు. ఇది ఖరీదైన పొడులు, సంక్లిష్టమైన వంటకాలతో కూడిన ఆధునిక డైట్ కాదు.

ముడి బియ్యం (బ్రౌన్ రైస్), కేల్, క్యారెట్లు, క్యాబేజీ వంటి ఆవిరిలో ఉడికించిన కూరగాయలు, మినరల్స్ కోసం సముద్రపు నాచు, ముఖ్యంగా ప్రతిరోజూ అర కప్పు బీన్స్ తీసుకుంటారు. చిక్కుళ్లు, బీన్స్ వంటి వాటిలో ఫైబర్, ప్రొటీన్, ఫైటోకెమికల్స్ పుష్కలంగా ఉంటాయి. మైక్ ఫ్రీమాంట్ ప్రాసెస్ చేసిన చక్కెర, మాంసం, పాల ఉత్ప త్తులు, ప్యాకేజ్డ్ ఆహారాలకు దూరంగా ఉంటారు. ఆహారాన్ని దాని సహజ రూపంలో, అంటే ఉడకబెట్టి, ఆవిరిలో ఉడికించి లేదా పులియబెట్టి తీసు కోవడానికే ఇష్టపడతారు. నూనెలు, డీప్ ఫ్రైయింగ్ వంటివి ఆయన దరి చేరవు. మైక్ ఫ్రీమాంట్ కేవలం 103 ఏళ్లు బతికి ఉండటమే విశేషం కాదు, ఆయన జీవించే విధానం ఆశ్చర్యపరుస్తుంది. 98 ఏళ్ల వయసు వరకు, వారా నికి మూడు రోజులు, రోజుకు 10 మైళ్లు పరుగెత్తేవారు. అంతేకాకుండా, రోజుకు 48 సార్లు మెట్లు ఎక్కేవారు. ఇప్పటికీ పుల్‌అప్స్ చేస్తారు, తేలికగా పడవ నడుపుతారు. ఆయనకు వ్యాయామం అంటే ఒక పనిలా కాకుండా, శ్వాస తీసుకోవడం లాంటిది. క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం వల్ల వృద్ధాప్య ప్రక్రియ మందగిస్తుందని, కీళ్లు, మెదడు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని సీడీసీ చెబుతోంది.

# డ్రగ్స్ తీసుకున్న నటులను ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలి

## ఎఫ్‌డిసి ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు

## యువత డ్రగ్స్‌కు అలవాటైతే దేశ భవిష్యత్తు అంధకారమే: విజయ్ దేవరకొండ

## ప్రతి ఒక్కరూ సైనికుడిలా మారి డ్రగ్స్‌ను నిర్మూలించాలి: రామ్‌చరణ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** తెలంగాణను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, ఈ విషయంలో సినీ పరిశ్రమ కూడా కీలక పాత్ర పోషిస్తుందని ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం శిల్పకళా వేదికలో టిజిన్యాబ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు నటులు విజయ్ దేవరకొండ, రామ్ చరణ్ పాల్గొని డ్రగ్స్‌పై తమ గళం విప్పారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, యువతకు దిశానిర్దేశం చేశారు. దిల్ రాజు మాట్లాడుతూ, మలయాళ చిత్ర పరిశ్రమలో డ్రగ్స్ తీసుకున్న వారిని బహిష్కరించే నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. "అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసు కున్నట్లు తేలితే, వారిని పరిశ్రమ నుంచి బహి ష్కరిస్తారు. తెలంగాణ ఎఫ్‌డీసీ తరపున తెలుగు చిత్ర పరిశ్రమ తరపున నేను కోరేది ఒక్కటే. మన దగ్గర కూడా అలాంటి సంఘటనలు జరిగితే సంబంధిత వ్యక్తులను ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి బలమైన సందేశం వెళుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని చిత్ర పరిశ్రమ పెద్దలతో చర్చించి, తెలుగు సినిమాల్లో కూడా ఈ నిబంధన పాటించేలా చర్యలు తీసుకుంటామని, ఇది మనందరి కర్తవ్యమని దిల్ రాజు పేర్కొన్నారు. డ్రగ్స్ లేని రాష్ట్రంగా తెలంగాణను మార్చేందుకు అంతా ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, తాను సాధారణంగా బయటి ప్రపంచానికి దూరంగా ఉంటానని, అయితే యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ ప్రాముఖ్యతను పోలీస్ అధికారులు వివరించిన తర్వాత దీనిపై మాట్లాడటం బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. "ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. ఆ దేశ యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే సరిపోతుంది. కొన్ని దేశాలు మన యువతకు మత్తు పదార్థాలు అలవాటు చేసి, దేశ భవిష్యత్తును దెబ్బతీయాలని చూస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ జీవితాలను నాశనం చేస్తాయని, ఒక్కసారి వాటికి బానిసైతే కోలుకోవడం చాలా కష్టమని హెచ్చరించారు. స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలని, అందరూ ఆరోగ్యంగా ఉంటూ, వ్యాయామం చేస్తూ, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చే పనులు చేయాలని సూచించారు. విజయం, డబ్బు, గౌరవం లేని పనులు చేయడం అనవసరమని ఆయన అన్నారు. అనంతరం నటుడు రామ్ చరణ్ మాట్లాడుతూ, తన చిన్నతనంలో పాఠశాల తరపున ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు వెళ్లేవాడినని గుర్తు చేసుకున్నారు. "ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. గతంలో కొన్ని పాఠశాలల బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి చాలా బాధపడ్డాను. అప్పుడు నేను తండ్రిని కాదు, కానీ ఇప్పుడు నేనొక తండ్రిని" అని ఆయన అన్నారు. ఒక మంచి సినిమా చేసినప్పుడు, పరీక్షల్లో మంచి మార్కులు వచ్చినప్పుడు, స్నేహితులతో ఆడుకున్నప్పుడు కలిగే ఆనందం గొప్పదని, రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ కుటుంబంతో సంతోషంగా ఉండాలని యువతకు సూచించారు. 'మన కుటుంబంతో మొదలుపెట్టి, పాఠశాల, సమాజాన్ని బాగు చేసుకుందాం. ఈ విషయంలో పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయం. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారి డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం' అని రామ్ చరణ్ పిలుపునిచ్చారు.




# ఖజనాకు రూ.33,600 కోట్ల సమీకరణ

**పన్నురహిత ఆదాయంపై దృష్టి**

**కేంద్ర గ్రాంటులపై ఆశలు**

**ఆస్తుల ద్వారా సేకరించే ఆలోచన**

**ఆర్థిక ఒత్తిడిని అధిగమించే దిశగా సర్కార్**

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు అవసరమైన వ్యయాన్ని సేకరించేందుకు కసరత్తు చేస్తోంది. రైతు భరోసాతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి రాష్ట్రం సిద్ధమవుతోంది.

ఇందుకు పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడిని అధికమించేందుకు ప్రత్యమ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.33,600 కోట్ల పన్నుయేతర ఆదాయాన్ని పెంచాలని నిర్ణయించింది. ఇదే సమయంలో మరిన్ని కేంద్ర గ్రాంట్లను తెచ్చేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. అన్ని విభాగాలకు బడ్జెట్ కేటాయింపులను సమానంగా పాటించాలని స్పష్టం చేసినప్పటికీ, లోటు దృష్ట్యా ఆదాయాన్ని ఆర్జించే విభాగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అంతర్గతంగా ఆర్థిక శాఖ సూచనలు చేసినట్లు సమాచారం. హేతుబద్ధీకరణ ప్రయత్నాలు కొనసాగు తున్నప్పటికీ, సమగ్ర సంస్కరణలు లేకపోవడం వల్ల రాష్ట్ర ఆదాయ లక్ష్యాలను పూర్తిగా చేరుకునే సామర్థ్యం పరిమితమైంది.

పన్నుయేతర ఆదాయాన్ని పెంచడం మరియు ఆర్థిక స్థితిస్థాపకతను మెరుగుపరచడం లక్ష్యంగా కార్యాచరణ వ్యూహాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

కాగా ఆర్థిక శాఖ వివరాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన పన్ను ఆదాయంలో గత నెల ప్రారంభం నాటికి కేవలం 6.23 శాతం మేర రూ.10,916.68 కోట్లు వసూలు చేసింది.

ఇది ఏప్రిల్ 2024లో సమీకరించిన రూ.11,464.17 కోట్ల కంటే దాదాపు రూ.548 కోట్లు తక్కువ. పన్నుయేతర ఆదాయ గణాంకాలు ఇంకా తక్కువగా ఉన్నాయి, గత సంవత్సరం ఇదే కాలంలో రూ.353.71 కోట్లు వసూలు చేయగా, ఏప్రిల్ చివరి నాటికి రూ.253.60 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. అయితే, కేంద్రం నుండి గ్రాంట్స్ ఇన్‌ఎయిడ్ స్వల్ప మెరుగుదలను చూపించింది, గత ఏడాది సున్నా పంపిణీతో పోలిస్తే ఈ ఏప్రిల్‌లో రూ.68.85 కోట్లు విడుదలయ్యాయి.

వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులు, భూమిని నిర్మాణాత్మక లీజుకు ఇవ్వడం, వేలం వేయడం వంటి వాటిపై కేంద్రీకరించింది. అలాగే గనులు మరియు ఖనిజాల నుండి, ముఖ్యంగా ఇసుక మైనింగ్ నుండి పన్నుయేతర ఆదాయాన్ని పెంచడానికి అధికారులు కొత్త ఖనిజ విధానాన్ని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

# కంచ గచ్చిబౌలి భూములపై సెబీ ఛైర్మన్‌కు హరీశ్‌రావు ఫిర్యాదు

## నిబంధలన ఉల్లంఘనపై పూర్తిస్థాయి విచారణకు డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** కంచ గచ్చిబౌలి భూములను తాకట్టు పెట్టి రుణాలు సమీకరించడం ఆర్థిక నియంత్రణ సంస్థ సెబీ నిబంధనలకు విరుద్ధమంటూ సెబీ ఛైర్మన్‌కు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పూర్తి వివరాలు, ఆధారాలతో సెబీకి గురువారం హరీష్‌రావు లేఖ రాశారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల అప్పులు టీజీఐఐసీ ద్వారా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక అవకతవకలకు పాల్పడిందని లేఖలో హరీష్‌రావు ఆరోపించారు. సుప్రీంకోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ ఇప్పటికే ఈ ప్రాంతాన్ని అటవీ భూమిగా గుర్తించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసిన అధికారులను జైలుకు పంపుతామని సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో హరీష్‌రావు ప్రస్తావించారు. ఈ వాస్తవాలను దాచిపెట్టి, భూమిని తాకట్టు పెట్టి రుణాలు సమీకరించడం సెబీ నిబంధనలకు విరుద్ధమని హరీష్‌రావు తెలిపారు. టీజీఐఐసీ వార్షిక ఆదాయం రూ.150 కోట్లు కన్నా తక్కువే అయినా వేల కోట్ల అప్పులు తీసుకోవడం ఆర్థిక అవకతవకలకు పాల్పడటంలో భాగమేనని హరీష్‌రావు అన్నారు. ప్రైవేట్ కంపెనీని పబ్లిక్ కంపెనీగా మార్చడంలో పారదర్శకత లేదు, సెబీ నియమ నిబంధనలు పాటించారన్న విషయంలోనూ స్పష్టత లేదని చెప్పారు. రుణ సేకరణ కోసం మధ్యవర్తులకు రూ.169.83 కోట్లు బ్రోకరేజ్ చెల్లించిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ అటవీ సంపదను తాకట్టు పెట్టి, అడ్డదారుల్లో రుణాలు సేకరించిన వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, ఆర్థిక అవకతవకలను బయటపెట్టాలని హరీష్‌రావు సెబీకి విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సెబీ నిబంధనలను ఉల్లంఘించిందంటూ హరీష్‌రావు లేఖలో పేర్కొన్నారు. అటవీ భూములను తాకట్టు పెట్టడం,అక్రమంగా రుణాలు పొందడం, పారదర్శకత లేని మార్పులు తదితర అన్ని అంశాలపై సమగ్ర దర్యాప్తుతో ప్రజలకు నిజాలు తెలియజేయాలని కోరారు.

# రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే డేంజర్‌లో జూరాల ప్రాజెక్ట్! : కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టులోని తొమ్మిదో నెంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి.. కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు.

ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని హితవు పలికారు.

ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని.. పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు.

వట్టెం పంప్‌హౌస్ మునిగిపోయిందని.. సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. తాజాగా జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండడం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్‌ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని, జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సర్కార్‌కు సూచించారు.

# చీఫ్ ఇంజినీర్ రామకృష్ణపై దర్యాప్తునకు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** పంచాయతీరాజ్ క్వాలిటీ విభాగంలో చీఫ్ ఇంజినీరింగ్‌గా కొనసాగుతున్న వై రామకృష్ణపై వచ్చిన ఫిర్యాదును దృష్టిలో ఉంచుకుని, ఆయనపై ప్రాథమిక దర్యాప్తు జరిపి వారం రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక ఆధారంగా సంబంధిత ఇంజినీర్‌పై చర్యలు తీసు కుంటామన్నారు. అలాగే, ఆరోపణలు ఎదుర్కొంటున్న రామకృష్ణ స్థానంలో తాత్కాలికంగా మరొక ఇంజనీర్‌ను నియమించాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొన్నారు.

# మానవత్వం మంటగలిసిన వేళ..

## చెత్తకుప్ప వద్ద బామ్మను వదిలేసిన కుటుంబసభ్యులు!

**ముంబయి, జూన్ 26:** ముంబైలోని ఆరే కాలనీలో సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే దారుణ ఘటన ఒకటి వెలుగుచూసింది. కన్నపేగు బంధాన్ని మరిచి, మానవత్వాన్ని మంటగలిపి, అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధురాలిని ఆమె కుటుంబ సభ్యులే నిర్దాక్షిణ్యంగా చెత్తకుప్పలో పడేశారు. ఈ అమానుష ఘటనకు సంబంధించి పోలీసులు వృద్ధురాలి మనవడు సహా ముగ్గురు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యశోద గైక్వాడ్ (60) అనే వృద్ధురాలు చర్మ క్యాన్సర్‌తో పాటు కొన్ని మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. గత శనివారం ఉదయం ఆరే కాలనీలోని దర్గా రోడ్డులో ఉన్న చెత్తకుప్పలో ఆమె అత్యంత దీనస్థితిలో, గాయాలతో బలహీనంగా పడి ఉండటాన్ని కొందరు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారొచ్చి ఆమెను జోగేశ్వరి ట్రామా కేర్ ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం కూపర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసుల విచారణలో తన మనవడు సాగర్ షెవాలే తనను ఇక్కడ వదిలేసి వెళ్లినట్టు యశోద తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం రాత్రి యశోద గైక్వాడ్ తీవ్ర ఆవేశానికి లోనై, తనను తాను గాయపరుచు కోవడానికి ప్రయత్నించడమే కాకుండా, మనవడు సాగర్ షెవాలేపై కూడా దాడికి యత్నించింది. దీంతో సాగర్, అతని మామ బాబాసాహెబ్ గైక్వాడ్ కలిసి ఆమెను ఆసుపత్రిలో చేర్పించడానికి ప్రయత్నించారు. ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగొచ్చిన తర్వాత సాగర్ షెవాలే, బాబాసాహెబ్ గైక్వాడ్ కలిసి సంజయ్ కుడ్షిమ్ అనే ఆటో రిక్షా



డ్రైవర్ సహాయంతో తెల్లవారుజామున సుమారు 3:30 గంటలకు యశోద గైక్వాడ్‌ను చెత్తకుప్ప వద్దకు తీసుకెళ్లి అక్కడ వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఆ తర్వాత విచారణలో సాగర్ అంగీకరించాడు. ప్రస్తుతం యశోద గైక్వాడ్ కూపర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు అల్సరేటివ్ స్కిన్‌గ్రోత్ (పుండుతో కూడిన చర్మపు పెరుగుదల) ఉందని, అది బహుశా బేసల్ సెల్ కార్సినోమా (ఒక రకమైన చర్మ క్యాన్సర్) అయి ఉండవచ్చని, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కూపర్ ఆసుపత్రి డీన్ డాక్టర్ సుధీర్ మేధేకర్ తెలిపారు.

# ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ బిఎల్‌ఒలకు 2 రోజుల శిక్షణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్26:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు),బిఎల్‌ఓ సూపర్వైజర్లు ఢిల్లీలో ఎన్నికల సంఘం రెండురోజుల శిక్షణా కార్యక్రమం గురువారం భారత ప్రజాస్వామ్య,ఎన్నికల నిర్వహణ అంతర్జాతీయ సంస్థ (ఐఐఐడిఈఎం) ప్రారంభమైంది.ప్రధాన ఎన్నికల కమిషనర్ గ్యానేశ్ కుమార్ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఒక్కో ఓటు విలువను కాపాడాలంటే శిక్షణ పొందిన ఎన్నికల సిబ్బంది పాత్ర అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు వారి పాత్ర అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం, ఎన్నికల విభాగం సామర్థ్యాన్ని బలపరిచే, భద్రతాయుత ఎన్నికల నిర్వహణకు అవసరమైన నైపుణ్యాలపై దృష్టి పెట్టే ప్రాధాన్యత కలిగిన చర్యగా చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని బిఎల్‌ఓలు, సూపర్వైజర్లతో ప్రత్యక్షంగా మాట్లాడారు.నిర్వాహక వ్యవస్థలో నెమ్మదిగా ప్రభావవంతంగా మార్పు తీసుకురావాలంటే, గ్రామ స్థాయి అధికారుల శ్రమే పునాదిగా ఉండాలి అని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మిక్కిలినేని మను చౌదరి (కలెక్టర్ మెడ్చల్ మల్కాజిగిరి), అనుదీప్ దురిశెట్టి(కలెక్టర్ హైదరాబాద్)లతో పాటు 56 మంది బిఎల్‌ఓలు, సూపర్వైజర్లు 63 మంది పాల్గొన్నారు.

# తేజేశ్వర్ హత్య కేసులో తిరుమలరావు, ఐశ్వర్యలే ప్రధాన సూత్రధారులు

## వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల, జూన్ 26, ప్రభాతవార్త:** సర్వేయర్ తేజేశ్వర్‌ను హత్య చేసిన నిందితులు గద్వాల జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ప్రధానంగా తిరుమల రావు, ఐశ్వర్యలే సూత్రధారులని పోలీసులు నిర్ధారించారు. మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. హత్యకు ఉపయోగించిన వేట కొడవళ్లు, కార్లతోపాటు రూ.లక్షా 20వేల నగదును, 10సెల్ ఫోన్లను, జీపీఎస్ పరికరాన్నీ స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్యలో ప్రధానపాత్ర వహించిన నగేష్‌కు జీవిత కాల సుపారీని ఆఫర్ చేసినట్లు పోలీసులు తెలిపారు. గద్వాల పట్టణం, గంటవీధికి చెందిన తేజేశ్వర్ కర్నూలుకు చెందిన ఐశ్వర్యలకు గత మే నెల 18న వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత నెల జూన్ 17న ఐశ్వర్య, ప్రియుడు తిరుమలరావు, సుపారీ గ్యాంగ్ కలిసి తేజేశ్వర్‌ను హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యలో జరిగిన సంచలన విషయాలపై గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు గురువారం వెల్లడించారు. తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు పక్కాగా ప్లాన్ చేసారని తెలిపారు. తేజేశ్వర్ సర్వేయర్ గా విధులు నిర్వహించడంతో అతనిని సుపారీ గ్యాంగ్ ఒక స్నేహితుడిగా తేజేశ్వర్‌ను మచ్చిక చేసుకుని, నమ్మించి తీసుకెళ్లి హత్య చేసినట్లు తెలిపారు. తమ అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య, ఉంచుకున్న ప్రియుడు కలిసి భర్తను సుపారీ గ్యాంగ్‌తో మర్డర్ చేయించినట్లు పోలీసులు నిర్ధారించారు. తేజేశ్వర్ తమ్ముడు తేజవర్ధన్ ఈనెల 18న గద్వాల్ పట్టణ పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేశారని, 17న ఉదయం తన తమ్ముడు గంట తేజేశ్వర్ (32) రోజు మాదిరిగా డ్యూటీకి వెళ్తున్నాను అని చెప్పిఇంటి నుండి బయలుదేరి సాయంత్రం అయిన ఇంటికి రాకపోవడంతో గద్వాలటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఫిర్యాదుపై కేసు నమోదు చసి ఎస్సై కళ్యాణ్ కుమార్ సిసి కామెరాల ఆధారంగా తెలిసిన వ్యక్తులు సర్వేయర్ తేజేశ్వర్ ను ఒక కారులో తీసుకెళ్ళినట్లు గుర్తించి జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకరాగా ఈ కేసును వెంటనే చేదించాలని డి.ఎస్పీ వై.మొగిలయ్య తదితర పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా తిరుమలరావ్ అప్పటికే పెళ్లి చేసుకుని కెనరా బ్యాంక్‌కు అనుబంధంగా పనిచేసే కన్ఫిన్ హోమ్ లోన్ లిమిటెడ్ బ్యాంక్ మేనేజర్‌గా ఉంటూ తన ఆఫీస్ లో పనిచేసే స్వీపర్ సుజాత, ఆమె కూతురు ఐశ్వర్యతో అక్రమ సంబంధాన్ని కొనసాగించాడు. వీరి అక్రమ సంబంధం కొనసాగించడానికి అడ్డుగా ఉన్నాడని తేజేశ్వర్‌ను హత్య చేయించాలని ప్రణాళిక వేసుకున్నారు. సుపారీ గ్యాంగ్ తేజేశ్వర్‌ను మచ్చిక చేసుకుని పొలాలు ఉన్నాయి మీరు సర్వే చేయాలని, కారులో ఎక్కించుకుని ఇటిక్యాల మండల పరిధిలో గల భూములను చూయించి మభ్య పెట్టారు. తిరుగు ప్రయాణంలో తేజేశ్వర్‌ను ఎర్రవల్లి, గద్వాల మద్యలో పూడూరు శివారు కృష్ణ స్వామి టెంపుల్ సమీపంలో హత్య చేసారని, శవాన్ని వెంటపెట్టుకుని పుల్లూరు టోల్ ప్లాజా పంచ లింగాల సమీపంలో తిరుమలరావుకు కలిసి తేజేశ్వర్ శవాన్ని చూపించి తిరుమల రావు ఆదే శాల మేరకు గ్యాంగ్ కర్నూల్ జిల్లా పాణ్యం సమీ పంలో పడేశారని తెలిపారు. డీఎస్పీ మొగిలయ్య పర్యవేక్షణలో నిందితులను గుర్తించి గురువారం పుల్లూరు చెక్ దగ్గర నిఘా ఉంచి వాహన తని ఖీలు నిర్వహిస్తుండగా కారులో హైదరాబాద్‌కు పారిపోతుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు.

# ఆదిలాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో ఎసిబి నిఘా

## లంచం తీసుకుంటూ పట్టుబడిన ఇద్దరు ఉద్యోగులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 26:** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. తాజాగా, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం కలకలం రేపింది. కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లుల మంజూరు కోసం వారు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలున్నాయి.

ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అకౌంట్స్ అధికారిగా పనిచేస్తున్న బట్టల రాజ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొండ్ర రవి కుమార్ ఒక కాంట్రాక్టర్ నుంచి రూ.15,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు గురువారం పట్టుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా సదరు కాంట్రాక్టర్ పూర్తి చేసిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, హైమాస్ట్ లైటింగ్ పనులకు సంబంధించి సుమారు రూ.60,00,000 మొత్తం పెండింగ్‌లో ఉంది.

ఈ మొత్తంలో భాగంగా రూ.3,80,000 విలువైన చెక్కును (పాక్షిక చెల్లింపు) మంజూరు చేసి, సంతకం చేసిన కాపీని అందజేసేందుకు గాను ఈ ఇద్దరు ఉద్యోగులు లంచం డిమాండ్ చేశారు. బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో, వారు పక్కా ప్రణాళికతో వల పన్నారు. గురువారం కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటున్న సమయంలో రాజ్ కుమార్, రవి కుమార్‌లను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# జులై 25న 'మహావతార్ నరసింహా'

భారతీయ సినిమా రంగాన్ని పాన్ ఇండియా స్థాయిలో అదరగొడుతున్న హోంబలే ఫిల్మ్స్, భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించే ఈ సంస్థ, ఇప్పుడు క్లీమ్ ప్రొడక్షన్స్‌తో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ అనే గొప్ప ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. ఇది భారతీయ పురాణాలను ఆధారంగా చేసుకుని లార్డ్ విష్ణు దశావతారాలను కట్టింగ్ ఎడ్జ్ యానిమేషన్, గొప్ప స్టోరీ టెల్లింగ్, సినిమాటిక్ స్కేల్‌లో రీఇమాజిన్ చేయనుంది. మహావతార్ యూనివర్స్ 12 సంవత్సరాల ప్లానింగ్‌తో ప్రారంభమవుతుంది. ఈ పయనం మొదటి అడుగు మహావతార్ నరసింహా రూపం



లో, జూలై 25, 2025న 3డి ఫార్మాట్ లో, భారతదేశంలోని ఐదు ప్రధాన భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కుమార్, నిర్మాతలు శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ వైరల్‌గా మారి మేకర్స్ విజన్‌పై అంచనాలను పెంచింది. ఈ యూనివర్స్ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లోనరసింహా, 2027 లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులా నంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. తాజాగా 'మహావతార్ నరసింహా' నుంచి ఫస్ట్ సింగిల్ 'రోర్ అఫ్ నరసింహా' ను విడుదల చేశారు. స్టార్ కంపోజర్ సామ్ సి.ఎస్ ఈ పాటను డివైన్ వైబ్స్‌తో పవర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు. సామ్ సి.ఎస్, రాకేందు మోళి పవర్‌ఫుల్ సాహిత్యాన్ని అందించడమే కాక, అంతే ఎనర్జిటిక్‌గా కూడా పాడారు. ఈ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫామ్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ, "భారతీయ వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నంలో, మా క్లీమ్ ప్రొడక్షన్స్, హోంబలే ఫిల్మ్స్ కలిసి పని చేయడం గర్వంగా ఉంది. ఇది కేవలం సినిమా కాదు, ఒక ఆధ్యాత్మిక అనుభూతి అన్నారు. నిర్మాత శిల్పా ధవాన్ మాట్లడుతూ, ఇప్పుడు మన కథలు తెరపై అలరించబోతున్నాయి.

# నా రీఎంట్రీకి సరైన మూవీ 'తమ్ముడు' : నటి లయ

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు నటి లయ. తమ్ముడు సినిమా జూలై 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు ఝాన్సీ కిరణ్మయి క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు నటి లయ.



నేను 2023 ఫిబ్రవరి లో ఇండియాకు వచ్చాను. ఇక్కడ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూస్ ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూస్ చూసి జూన్‌లో తమ్ముడు మూవీ టీమ్ నుంచి కాల్ వచ్చింది. నేను తీసుకున్న కొన్ని ఫొటోస్ పంపిస్తే, వాటిలో ఈ క్యారెక్టర్‌కు సెట్ అయ్యేలా కనిపించలేదు. దాంతో మళ్లీ ఫొటోషూట్ చేసి పంపమన్నారు. ఆ ఫొటోస్ చూసి నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. అప్పటికి లైన్‌గా తమ్ముడు కథ తెలుసు. నా రీ ఎంట్రీకి ఇది సరైన సినిమా అనిపించింది. క్యారెక్టర్ కోసం కొంచెం లావు కావాలని చెప్పారు. స్వీట్స్ తిని బరువు పెరిగాను. ఈ మూవీ కోసం కొన్ని నెలల పాటు ఇక్కడే ఉన్నాను. తమ్ముడు మూవీలో ఝాన్సీ కిరణ్మయి అనే క్యారెక్టర్‌లో నటించాను. తనొక ఆఫీసర్. స్ట్రిక్ట్‌గా ఉంటుంది. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్‌గా నా బాధ్యతలు నిర్వర్తిస్తుంటాను. హీరో నితిన్‌కు సోదరి పాత్ర నాది. ఈ చిత్రం కోసం అడవిలో షూటింగ్ చేశాం. రోజూ యూనిట్‌లో ఎవరో ఒకరికి గాయాలు అయ్యేవి. షూటింగ్ పిక్నిక్ లా చేశామని చెబుతుంటారు. కానీ మేము పిక్నిక్ లా చేయలేదు. కష్టపడాల్సి వచ్చింది. మూవీ బాగా వస్తుందనే సంతోషంలో అంతా యూనిటీగా పనిచేశాం. ఈ సినిమా షూటింగ్ కాదని ఎవరూ ఎక్కడికీ వెళ్లలేదు. చాలా డెడికేటెడ్‌గా వర్క్ చేశాం. నితిన్‌తో వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. తను స్టార్ హీరో అయినా చిన్న పిల్లాడిలా మా అందరితో కలిసిపోయారు. పర్ఫార్మెన్స్ పరంగా చూస్తే ఈ సినిమాలో నితిన్ చాలా మెచ్యూర్డ్‌గా కనిపిస్తాడు. చాలా కష్టమైన సీన్స్ కూడా ఈజీగా చేశాడు. సీన్స్ కోసం చేసిన ప్రిపరేషన్ వల్లే అంత సులువుగా నటించగలిగారు. తమ్ముడు అనే టైటిల్ ఈ సినిమాకు యాప్ట్. మీరు సినిమా చూశాక చెబుతారు. పవన్ కల్యాణ్ తమ్ముడు మూవీకి ఈ చిత్రానికి పోలిక లేదు.

# జులై 25న 'ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్'



మార్వెల్ అభిమానులకు పండగే! ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్ సినిమా జూలై 25, 2025న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ ఇప్పుడు విడుదలైంది, ఇది మార్వెల్ మొదటి సూపర్ హీరో కుటుంబానికి, గ్రహాలను మింగేసే గెలాక్టస్‌కి మధ్య జరగబోయే భీకర పోరాటాన్ని చూపిస్తుంది. 1960ల నాటి రెట్రోఫ్యూచరిస్టిక్ సెట్టింగ్‌లో ఈ సినిమా ఉంటుంది. కొత్త వెనెస్సా కిర్బీ (సూ స్ట్రోమ్/ ఇన్విజిబుల్ ఉమెన్), జోసెఫ్ క్విన్ (జానీ స్ట్రోమ్/హ్యూమన్ టార్చ్), మరియు ఎబోన్ మోస్‌బచ్‌రాక్ (బెన్ గ్రిమ్/ది థింగ్) ఉన్నారు. వీరు భూమిని కాపాడాలి, గెలాక్టస్ (రాల్ఫ్ ఇనెసన్) మరియు అతని దూత సిల్వర్ సర్ఫర్ (జూలియా గార్నర్) నుండి రక్షి ంచాలి. గ్రహాన్ని కాపాడటమే కాకుండా, వారి కుటుంబ బంధాన్ని నిలబెట్టుకోవడం కూడా వారికి ఒక పెద్ద సవాలు. ఈ యాక్షన్ అడ్వెం చర్‌లో పాల్ వాల్టర్ హౌసర్, జాన్ మల్కోవిచ్, నటాషా లియోన్ మరియు సారా నైల్స్ కూడా నటిస్తున్నారు. మాట్ షాక్‌మాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను కెవిన్ ఫీజ్ నిర్మించగా, లూయిస్ డిఖిఎపోసిటో, గ్రాంట్ కర్టిస్ మరియు టిమ్ లూయిస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌లుగా వ్యవహరించారు.

# 27న 'చంద్రేశ్వర' విడుదల


జూన్ 27న మరో శివుని చిత్రం విడుదల కాబోతోంది. 'కన్నప్ప'తో పాటు మహాశివుడి బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున్న చిత్రం 'చంద్రేశ్వర'. 'అదృశ్య ఖడ్గం' అనేది ట్యాగ్‌లైన్. శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో.. సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన ఆర్కియాలజీ సస్పెన్స్ అండ్ హారర్ థ్రిల్లర్ చిత్రం 'చంద్రేశ్వర'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ట్రెమండస్ రెస్పాన్స్‌ను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేయగా, జూన్ 27న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాత రవీంద్ర చారి మాట్లాడుతూ.. "శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లు 'చంద్రేశ్వర' మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నాను. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషన్స్‌తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. ఏ టెక్నాలజీ లేని ఆ కాలంలో మన పూర్వీకులు గొప్ప దేవాలయాలు నిర్మించారు. అప్పటి వారి జీనవ విధానం ఎలా ఉండేది? అనే అంశాలు ఆకట్టుకుంటాయి. ఆర్కియాలజీ బ్యాక్‌డ్రాప్‌లో ఇంత వరకు ఇలాంటి సినిమా రాలేదని గర్వంగా చెప్పగలం. ఈ సినిమాకు సంగీతం ప్రధాన హైలెట్‌గా ఉంటుంది. ఇందులో సాంగ్స్ అన్నీ అత్యద్భుతంగా వచ్చాయి. 'ఈశ్వరా.. నా పరమేశ్వరా', 'అఖిల అఖిల' డ్యూయెట్ సాంగ్, 'నమస్తే చిదంబరం' అనే సాంగ్.. ఇలా సాంగ్స్ అన్నీ వండర్‌ఫుల్‌గా వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటలు ట్రెండ్ అవుతున్నాయి. సినిమా కూడా సస్పెన్స్, హారర్ అంశాలతో అత్యద్భుతంగా వచ్చింది. ఈ సినిమాను జూన్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాము. ఈ వారంలో రెండు భక్తి సినిమాలు ఒకటి 'కన్నప్ప', రెండు 'చంద్రేశ్వర' పోటాపోటీగా విడుదలవుతున్నాయి. ఈ రెండు సినిమాలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాలని కోరుకుటున్నాము. దర్శకుడు అద్భుతంగా ఈ సినిమాను రూపొందించారు. చివరినిమిషం వరకు ఈ సినిమా అత్యంత ఉత్కంఠ భరితంగా ప్రేక్షకులను సినిమాలో లీనమయ్యేలా చేస్తుంది. ఎటువంటి అశ్లీలత ఇందులో ఉండదు. సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చింది. ప్రేక్షకులు ఈ సినిమాను చూసేందుకు థియేటర్లకు తరలి వచ్చి బ్రహ్మాండమైన సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాము. ఈ జర్నీలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని తెలిపారు. సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెరాడ్ ఫిలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు, సింగర్స్: సాయి చరణ్, లిరిక్స్: వెంకట్, జ్యోతి, డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు.






# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నయన్ సారిక

2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవటమే కాదు.. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నం లోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పింక్ ఎలి ఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథా నాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. ఆయ్, క వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఈమె పింక్ ఎలిఫెంట్‌పిక్చర్స్ నిర్మించిన జీ5 వారి హలో వరల్డ్, సోనీ లివ్ వారి బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌ల్లోద్వారా తెలుగుకి పరిచయం అయ్యారు.



# 'కన్నప్ప' కల్పితం కాదు.. అది మన చరిత్ర..

## మీడియా మీట్‌లో విష్ణు మంచు..

డైనమిక్ హీరోవిష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్‌చేసిన టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో గురువారం నాడు విష్ణు మంచు, కన్నప్ప టీం మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ.. .. 'కన్నప్ప'కు ఇప్పటి వరకు లక్షకు పైగా టికెట్లు తెగాయి. ఇంతటి రెస్పాన్స్ చూసి నాకు ఆనందమేస్తోంది. ఇదంతా శివ లీల అనిపిస్తుంది. 'కన్నప్ప' మీద ఇంత పాజిటివిటీ వస్తుందని ప్రారంభంలో ఎవ్వరూ నమ్మలేదు. అది వారితప్పుకాదు. ఇప్పుడు 'కన్నప్ప' మీద ఫుల్ పాజిటివిటీ వచ్చింది. 'కన్నప్ప' చిత్రాన్ని ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడాలని కోరుకుంటున్నాను. అందుకే నేను టికెట్ రేట్లు పెంచడం లేదు. ఎపిలో కొన్ని చోట్ల మాత్రమే పెంచాం. కన్నప్ప కోసం మా టీం పడినంత కష్టాన్ని నేను అయితే పడలేదు. నా నలుగురుపిల్లలు ఈచిత్రంలో నటించారు. అసలు 'కన్నప్ప' ఈ రేంజ్ పాజిటివిటీతో వస్తుందని ఒకప్పుడు ఎవ్వరూ ఊహించలేదు. నా చిత్రం పది వారాల వరకు ఒటిటిలో రాదు. ఈచిత్రంలో ఎవ్వరినీ ఎక్కడా కూడా అగౌరవ పర్చలేదు. దేవుడు, భక్తుడికి మధ్యలోఎవ్వరూ ఉండాల్సిన పని లేదు, మూఢ నమ్మకాలు అవ సరం లేదు అని చెప్పడమే ఈ చిత్రం ఉద్దేశం. దేవుడి మీద మనసారా భక్తి ఉంటే చాలు అని చెప్పాలని అనుకున్నాం. ఈ చిత్రంలో మోహన్‌లాల్ గారి పాత్ర చాలా సర్‌ప్రైజింగ్‌గా, షాకింగ్‌గా అనిపిస్తుంది. 'కన్నప్ప' కథ కల్పితం కాదు. కన్నప్ప ఉన్నారు.. ఇప్పటికీ ఆయన్ను ఆరాధిస్తుంటారు. మళ్లీ చెబుతున్నాను 'కన్నప్ప' కల్పితం కాదు.. చరిత్ర.. మన చరిత్ర. మన మధ్యలో జీవించినవాడు అని అన్నారు. ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నేను ఇంత వరకు కన్నప్ప గురించి ఎంతో చెప్పాను. మేం కన్నప్ప చిత్రాన్ని గొప్పగా తెరకెక్కించాం. ఇక ఇప్పుడు మేం మా పనికి తగ్గ ప్రతిఫలం వస్తుందా? అని ఎదురుచూస్తున్నాం. మేం ఆడియెన్స్ ఇచ్చే ఫలితం కోసం వెయిట్ చేస్తున్నాం. కన్నప్ప గురించి ఇప్పటి తరానికి ఎక్కువగా తెలియదు. భక్తి, దేవుడు అనే వాటి మీద నమ్మకం లేని వ్యక్తి.. చివరకు గొప్ప శివ భక్తుడిలా ఎలా మారాడు? అన్నది ప్రపంచానికి తెలియజేయాలని ఈ కన్నప్ప సినిమాను తీశాం. ఇందులో ప్రతీ పాత్రకు అందరూ ప్రాణం పెట్టి నటించారు. పూర్తి నిర్మలమైన మనసుతో సినిమాను చూడండిఅన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ.. భూమ్మీద అతిసుందరమైన ప్రదేశంలో షూటింగ్‌చేశాం. ప్రస్తుతం సినిమా మీద పూర్తిగా పాజిటివిటీ ఏర్పడింది. ఇలాంటి చిత్రాలు చాలా అరుదుగా వస్తుంటాయి. నేను కన్నప్ప చిత్రాన్ని ఆల్రెడీ చూశాను. సినిమా అద్భుతంగా ఉంటుంది అని అన్నారు.

# 'కానిస్టేబుల్ కనకం' ట్రైలర్ రిలీజ్

కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రాజెక్ట్. భారీ బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నాం. ఒక ఓటీటీ సంస్థ ఇదే కథని కాపీ కొట్టి ట్రైలర్ రిలీజ్‌చేసింది. దీనిపై మేము న్యాయ పోరాటం చేస్తున్నాం: ప్రెస్‌మీట్‌లో దర్శకుడు ప్రశాంత్: ఈటీవీ విన్ టీం. వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్‌లో నటించిన వెబ్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేటూరి హేమంత్ కుమార్ నిర్మించారు. రాజీవ్ కనకాల, మేఘ లేఖ, రమణ భార్గవ్ కీలక పాత్రలు పోషించారు. తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి సంబధించి ఒక ముఖ్యమైన ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో దర్శకుడు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కానిస్టేబుల్ కనకం వెబ్ సిరీస్‌ని అందరం చాలా కష్టపడి చేశాం. ఈ ప్రాజెక్టు కు సంబంధించి ఒక మంచి సందర్భంలో మిమ్మల్ని అందరిని కలవాలి అనుకున్నాం. కానీ ఇలాంటి సిచువేషన్ వస్తుందని మేము ఊహించలేదు. ఈ మధ్య కాలంలో ఇదే కథతో వేరే ఓటీటీ సంస్థ నిర్మించిన ఒక ట్రైలర్ బయటకు వచ్చింది. అది చూసి మేము షాక్ అయ్యాము. న్యాయస్థానాన్ని ఆశ్రయించాము. కోర్టులో కేసు నడుస్తోంది. నిజానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని మేము ఊహించలేదు. చాలా బాధగా ఉంది. ఒక దర్శక, రచయితగా కథని ఎంతో మందికి చెప్పాను. ఈ క్రమంలో ఒక సంస్థకి కథ చెప్ప డం జరిగింది. అన్ని మెయిల్స్ రూపంలో వాళ్లకి పంపడం జరి గింది. కొంత వర్క్ అయిన తర్వాత వాళ్లు వద్దనుకున్నారు. తర్వాత నేను మరో ప్రయత్నం చేసుకున్నాను. అలా ఈటీవీ విన్‌లోకి వచ్చాను. ఇక్కడ ప్రాజెక్టు సెట్స్ పైకి తీసుకెళ్ళాం. ఇలా ఇప్పుడు అదే కథతో ఆ సంస్థ నుంచి సిరిస్ ట్రైలర్ కనిపిస్తుంది. మా దగ్గర అన్ని ఆధారాలు వున్నాయి. ఈ విషయంలో మేము న్యాయ పోరాటం చేస్తున్నాం అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ సిరీస్. మేము దేని నుంచి కాపీ కొట్టలేదు. సినిమా వచ్చిన తర్వాత చేసేది పైరసీ అంటారు. అసలు రాకముందే ఇలా చేసేవారిని ఏమనాలో అర్థం కావడం లేదు. అదే స్టోరీ స్క్రీన్ ప్లే క్యారెక్టర్స్ కాపీ కొట్టి తీస్తే ఏమనాలో మీరే చెప్పాలి.



# 'నేను రెడీ' టైటిల్, గ్లింప్స్ లాంచ్

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ నేను రెడీ. ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న నేను రెడీ మూవీ టైటిల్, గ్లింప్స్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఆర్టిస్ట్ రోహన్ రాయ్ మాట్లాడుతూ ఈ రోజు బర్త్ డే జరుపుకుంటున్న మా హీరో హవీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మా డైరెక్టర్ త్రినాథరావు, హవీష్ సూపర్ హిట్ కొట్టేందుకు నేను రెడీ అంటున్నారు. ఇది స్టాటర్స్ మాత్రమే ఫుల్ మీల్స్ రెడీగా ఉంది. ఎంటైర్ మూవీ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు. నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ, నేను రెడీ మూవీలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ చిత్రంలో మంచి ఫన్ ఉంటుంది. సినిమా ఆద్యంతం మీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ త్రినాథరావుకి థ్యాంక్స్ అన్నారు. నటి జయవాణి మాట్లాడుతూ, నేను రెడీ సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేశాను. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ దక్కింది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ త్రినాథరావు గారికి కృతజ్ఞతలు. మా హీరో హవీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. నటుడు మాణిక్ రెడ్డి మాట్లాడుతూ, హవీష్ ఈ సినిమా గురించి చాలా రోజుల కిందట నాతో చెప్పారు. మంచి ఎంటర్ టైనింగ్ మూవీ చేస్తున్నాను త్రినాథరావుతో అన్నారు. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కు ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎంటర్ టైన్ చేస్తుంది. నాకు కూడా మంచి రోల్ ఇచ్చారు. ఎంతోమంది దర్శకులు టాలీవుడ్‌లో ఎంటర్‌టైనింగ్ మూవీస్ చేస్తున్నారు. వారి లిస్టులో త్రినాథరావు కూడా ఉంటారు. ఈ కథలో ఎక్కడ అవకాశం దొరికినా ఆయన నవ్వించే సీన్స్ చేయించారు. కథ బాగున్న ప్రతి సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. నేను రెడీ సినిమా కూడా ఘన విజయం సాధిస్తుందని నమ్మకంతో చెబుతున్నా అన్నారు. నటి రూప లక్ష్మి మాట్లాడుతూ, మంచి క్యారెక్టర్స్ చేసినప్పుడు ఆర్టిస్టులకు ఎంతో సంతృప్తి దక్కుతుంది. అలాంటి అవకాశం నేను రెడీ చిత్రంతో నాకు దక్కింది. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు మేమంతా హ్యాపీగా ఫీలయ్యాం. ఇదే సంతోషం థియేటర్స్‌లో ప్రేక్షకులకూ అందించబోతున్నాం అన్నారు. నటి మహతి మాట్లాడుతూ నేను రెడీ మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. డైరెక్టర్ త్రినాథరావు మూవీస్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ధమాకా చిత్రంలో అవకాశం వస్తుందని ఆశించాను. ఈ చిత్రంలో ప్రేక్షకులకు కావాల్సినంత ఫన్ ఉంటుంది. నేను ఎన్నో సీరియల్స్‌లో నటించాను. ఇప్పుడు మూవీస్ ద్వారా ప్రేక్షకుల అభిమానం పొందాలని ప్రయత్నిస్తున్నా అన్నారు. నటి హరితేజ మాట్లాడుతూ, హవీష్‌కి ఈ బర్త్ డే ఎంతో స్పెషల్ కావాలని కోరుకుంటున్నా. నేను రెడీ సినిమా నుంచి ఆయనతో పాటు మా అందరికీ సక్సెస్ దక్కాలి. ఈ సినిమాకు 3 రోజులు షూటింగ్ చేశాను. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ, నేను రెడీ సినిమాలో నేనొక మంచి రోల్ చేశాను. ఈ చిత్రంలో ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్ ఆకట్టుకుంటాయి. మధ్య తరగతి లైఫ్ లో ఉండే అన్ని ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని త్రినాథరావు రూపొందించారు.





# ఫుడ్ కోమాలోకి వెళ్తున్నామా..!

**మధ్యాహ్న భోజనం చేసి వస్తామా.. ఏదో అలసట, అసౌకర్యం, కాసేపు అలా ఉండీ ఉండగానే నిద్రమత్తు ఆవహించేస్తుంది. ఇలా మీకెప్పుడైనా జరిగిందా? అయితే, మీరు 'ఫుడ్ కోమా'లోకి వెళ్తున్నట్లే. ఇందుకు కారణమేంటో తెలుసా?**

సాధారణంగా మనం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, మళ్లీ రాత్రికి చపాతీ లేదా రైస్ లాంటివి తింటుంటాం కదా! అందులో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు లాంటివి అధికంగా ఉండడమే ఈ ఫుడ్‌కోమా కండిషన్‌కి కారణమట. ఆ సమయంలో మన శరీరమేమో తిన్న ఆహారాన్ని జీర్ణంచేసే పనిలో పడుతుంది. తద్వారా రక్తప్రవాహం జీర్ణవ్యవస్థవైపు మళ్లి.. మెదడుకేమో రక్తప్రసరణ తగ్గుతుందట. అంతేకాదు, తిన్న వెంటనే బ్లడ్ షుగర్ స్థాయిలను మేనేజ్ చేయడానికి శరీరం ఇన్సులిన్‌ను విడుదలచేస్తుంది కదా! ఈ ఇన్సులిన్ మెదడులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లాన్ని ఉత్పత్తిచేస్తుంది. ఇది సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోనులను ఎక్కువ మోతాదులో విడుదల చేసి, మనకు నిద్రపట్టేలా చేస్తుంది. అందుకే, ఇంకొంచెం తిందాం అనిపించినప్పుడే ఆపేయడం మంచిది. దాంతోపాటు సమతులాహారం తీసుకోవడం మరీ ముఖ్యం. అప్పుడే మనం మెలకువతోనూ, యాక్టివ్‌గానూ ఉండగలుగుతాం.

**తిన్న తర్వాతే ఎందుకు?.....** ప్రధానంగా ఈ పరిస్థితి తిన్నతర్వాత అందులోనూ మధ్యాహ్న సమయంలో ఎక్కువగా వస్తుంటుంది. అందుకు కారణం.. మన సంప్రదాయ ఆహారంలో ప్రధానంగా ఉండేది కార్బోహైడ్రేట్లే కాబట్టి. దీన్ని తగ్గించుకోవడానికి నిపుణులు ఇచ్చే సలహాలు ఇవే.

✦ కొంచెం కొంచెం ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలి. దాని వల్ల శరీరంలో ఒక్కసారిగా ఇన్సులిన్ స్థాయిలు పెరగకుండా ఉంటాయి.

✦ ఏదో ఒకటి వేళకు కొంచెం తింటే సరిపోతుందిగా.. అన్న ఉద్దేశంతో చాలా మంది అమ్మాయిలు పోషకాహారం తీసుకోరు. అలాకాకుండా ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులూ, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లూ లాంటి అన్ని పోషకాలూ ఆహారంలో ఉండేలా చూసుకుంటే అవి శరీరంలో గ్లూకోజు స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. దాంతోపాటు ఎక్కువసేపు శక్తి కోల్పోకుండా ఉండాలంటే శరీరానికి తగినంత నీరు అందించడమూ అవసరమే.

✦ కొంతమంది అమ్మాయిలు సమయం లేదంటూ తిన్న వెంటనే పనిలో పడిపోతారు. కానీ లంచ్ తర్వాత కాస్త దూరం నడిస్తే ఆ బద్ధకం దూరమవుతుందట.

✦. ఫుడ్‌కోమా నుంచి తప్పించుకోవాలంటే



సాధారణ రొటీన్ పాటించడంతోపాటు భోజనానికీ, భోజనానికీ మధ్యలో గ్యాప్ ఉండేలా చూసుకోవడమూ ముఖ్యమే.

**ఇవీ చూసుకోండి..** 1. అసలే అమ్మాయిలు చాక్లెట్స్, కేక్స్ లాంటివి ఇష్టపడుతుంటారు. కానీ, వాటివల్ల చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయట. అందుకే సింపుల్ షుగర్స్, పిండిపదార్థాలు అధికంగా ఉండే వైట్ బ్రెడ్, పేస్ట్రీస్ లాంటివి ఎంత పరిమాణంలో తీసుకుంటున్నారో గమనించుకోండి.

✦ కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటున్నారేమో పరిశీలించుకోండి. తక్కువ మొత్తం ఎక్కువసార్లు తినండి. ఎందుకంటే అప్పుడప్పుడూ ఈ సమస్య కనిపిస్తే పర్వాలేదు కానీ, తరచూ వేధిస్తోంటే దీర్ఘకాలంలో అధికబరువు, టైప్2 డయాబెటిస్, హృద్రోగాలూ వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ▢



# అమ్మాయిల్లో ఇంత కర్కశత్వం ఉందా?

**ఉత్తరాదిన రాజా రఘువంశీ ఘోర హత్య గురించి మర్చిపోకముందే తెలుగు నేలపైన అదే తరహాలో జరిగిన తేజేశ్వర్ ఘటన నివ్వెరపోయేలా చేసింది. సోనమ్, ఐశ్వర్య, శివానీ, ముస్కాన్, రాధిక.. ఈ మధ్య కాలంలో భర్త చావుకు కారణమైన నవ వధువులు వీళ్లంతా. ఇంకోవైపు టీనేజ్ అమ్మాయిలూ ప్రేమ మాయలో పడి కన్నవాళ్లనే చంపించడం.. వీటిని చూశాక అసలు ఆడవాళ్లకు ఏమైందన్న చర్చ, ఆందోళనే అన్నిచోట్లా! సున్నితత్వానికి మారుపేరైన అమ్మాయిల్లో ఈ కర్కశత్వం వెనుక కారణాల గరించి నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

**అమ్మా నాన్నలూ కారణమే !**

పోస్ట్ ట్రామా, వ్యక్తిత్వం, వివాహేతర సంబంధాలు.. చంపాలి అన్న ఆలోచనకు ఇలా ఎన్నో కారణాలు, ఇటీవల అమ్మాయిలు భర్తలను చంపిన వృత్తాంతాల్లో ఇవే ప్రధాన సమస్యలు కూడా. వేరే వ్యక్తిని ప్రేమించడం, అయిష్టంగా చేసుకున్న పెళ్లి ఇవి రెండూ వాళ్లని విపరీతమైన నిర్ణయాలు తీసుకునేలా చేశాయి. దీనికి ఇంపల్సివ్‌నెస్, ఇర్రేషనల్ థింకింగ్ వంటి మానసిక సమస్యలన్నీ కారణాలుగా చెప్పొచ్చు. ఎలాగైనా ప్రేమించిన వ్యక్తిని దక్కించుకోవాలి అని అనుకున్నారే. కానీ... దానివల్ల వచ్చే పర్యవసానాల్ని ఊహించలేకపోయారు. ఒకరిని చంపడం తప్పు జైలుకి వెళ్లాలి, అప్పుడు ప్రేమించిన వ్యక్తితో కలిసి జీవించడం అసాధ్యమని ఆలోచించలేక పోయారు. ఇందుకు తల్లిదండ్రులూ కారణమే ఎవరినైనా ప్రేమించాం అనగానే తాము చెప్పిన పెళ్లి చేసుకో. లేదంటే చచ్చిపోతామంటారు. పరువు, సమాజం అంటూ బలవంతంగా పెళ్లికి ఒప్పిస్తారు. వాళ్ల మాటలకు తలొగ్గి తాళి కట్టించుకున్నా ప్రేమించినవాడే కావాలనిపిస్తుంది. పారిపోయినా తిరిగి తీసుకొచ్చి బలవంతంగా సంసారం చేస్తారు. అసలు కట్టుకున్నవాడే. లేకపోతే సమస్య ఉండదని. అన్ ఐడెంటిఫైడ్ మెంటల్ ఇల్నెస్ ఉన్నవారిలో ఇలా ఉంటుంది. ట్రామా, సప్రెషన్, అనుకున్నది సాధించాలంటే తత్వం ఉన్నవారు ఇలాంటి వాటికి పూనుకుంటారు. అందుకే పెళ్లిళ్ల చేసేటప్పుడు, చేసుకునేవాళ్ల అవతలివారి ఇష్టాయిష్టాలను కనుక్కోవాలి. ఆసక్తి లేదంటే చేసుకోకపోవడమే మేలు. చంపేవారిలో సహానుభూతి ఉండదు. వాళ్ల గురించే ఆలోచించుకుంటారు. ఇలాంటి ప్రవర్తన వాళ్లలో మొదట్నుంచీ. ఉంటుంది. లేదు అంటే వాళ్ల తీవ్రమైన అణచివేతతో భావోద్వేగానికి గురయ్యారని అర్థం. అని అర్చన నందూరి, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ తెలిపారు.

**సానుభూతి కోరొద్దు...** నెవర్ బ్లీడ్ ఇన్ ఫ్రంట్ ఆఫ్ ఏ షార్క్' అని సామెత. కుటుంబం, ఆర్థిక లేదా మరో రకమైన సమస్యని బయటవారితో తొందరగా పంచుకోవద్దు. వాళ్ల సానుభూతి నటిస్తూ దగ్గరై ఆలోచనల్ని ప్రభావితం చేస్తారు. ముఖ్యంగా టీనేజర్లు ఇలాంటి వారికి ప్రభావితం అవుతారు. వీళ్ల మాటలు వింటే సమస్య మరింత జటిలమవుతుంది. ఏ అంశాన్నైనా కుటుంబ సభ్యులతోనే పంచుకోవాలి. లేదా నిపుణుల సాయం తీసుకోవాలి. అలానే సినిమా, సామాజిక మాధ్యమాల నుంచీ ప్రభావితమవుతారు. సెల్‌ఫోన్ అవసరమని కొంటాం. తర్వాత వినోదమే ప్రధానంగా మారిపోతారు. సమయానికి మించి




వాడొద్దని స్నేహపూర్వకంగా చెప్పాలి. స్కూల్, కాలేజీలకు వెళ్లే పిల్లల్ని ఆరోజు జరిగిన విషయాల గురించి తల్లిదండ్రులు అడగాలి. ఏదీ దాచకుండా చెప్పే స్వేచ్ఛ ఇవ్వాలి. సమస్య ఉంటే తల్లిదండ్రులు అప్రమత్తమవ్వాలి. పిల్లలు చేజారకముందే జాగ్రత్తపడాలి.. వివాహేతర సంబంధాల విషయంలో సమాజం ఏమనుకుంటుందోనన్న భయం ఒకవైపు, నచ్చినట్టు ఉండలేకపోతున్నాననే ఆలోచనలు మరోవైపు ఉంటాయి. ఆ క్రమంలో మరొకరి ప్రభావమూ తోడైతే విచక్షణ మరచి ఏదైనా చేయడానికి సిద్ధమవుతారు. అని లావణ్య నాయక్, డీసీపీ, మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ తెలిపారు.

**ఎదుటి వారిని అంచనా వేయాలంటే.. ..**

పెళ్లికి ముందు ప్రేమ వ్యవహారాలు తప్పు కాదు కానీ.. వాటిని వదులుకోవడం, అనైతిక బంధాల్ని కొనసాగించడానికి భాగస్వామి ప్రాణాల్ని తీయడం. వంటి పోకడలు కలవర పెడుతున్నాయి. ఇంతటి రాక్షస ప్రవృత్తికి ఇంటర్నెట్‌లో చూస్తున్న దృశ్యాలు, పెంపకంలో లోపాలు, పెరిగిన వాతావరణం. ఇవన్నీ కారణాలే. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే తల్లితండ్రులు పిల్లల పెంపకంపై శ్రద్ధ వహించడం, కాలేజీలో విలువల బోధన అవసరం. నిజానికి వివాహమనేది జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం. ప్రేమ వివాహమైనా, తల్లితండ్రులు కుదిర్చినదైనా ఒకరితో ఒకరు ఎలా ఉంటారో ఊహించడం కష్టం. అస్తులు, జాతకాలు, గోత్రాలు మాత్రమే చూస్తారు. పెళ్లి చేసుకోబోయే వారి ఇష్టాయిష్టాలు మనస్తత్వాలు, అలవాట్లు కలవాలని ఆలోచించరు. తీరా తరవాత తమ అంచనాలు తారుమారు అయ్యాయని కొందరు విడాకులకు వెళ్తుంటే.. మరికొందరు అవతలి వారిని వదిలించుకోవడానికి కర్కశ నిర్ణయాలు తీసుకుంటున్నారు అలా కాకుండా ఉండాలంటే ప్రీ మారిటల్ కౌన్సెలింగ్ అవసరం అది కాబోయే దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి మాత్రమే కాదు టీనేజీ, కాలేజీ పిల్లలు పక్కదారి పట్టకుండా కూడా సహాయ పడతాయి. ఆకర్షణకు వాస్తవ జీవితానికి మధ్య తేడా అర్థమవుతుంది. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు అంచనా వేసేందుకు ఆకాశాన్ని ఇస్తుంది. అని జి.వరలక్ష్మి, న్యాయవాది అంటున్నారు. ▢

### చెలి చిట్కా

వాము, మిరియాలు, ఉప్పు సమభాగాలుగా తీసుకొని చూర్ణంచేసి ప్రతి దినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును. ▢



# పెద్దవారికి ప్రేమను ఇవ్వండి..

ఇంట్లో కాస్త పెద్దవాళ్లు ఉంటే ఉండే వాతావరణమే వేరు. ఏదైనా మర్చిపోతామేమోనని పదే పదే గుర్తు చేస్తుంటారు. తోచిన సాయమేదో చేయాలనుకుంటారు. మనం పనిలో అడ్డుపడుతున్నారని అనుకుంటాం. కానీ.. మనతో మాట కలపడానికీ, ప్రేమను చూపడానికీ వాళ్ల చేసే ప్రయత్న మిది. కాబట్టి.. మనమేదో హడావుడిలో ఉంటాం. వీళ్లేమో ఈ సలహాలు ఇస్తుంటారు. ఈ లోపు ఇంకొకటేదో ఎక్కడ మర్చిపోతామో అని మన భయం. ఆ కోపంలో అరిచేస్తాం. వాళ్లేమో చిన్నబుచ్చుకుంటారు. పాపం వాళ్ల కోణంలో ఆలోచించండి. పనులు, మొబైల్ అంటూ మనకు బోలెడు వ్యాపకాలు. మరి వారికో? జ్ఞాపకాలు నెమరేసు కోవడమే ఈ వయసులో వారికి నచ్చిన పని. కాబట్టి, వాళ్లతో రోజూ కొద్దిసేపు మాట కలపండి. చెప్పేవన్నీ వినండి. సాయం చేయాలనుకుంటే చిన్నచిన్నవి అప్పజెప్పండి సంతోషంగా చేస్తారు. మీకూ బోలెడు విషయాలు తెలుస్తాయి.

✦ సమయానికి బోజనం. దుస్తులు.. ఇవికాదు వీళ్ల కోరుకునేది. ఓ చిరునవ్వు, ఆత్మీయ స్పర్శ మాట్లాడేప్పుడు వాళ్ల చేతుల్ని చేతులోకి తీసుకోవడం, ఆత్మీయ ఆలింగనం.. తెలియని భరోసానిస్తాయి.

ఆసలే కాస్త వయసు పైబడ్డాక ముసలి వయసులో ఒంటరి భావన వచ్చేస్తుంది. ఇలా చేస్తూ ఉండండి. అంతకు మించిన ఆనందం కోరుకోరు.

✦. ఎన్నిసార్లు చెప్పినా మర్చిపోతారు. పదే పదే గుర్తు చేయడం మనికీ చిరాకే కానీ వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సర్వసాధారణం. చిన్నచిన్న ఆటలు వాళ్లతో కలిపి ఆడండి. నిర్ణీత వేళలు పెట్టి, అదే సమయానికి భోజనం, మందులు అందివ్వండి. వాళ్లకీఅలవాటు అవుతుంది. మతిమరపూ దరి చేరదు. చిన్న చిన్నవే కదూ.. పెద్ద సమయమూ తీసుకోదు. ప్రయత్నిద్దామా మరి.. ఈ కొద్దిప్రేమకే పసివాళ్లలా ఎంత సంబరపడతారో ! ▢

# రవ్వ పూరీలు

మనలో చాలామందికి చపాతీల కంటే పూరీలు మరీ మరీ ఇష్టం కదూ. ఎప్పుడూ చేసే గోధుమపిండి పూరీలకు భిన్నంగా రవ్వపూరీలు చేద్దాం. అందుకోసం ఉప్మారవ్వ పావుకిలో, కొన్ని నీళ్ల, నాలుగు బంగాళదుంపలు, అల్లం పేస్టు, పచ్చిమిర్చి ముద్ద ముప్పావు. చెంచా చొప్పున, కొత్తిమీర తరుగు పావు కప్పు, ఉప్పు రుచికి సరి పోతుంది, వాము అర చెంచా, జీలకర్ర, నల్ల జీలకర్ర కారం చెంచా చొప్పున, గోధుపిండి కప్పు, నూనె వేయించేందుకు సరిపడా తీసుకోవాలి.



బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీయాలి. ఉప్మారవ్వ మునిగేదాకా నీళ్ల పోసి పావుగంట పక్క మరిగించాలి. ఒక వెడల్పాటి పాత్రలో బంగాళ దుంపలను మెత్తగా చిదమాలి. అందులో ఒక చెంచా నూనె ఉప్పు, అల్లం పేస్టు, పచ్చిమిర్చి ముద్ద, వాము, జీలకర్ర, నల్ల జీలకర్ర, కారం, గోధుమపిండి వేసి కలపాలి. ఓ అరగంట పండిని నానబెట్టి, తర్వాత పూరీలు చేసుకోవాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటికి బంగాళ దుంప లేదా టొమాటో కూడా సూపర్ కాంబినేషన్ అల్లం మిర్చి వేయడం వల్ల కూర లేకున్నా టేస్టీగా ఉంటాయంటే అతిశయం కాదు నచ్చితే మీరూ చేసి చూడండి. ▢

# ఉప్పు మితిమీరితే..

ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జిహ్వాకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకు నేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా..



✱ జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలా మందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలకు ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయోగించుకోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించుకోవచ్చు.

✱ కూరలు వండుకునేటప్పుడు చాలా మంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

**సాస్‌లు, నిల్వ పచ్చళ్లు..** మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

**పెరుగు, సలాడ్స్, పండ్లు..** వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్లమవుతాం.

✱ ఉప్పు ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గంచుకోవాలి.

✱. చాలామందికి డైనింగ్ టేబుల్పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. ▢

# అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు- మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్-స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జుట్టురాలిపోవడం.. ఇలా కొత్తగా తల్లైన వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయులు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

◆ గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయులు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/తగ్గుదాల వల్ల జుట్టు రాలడం అధికమవుతుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6–12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటున్నారు.

◆ ప్రసమం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతాయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడుతుంటాయి.

◆. ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించచ్చు.

◆ ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్ల ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం.. వంటి సమస్యలకు దారితీస్తాయి.



**.. ఈ చిట్కాలతో తిరిగి అందంగా...**

ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెడుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు నిపుణులు. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

◆ పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. అలాగే పసుపు నిమ్మరసం, కలబంద గుజ్జు, బంగాళాదుపం, కమలాఫలం తొక్కలపొడి.. వంటివి మీరువాడే ఫేస్‌ప్యాక్స్‌లో చేర్చుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.

◆ ఇక కంటి అలసటను, కళ్ల కింద నల్లటి వలయాలను దూరం చేసుకోవడానికి సమయం దొరికినప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలో పాపాయి పడుకున్నప్పుడే మీరూ నిద్రకు ఉపక్రమించేలా చూసుకోండి. అలాగే నిపుణుల సలహా మేరకు ఐ క్రీమ్‌ని కూడా వాడచ్చు. ◆ క్రీమ్స్/ ఆయిల్స్‌తో పాటు చక్కటి పోషకాహారం, బ్రిస్క్, వాక్-యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు. ఈ మార్క్స్‌ని తొలగించడంలో కొంతవరకు సహాయపడచ్చని చెబుతున్నారు. ◆ ఇక ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్‌తో వారానికోసారి చర్మాన్ని మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కూడా ప్రసవానంతర సౌందర్యాన్ని తిరిగి పొందచ్చు. ఇలా చేయడం వల్ల పొలుసులుగా మారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. మొటిమలు-మచ్చలు.. వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. ▢

### ఆధ్యాత్మికం


# వారాహిదేవి

వారాహిదేవి హిందూ మత నమ్మకాల ప్రకారం అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకామెగా, దశమహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. ఈమె వరాహ(పంది) ముఖం కలిగి ఉంటుంది. ఈమెను లక్ష్మీదేవిస్వరూపంగా కూడా కొందరు కొలుస్తారు. లక్ష్మీదేవి రూపంగా కొలిచేప్పుడు ఈమెను మనిషి రూపంలో పూజిస్తారు. ఈమె వరాహ స్వామి నేపాల్లో ఈమెను బారాహి అంటారు. వారాహిదేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. ఈమెను సమాచారం పాటించే భక్తులు రాత్రిపూటల తాంత్రిక పద్ధతులలో పూజిస్తారు. బౌద్ధ మతం వారు కొలిచే వజ్ర వారాహి, మరీచి ఈమె ప్రతిరూపలే అని ఒక నమ్మిక ఉంది. మార్కండేయ పురాణంలోని దేవీ మహాత్మ్యంలో శుంభ నిశుంభ వధ కథ ప్రకారం దేవుళ్ళ శరీరాల నుండి వారి స్త్రీ రూప శక్తులు ఉద్భవిస్తాయి. శివుడి నుండి శివాని, విష్ణువు నుండి వైష్ణవి, బ్రహ్మ నుండి బ్రహ్మాణి ఇలా వరాహ స్వామి నుండి వారాహి ఉద్భవిస్తుంది.

వారాహి వరాహ (పంది) రూపంలో చేతిలో చక్రం, ఖడ్గంతో వర్ణించబడి ఉంది. దేవీ మహాత్మ్యంలోని తరువాత జరిగిన కథ ప్రకారం రక్తభీజుడనే రాక్షసుడి సంహారం కోసం దుర్గాదేవి తన దేహం నుండి మాతృకలను సృష్టిస్తుంది. అలా పుట్టుకొచ్చిన మాతృకలతో రాక్షసుడిని, అతని సేనను సంహరిస్తుంది. శుంబుడు దుర్గాదేవిని ద్వంద్వ యుద్ధం కోసం రమ్మని సవాలు చేస్తే, ఆమె తిరిగి మాతృకలను తనలో ఇముడ్చుకుని రాక్షసుడ్ని సంహరిస్తుంది. వామన పురాణాల ప్రకారం మాతృకలు అమ్మవారి రూపమైన చండిక నుండి ఉద్భవిస్తారు. వీపు భాగం నుండి వారాహి పుడుతుంది. మార్కండేయ పురాణం ప్రకారం వారాహి వరాలనిచ్చే తల్లి, వివిధ దిక్కులను మాతృకలు కాస్తారు అని చెప్పే స్తోత్రంలో ఈమె కాచేది ఉత్తర దిక్కును, ఇదే పురాణంలో ఈమె గేదెను వాహనంగా చేసుకుందని తెలపబడి ఉంది. దేవీ భాగవత పురాణం ప్రకారం వారాహిని, ఇతర మాతృకలతో పాటుగా, అమ్మవారు సృష్టించారు. అమ్మవారు దేవతలను రక్షించేందుకు ఈ మాతృకలున్నారని తెలుపుతుంది. రక్తబీజుడి కథలో ఈమె వరాహ రూపంలో శవంపై కూర్చొని ఉండి తన దంతాలతో రాక్షస సంహారం కావిస్తుంది. ▢

# మీట నొక్కితే చాలు !

**బియ్యం, పప్పులు లాంటివి ఎంత జాగ్రత్తగా పదిలపరచినా పురుగు చేరుతుంది.** కొన్నిసార్లు బూజుపడుతుంది కూడా. అందుకు ముఖ్య కారణం. తడి చేత్తో కొలత డబ్బాను పట్టుకోవడం. చెయ్యి తుడుచుకున్నాం కదా అనుకుంటాం కానీ.. మిగిలి ఉన్న అతి కొద్ది చెమ్మ వల్ల కూడా పదార్థాలు పాడైపోతాయి. మనకు అందుబాటులోకి వచ్చిన 'రొటేటింగ్ రైస్ డిస్పెన్సర్' అలాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో కింది భాగంలోని పెద్ద అరలో బియ్యం, పైనున్న చిన్న



అరల్లో కందిపప్పు, మినప్పప్పు, రవ్వ లాంటివి నిలువచేయవచ్చు. మీట తిప్పితే చాలు. కావాలనుకున్నది పంపులోంచి నీళ్లలా వచ్చేస్తుంది. చుట్టూ తిరిగే వీలు ఉండటానికి అవసరమైన అర ఎదురుగా వచ్చేట్లు తిప్పి, కావలసినంత పట్టుకుని మీట ఆపితే సరిపోతుంది. గాలి చొరబడక పోవడమే కాదు, వాటర్ ప్రూఫ్, డస్ట్ ప్రూఫ్ ఉండంతో పదార్థాలు తాజాగా ఉంటాయి. నాణ్యమైన ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో తయారయ్యింది కనుక ఆరోగ్య సమస్యలు రావు, పర్యావరణానికీ నష్టం లేదు. ▢



## సెమీస్‌కు భాంబ్రీ-రాబర్ట్ జోడీ

### బ్రెజిలియన్‌పై వరుస సెట్లలో విజయం

**న్యూఢిల్లీ:** స్పెయిన్‌లోని మల్లోర్కాలో జరిగిన ఛాంపియన్‌షిప్స్-2025, ఎటిపి 250 ఈవెంట్‌లో భారత్‌కు చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని అమెరికన్ భాగస్వామి రాబర్ట్ గాల్లోవే దూసుకుపోయారు. స్పెయిన్‌లోని మల్లోర్కాలో 69 నిమిషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో భాంబ్రి మరియు గాల్లోవే 6-2, 6-3 తేడాతో బ్రెజిలియన్ జంట రాఫెల్ మాటోస్ మరియు మార్సెలో మెలోపై వరుస సెట్లలో విజయం సాధించారు. నాల్గవ సీడ్ ఇండో అమెరికన్ జంట ప్రారంభం నుండే జోన్‌లో ఉన్నారు. అలాగే నాల్గవ గేమ్‌లో సర్వీస్‌ను బ్రేక్ చేసి మొదటి సెట్‌లో 3-1 ఆధిక్యాన్ని తెరిచారు. ఎనిమిదో గేమ్‌లో మరోసారి బ్రేక్ వేసి 32 నిమిషాల్లో 6-2 తేడాతో మొదటి సెట్‌ను చేజిక్కించుకున్న భాంబ్రీ-గాలోవే అడిగిన ప్రశ్నలకు మాటోస్ మరియు మెలో వద్ద సమాధానాలు లేవు. రెండవ సెట్‌లో బ్రెజిలియన్ జంట మెరుగైన పోరాటాన్ని ప్రదర్శించింది కానీ ఎనిమిదో గేమ్‌లో భాంబ్రీగాలోవే గోల్ చేసి, బ్రేక్ పాయింట్‌ను గెలుచుకుని 5-3 ఆధిక్యాన్ని తెరిచింది. ఆ తర్వాత తొమ్మిదవ గేమ్‌లో ఇండో-అమెరికన్ ద్వయం తమ సొంత సర్వీస్‌ను నిలబెట్టుకుని మ్యాచ్‌ను ముగించి సెమీఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. అంతకుముందు, భాంబ్రి-గాలోవే జంట గ్రెగోయిర్ జాక్ మరియు అలెగ్జాండ్రే ముల్లర్‌పై జరిగిన తొలి రౌండ్‌లో 6-3, 6-3 తేడాతో విజయం సాధించి పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.



## షూటింగ్ ట్రయల్స్‌లో సమ్రా అనీష్ భన్వాలా గెలుపు

**న్యూఢిల్లీ:** త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పురుషుల మరియు 50 మీటర్ల 3 పొజిషన్ల ఈవెంట్లలో ఒలింపియన్లు అనిష్ భన్వాలా మరియు సిఫ్ట్ కౌర్ సమ్రా నేషనల్ సెలక్షన్ ట్రయల్స్ (టి3)ను గెలుచుకున్నారు. డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలో జరిగిన ఫైనల్స్‌లో అనిష్ 33 పాయింట్లు సాధించాడు, తన రాష్ట్ర సహచరుడు ఆదర్శ్ సింగ్ కంటే నాలుగు మెరుగ్గా ఉండి రెండవ స్థానంలో నిలిచాడు. నేవీకి చెందిన ప్రదీప్ సింగ్ షెకావత్ 23 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు, అనిష్ స్టేజ్ 1లో 293 పాయింట్లు సాధించి మొత్తం 582-21నతో మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత, క్వాలిఫికేషన్ స్టేజ్ 2లో 289 పాయింట్లు జోడించాడు. ప్రదీప్ 581-17న (290,291) స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు, గుర్మీత్ సింగ్ 579-15న (289,290) స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. హర్శ్‌ కుమార్ సింగ్ రత్తా (577-21న), నీరజ్ కుమార్ (576-16న), మరియు ఆదర్శ్ సింగ్ (574-23న) టాప్ సిక్స్‌ను పూర్తి చేశారు. కాగా సిఫ్ట్ కౌర్ సమ్రా, 50 మీటర్ల 3 పొజిషన్స్ మహిళల ఫైనల్స్‌లో 467.3 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి తన క్లాస్‌ను ప్రదర్శించింది, ఇది 456.9 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచిన ఆకృతి దహియా కంటే 10.4 పాయింట్లు మెరుగ్గా ఉంది. క్వాలిఫికేషన్‌లో 592 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచిన ఆషి చౌక్సీ 443.9 స్కోరుతో మూడో స్థానంలో నిలిచింది, ముందు వరుసలో సిఫ్ట్ 591 స్కోరుతో నిలిచింది. ఆకృతి 588 స్కోరుతో మూడో స్థానంలో నిలవగా, మెహులీ ఘోష్ (588), ఆయుషి పొద్దర్ (587), విదర్శ కె. వినోద్ (586), వంశిక షా (585), నిశ్చల్ సింగ్ (585) టాప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## ఇంగ్లండ్ రెండో టెస్టుకు టీమిండియాలో

# కీలక మార్పులు


### మరో ఇద్దరు ప్లేయర్లకు ఛాన్స్.. ఇప్పటికే స్టార్ రాణా ఔట్







**న్యూఢిల్లీ:** ఐదు టెస్టు మ్యాచ్‌లు సుదీర్ఘ సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్ వెళ్లిన యంగ్ టీమిండియాకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని షాక్ తగిలింది. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించినప్పటికీ తొలి టెస్టులో గిల్ సేన ఓటమి పాలైంది. తొలి టెస్టులో జట్టు కూర్పుసరిగా లేదని, అందుకే భారత్ జట్టు ఓడిపోయిందని పలువురు మాజీ క్రికెటర్లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో జులై 2 నుంచి ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్టుకోసం భారత్ జట్టులో కీలక మార్పులు చేసేందుకు టీమిండియా మేనేజ్‌మెంట్ కసరత్తు మొదలు పెట్టింది. తొలి మ్యాచ్‌లో ఫెయిలైన శార్దూల్ ఠాకూర్ స్థానంలో చైనామాన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలనే ఆలోచన చేస్తోంది. తొలి టెస్టులో శార్దూల్‌ను ఆడించాలన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిర్ణయాన్ని చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్ సమర్థించినా, రెండో టెస్టు జట్టు ఎంపికపై పెద్దగా స్పందించలేదు. మరోవైపు తొలి టెస్టులో నలుగురు పేసర్లతో ఆడటంపై విమర్శలొస్తున్నాయి. అయితే రెండో టెస్టు జరిగే బర్మింగ్ హోమ్ పిచ్ స్పిన్నర్లకు బాగా సహకరిస్తుంది. దీంతో జడేజాతో పాటు కుల్దీప్ కూడా ఉంచే అవకాశం ఉంది. తొలి టెస్టులో కుల్దీప్ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని భారత్ క్రికెట్ బోర్డులో అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెండో టెస్టులో కుల్దీప్‌ను ఆడించాలని, అవసరమైతే నితీశ్‌ను కూడా తీసుకునే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియాలో నితీశ్ బాగా ఆడాడు. తొలి టెస్టులోనే ఆడిస్తే బాగుండేది. ఇంగ్లాండ్ లో ఆడేటప్పుడు నాణ్యమైన బౌలర్లే ఉండాలని, అందులో ఇద్దరు స్పిన్నర్లు ముఖ్యంగా నితీశ్ తప్పనిసరిగా ఉండాలని బోర్డు మెజార్టీ సభ్యుల్లో వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ దిశగా చర్యలు చేపట్టనుంది. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత ఇప్పటికే ఓ స్టార్ పేసర్‌ను ఇంగ్లాండ్ నుంచి ఇండియాకు రిటన్ పంపించింది. తొలి టెస్ట్‌లో ఓడిపోయిన మరుసటి రోజు పేసర్ హర్షిత్ రాణాను జట్టు నుంచి విడుదల చేసినట్లు సమాచారం. మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు పడగొట్టి మంచి ప్రదర్శన ఇచ్చాడు, కానీ రెండవ ఇన్నింగ్స్‌లో, తరువాతి టెస్ట్‌లో అదే స్థాయి ప్రదర్శన చేయలేకపోయాడు.



## తొలి టెస్టులో ఆస్ట్రేలియా 123 రన్స్ ఆధిక్యం

### స్పష్టమైన క్యాచ్ అయినా నాటౌట్.. అంపైర్ నిర్ణయం వివాదాస్పదం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున ఒక వివాదాస్పద నిర్ణయం జరిగింది. బార్బడోస్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ ఆడ్రియన్ హోల్డ్‌స్టాక్ తీసుకున్న నిర్ణయం వల్ల షమర్ జోసెఫ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. వెస్టిండీస్ ఫీల్డర్లు కూడా చాలా క్యాచ్‌లు వదులుకున్నారు. జోసెఫ్ ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్‌ను కుదిపేశాడు. ట్రావిస్ హెడ్‌పై అప్పీల్‌పై, అంపైర్ నితిన్ మీనన్ అతన్ని అవుట్ ఇవ్వలేదు, కానీ థర్డ్ అంపైర్ కూడా బ్యాట్స్‌మన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చాడు. తరువాత, జోసెఫ్ సహచరుడు జేడెన్ సీల్స్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, గురువారం రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ 57 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున షమర్ జోసెఫ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతను ట్రావిస్ హెడ్‌కు బంతిని వేశాడు. బంతి బ్యాట్‌కు తగిలిందా లేదా అనే దానిపై వివాదం నెలకొంది. అంపైర్ నితిన్ మీనన్ హెడ్ బంతిని తాకినట్లు భావించాడు. కాబట్టి అతను థర్డ్ అంపైర్ సహాయం కోరాడు. అల్ట్రాఎడ్జ్ టెక్నాలజీ బంతి హెడ్ బ్యాట్‌ను తాకినట్లు చూపించింది. కానీ బంతి నేరుగా వికెట్ కీపర్ షాయ్ హోప్ చేతుల్లోకి వెళ్లిందా లేదా అనేది స్పష్టంగా లేదు. ఒక రీప్లేలో బంతి నేలను తాకినట్లు చూపించింది. రెండవ రీప్లే స్పష్టంగా లేదు. థర్డ్ అంపైర్ అడ్రియన్ హోల్డ్‌స్టాక్ చాలా సమయం తీసుకున్నాడు. తర్వాత అతను హెడ్‌ను అవుట్ ఇవ్వలేదు. బంతి నేరుగా హోప్ చేతుల్లోకి వెళ్లిందని నిరూపించడానికి తన వద్ద తగినంత ఆధారాలు లేవని ప్రకటించాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ చేతిలో పాక్ ఓటమి

### స్వర్ణం గెలుచుకున్న అభయ్ జోడీ

### మరో రెండు ఈవెంట్స్‌లోనూ స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఆసియా స్క్వాష్ డబుల్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ చారిత్రాత్మక ప్రదర్శన ఇచ్చింది, పురుషులు, మహిళలు మరియు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాలలో మూడు టైటిళ్లను గెలుచుకుంది. ఈ డబుల్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ మట్టికరిచింది. ఉత్కంఠ భరితంగా జరిగిన డబుల్స్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్‌కు చెందిన అభయ్‌సింగ్, వేలవన్ సేధిల్‌కుమార్ పురుషుల డబుల్స్ ఫైనల్లో పాకిస్థాన్‌కు చెందిన నూర్ జమాన్, నాసిర్ ఇక్బాల్ జోడీపై విజయం సాధించి ప్రతిష్టాత్మక స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇక్బాల్‌ను మూడు గ్రిప్పింగ్ గేమ్‌లలో ఓడించారు. అభయ్, సేధిల్ హై వోల్టేజ్ ఘర్షణలో పురుషుల డబుల్స్ ఫైనల్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్నారు. తొలి సెట్‌ను 9-11 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత జట్టు తిరిగి పుంజుకుని తదుపరి రెండు గేమ్‌లలో 11-5, 11-5 తేడాతో ఆధిపత్యం చెలాయించి కైవసం చేసుకుంది. మహిళల జట్టులో, టీనేజర్ అనహత్ సింగ్ మరియు అనుభవజ్ఞురాలు జోష్నా చినప్ప కలిసి మలేషియాకు చెందిన ఐనా అమానీ మరియు యీ జిన్ యింగ్‌పై నాటకీయ పునరాగమన విజయాన్ని సాధించారు. మొదటి గేమ్‌ను 8-11తో కోల్పోయిన తర్వాత, భారత జంట 11-9తో గెలిచి, 11-10తో నిర్ణయాత్మక స్థానాన్ని కైవసం చేసుకుంది. 16 ఏళ్ల అనాహత్‌కు ఈ విజయం ఒక మైలురాయిగా నిలిచింది. అయితే జోష్న భారతదేశపు అత్యుత్తమ స్క్వాష్ క్రీడాకారిణులలో ఒకరిగా తన చారిత్రాత్మక వారసత్వాన్ని మరింతగా పెంచుకుంటూనే ఉంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో భారతదేశం యొక్క స్వర్ణ పరుగు కొనసాగింది, అక్కడ అనహత్ సింగ్ మరియు అభయ్ సింగ్ జతకట్టి తమ మలేషియా ప్రత్యర్థులను వరుస గేమ్‌లలో 2-0 తేడాతో ఓడించారు.

# వాణిజ్యం

## భారత్‌కు చైనా ఎరువుల ఎగుమతులు నిలిపివేత

**న్యూఢిల్లీ, జూన్ 26:** వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే దేశాల్లో కీలకంగా ఉన్న చైనా, భారత్‌కు ఎగుమతులు నిలిపివేసి.. ఇతర దేశాలకు సరఫరా చేస్తూనే ఉండటం గమనార్హం. భారత్ తన అవసరాల కోసం దాదాపు 80 శాతం ఎరువులను చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. గత నాలుగు నుంచి ఐదు సంవత్సరాలుగా చైనా ప్రత్యేక ఎరువుల సరఫరాను భారత్‌కు తగ్గిస్తూ వస్తోంది. ఈసారి మాత్రం పూర్తిగా నిలిపివేసింది. అని సోల్యుబుల్ ఫెర్టిలైజర్ ఇండస్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజీబ్ చక్రబర్తి తెలిపారు. ఇదిలా ఉండగా, చైనా, భారత్ మధ్య సరిహద్దు వివాదాలు, పాకిస్థాన్‌కు మద్దతు వంటి కారణాల వల్ల డ్రాగన్ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల భారత దేశంలో పంట దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే చైనా ప్రభుత్వం భారత్‌కు ఎగుమతులను నిలిపివేయడానికి వివిధ విధానాలను ఉపయోగిస్తోంది. ఫ్యాక్టరీల నుంచి బయటకు వెళ్లే ప్రతి వస్తువును చైనా తనిఖీ చేస్తుంది. భారత్‌కు పంపాల్సిన సరుకులను తనిఖీ చేయడం లేదు. ఎటువంటి బహిరంగ నిషేధం విధించకుండానే ఎగుమతులను నిరోధించడానికి వివిధ విధానాలను ఉపయోగిస్తున్నారు అని ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తులు తెలిపారు. భారత్‌తో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు అనుమతి తప్పనిసరి చేసింది కేంద్ర ప్రభుత్వం. దీనికి ప్రతిస్పందనగా చైనా ఈచర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఇరు దేశాల మధ్య గత ఐదేళ్లలోసరిహద్దు వివాదాలుపెరిగాయి. పాకిస్థాన్‌కు డ్రాగన్ మద్దతు ఇవ్వడం కూడా ఉద్రిక్తతలను పెంచింది. అధిక నాణ్యతగల పంటల పెరుగుదల దశల్లో వాటి ప్రత్యేక అవసరాలను తీర్చడం, దిగుబడిని పెంచేందుకు ఉపయోగపడతాయి. అంతేకాకుండా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. కంట్రోల్డ్ లీలీజ్ మెకానిజంల ద్వారా పోషకాల వినియోగసామర్థ్యాన్ని పెంచుతాయి. పర్యావరణ సంబంధిత ఆందోళనలకు కూడా పరిష్కారంగా ఉంటాయి.



## టూవీలర్లపై టోల్‌ట్యాక్స్ లేదు: కేంద్ర మంత్రి గడ్కరీ



**న్యూఢిల్లీ,జూన్ 26:** జాతీయ రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాలవద్ద ఇకపై టూవీలర్లకు టోల్‌టాక్స్ ఉంటుందన్న వార్తలపై కేంద్ర రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ప్రస్తుతం కార్లనుంచి భారీ వాహనాలవరకూ మాత్రమే టోల్‌ఫీజులు చెల్లిస్తున్నారు. ద్విచక్రవాహనాలకు, ఆటోలకు మాత్రం టోల్‌ఫీజులేదు. ఇకపై హైవేలపై వచ్చే టూవీలర్లు టోల్‌ఫీజు కట్టేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జులై 15వ తేదీనుంచే ఈనిబంధన అమలుకు తెస్తున్నారంటూ వార్తలు వెలువడటంతో ఆందోళన మొదలయింది. ఈ ప్రచారంపై కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ స్పందించారు. ఈవార్తల్లో నిజంలేదని, ప్రస్తుతం టూవీలర్లకు టోల్‌టాక్స్ వసూలు అన్న వార్తల ప్రతిపాదన ఏదీ కూడా ఇప్పటివరకూ లేదని, అవి పుకార్లు మాత్రమేనని స్పష్టంచేసారు. టూవీలర్లకు ట్యాక్స్ మినహాయింపు ఎప్పటిలాగే కొనసాగుతుందని గడ్కరీ స్పష్టంచేసారు. ద్విచక్ర వాహనం కొన్నప్పుడు, ఆ సమ యంలో టోల్ పన్నువసూలు చేయబడుతుంది. అంటే దీని అర్థం ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారిపై టోల్ ప్లాజానుండి వెళ్ళినప్పుడు వారి నుండి టోల్ పన్ను వసూలు చేయదు. జాతీయ రహదారిపై నాలుగు చక్రాల వాహనాలు లేదా అంతకంటే ఎక్కువ వాహనాల నుండి మాత్రమే టోల్ పన్ను వసూలు చేయబడుతుంది. దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మొత్తం 1057 ఎన్‌హెచ్‌ఎఐ టోల్‌లు ఉన్నాయి. వీటిలో దాదాపు 78 టోల్‌లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. బీహార్‌లో 33 జాతీయ రహదారి టోల్‌లు ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో 123 టోల్ ప్లాజాలు ఉన్నాయి. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల టోల్ కు సంబంధించి కొత్త పథకాన్ని ప్రకటించారు. దీంతో ఫాస్ట్ ట్యాగ్ ఆధారిత అన్యువల్ టోల్ పాస్ స్కిం ప్రవేశపెట్టారు. ఈ పథకం ఆగస్టు 15 నుండి ప్రారంభ మవుతుంది. ఈ పాస్ ధర రూ. 3000 ఇంకా 200 ప్రయాణాలు చేయవచ్చు. ఎన్‌హెచ్‌ఎఐ అలాగే ఎన్‌ఇ టోల్ ప్లాజాల లో మాత్రమే చెల్లుతుంది. అయితే ప్రచారంలోకి వచ్చిన టూవీలర్లకు టోల్‌ఫీజు అన్న అంశాన్ని మాత్రం కేంద్ర మంత్రి గడ్కరీ కొట్టివేసారు.

## రూ.860 కోట్లకు క్రిజాక్ ఐపిఒ!



**న్యూఢిల్లీ,జూన్ 26:** స్టూడెంట్ రిక్రూట్‌మెంట్ సొల్యూషన్ ప్రొవైడర్ 'క్రిజాక్' రూ.860 కోట్ల విలువైన ఐపిఒకు వసునతన్నట్లుప్రకటించింది. వచ్చేనెల రెండోతేదీ మార్కెట్లకు విడుదలయ్యే ఐపిఒ జులై 4వ తేదీను ఇష్యూ ముగు స్తుంది. అలాగే ఒకటవ తేదీ యాంకర్ ఇన్వెస్టర్లకోసం ఇష్యూ ప్రారంభిస్తారు. అయితే కంపెనీ తన ఇష్యూధరను మాత్రం వెల్లడించలేదు. ఐపిఒ పూర్తిగా ఆఫర్‌ఫర్‌సేల్‌గా ఉంటుంది. 860 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు పింకీ అగర్వాల్ మనిష్ అగర్వాల్‌లు లిస్టింగ్‌చేసారు. ఇదే మొదటిసారి తాజా ఇష్యూ అని వెల్లడించారు. ముందు రోజే వారు డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసారు. మొత్తం 723 కోట్ల విలువైన ఈక్విటీ వాటాలను పింకీ అగర్వాల్, 137 కోట్లు మనీష్ అగర్వాల్‌లు ఐపిఒకు తెస్తున్నారు. ఆఫర్ ఫర్‌సేల్ కావడంతో క్రిజాక్ ఈ ఐపిఒనుంచి భారీ మొత్తం ఆశించ లేదు. గత ఏడాది నవంబరులోనే కంపెనీ 1000 కోట్ల నిధులు సమీకరించాలని ప్రతిపాదించింది. అయితే ఐపిఒ సైజును 860 కోట్లకు కుదించింది. ఆఫర్‌సైజ్ తగ్గించడానికి గల కారణాలు మానరతం వెల్లడికాలేదు. ముందు ఐపిఒ పత్రాలను గత ఏడాది మార్చి లో సెబీకి దాఖలుచేసింది. జులైలో సెబీ దాక్యుమెంట్లు తిప్పివేసింది. తర్వాత కంపెనీ మళ్లీ నవంబరు చెప్పారు.

## రూ.20లక్షల కోట్లు మార్కెట్ క్యాప్ దాటేసిన రిలయన్స్!

**ముంబయి, జూన్ 26:** రియలన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు ఒక్కసారిగా రెండుశాతం పెరిగాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక్కసారిగా ఇంట్రాడేలో 1496.8 రూపాయలకు షేరు ధర పలికింది. దీనితో ఒక్కసారిగా 20 లక్షలకోట్లు మూలధన విలువు దాటేసినట్లు కంపెనీ ప్రకటించింది. గతేడాది సెప్టెంబరు 27వ తేదీ తర్వాత మళ్లీ 20 లక్షల కోట్ల ఒపాయలు దాటడం ఇదే మొదటిసారి. మధ్యాహ్నం సమయానికి మార్కెట్ టర్నోవర్‌ను చూస్తే 20,25,540.5 కోట్లుగా ఉంది. రిల్‌షేర్ల ధరలు 2.01 శాతం పెరిగి 1496.8 రూపాయలకు చేరింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ కూడా 1.03 శాతంపెరిగి 83,708.71 పాయింట్లను నమోదుచేసింది. 52 వారాల గరిష్ఠం ధరలు రిల్‌పరంగా చూస్తే 1608.95 రూపాయలుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠం చూస్తే 1115.55 రూపాయలుగా ఉంది. ఏడాదికాలంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లధరలు నాలుగుశాతం నష్టపోయాయి. అయితే ఏడాదికాలంలో సెన్సెక్స్ మాత్రం ఐదుశాతం పెరిగింది. కంపెనీ ఛైర్మన్ ముకేష్ అంబాని ముందురోజు మాట్లాడుతూ కొత్త వృద్ధిదశలోకి వస్తోందని, కృత్రిమమేధ, డీప్ టెక్నాలజీలు ఆధారిత వృద్ధి నమోదవుతోందని చెప్పారు. ఇకపై టెలికాం, ఇంధన రంగాల్లో కూడా విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసారు. అంతేకాకుండా కంపెనీ ఇప్పటికే 5జి ఇన్‌ఫ్రా వ్యవస్థను ఇన్‌హౌస్‌గానే ఏర్పాటుచేసుకుందన్నారు. రిలయన్స్ హైరిస్క్ కేపిటల్‌ప్రాంతాలకు దూరంగా ఉంటామని, జిపియులు వంటి వాటిపై ఫోకస్ లేదని చెపుతూనే దేశ అవసరాలకు తగినట్లుగా ఈ వృద్ధి ప్రణాళికలు అమలుచేస్తామని చెప్పడం కంపెనీ షేర్ల వృద్ధికి కలిసొచ్చింది. రిల్‌కు అనుబంధంగా ఉన్న బ్లాస్ట్ ఎస్పోర్ట్స్, రైస్ వ్యవస్థలు కూడా జాయింట్ వెంచర్‌కు వస్తున్నట్లు తెలిపారు. జియో బ్లాస్ట్ ఇందుకోసం బ్లాస్ట్ ఎస్పోర్ట్స్‌కు 50 లక్షల ఈక్విటీ వాటాలను కేటాయించింది. పదిరూపాయలు ముఖవిలువతో ఐదుకోట్లకు మించకుండా కేటాయింపులకు అనుమతించింది. దీనితో రైజ్ వాటాలు జియోబ్లాస్టలో 50శాతం మేరకు ఉంటాయి. జియోబ్లాస్ట్ రిల్ అనుబంధం కాకుండా ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా నిలుస్తుంది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.